జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

కృష్ణ శనివారం 14 ఫిబ్రవరి 2026 సంపుటి : 01 సంచిక : 23 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,


విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## సేవా తీర్థ్‌లో ప్రతి క్షణం దేశ హితం కోసమే పనిచేస్తాం

- భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చడానికే సేవా తీర్థ్, కర్తవ్య భవన్
- సేవా తీర్థ్, కర్తవ్య భవన్ ఏ చక్రవర్తి ఆకాంక్షలను నెరవేర్చడానికి కాదు
- భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చడానికి నిర్మించింది
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



# 2026 నాటికి రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన

దేవాలయాల పవిత్రతను కాపాడతామని స్పష్టీకరణ

నాలాగే ఎందరో కన్నీళ్లు పెట్టుకున్నారు... ప్రజలు అన్నీ గమనించి తీర్పు ఇచ్చారు

గత పాలనలో భూ వివాదాలపైనే ఎక్కువ ఫిర్యాదులు అందాయన్న సీఎం

తిరుపతి లడ్డూ వివాదంలోకి హెరిటేజ్‌ను లాగి బ్రాండ్ దెబ్బతీశారని ఆగ్రహం

ప్రత్యర్థిని ఆర్థికంగా దెబ్బతీయడమే ఫ్యాక్షనిస్టుల లక్ష్యమని వ్యాఖ్యలు

**అమరావతి**

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని, పాలకులు అసెంబ్లీలో తనను అవమానించిన తీరుకు కన్నీళ్లు పెట్టుకున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. తనలాగే 2019-24 మధ్య ఎందరో కన్నీళ్లు పెట్టుకున్నారని, ప్రజలు అన్నింటినీ గమనించి సరైన సమయంలో తీర్పు ఇచ్చారని అన్నారు. రాష్ట్రంలో జరిగిన విధ్వంసంపై అధికారంలోకి రాగానే 7 శ్వేతపత్రాలు విడుదల చేశామని గుర్తుచేశారు. “మేము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మాకు అందిన ఫిర్యాదుల్లో అత్యధికం భూ వివాదాలకు సంబంధించినవే. గత పాలకులు అడిగిన భూములు ఎవరైనా ఇవ్వకపోతే, వాటిని వెంటనే 22ఏ జాబితాలో పెట్టేసి వేధించారు. స్వయంగా చట్టాలు చేసిన ముఖ్యమంత్రే ఇలా చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే బాధితులు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. తాడేపల్లి ప్యాలస్ సమీపంలో హెలిప్యాడ్, అప్రోచ్ రోడ్ నిర్మాణం కోసం ఓ భూమి అడిగారు. అది ఇవ్వలేదని బలవంతంగా 22ఏలో చేర్చేశారు. రూ.33 లక్షలతో నిర్మాణం కోసం జీవో కూడా ఇచ్చేశారు. గత పాలకులు చేసిన పాపాలు కడగడానికే మాకు ఏడాది సమయం పట్టింది. మదనపల్లిలోని ఆర్డీఓ కార్యాలయంలో రెవెన్యూ రికార్డులను తగులబెట్టడం వాళ్ల అరాచకాలకు నిదర్శనం. అందుకే, 2026 నాటికి ఈ రెవెన్యూ రికార్డులన్నీ ప్రక్షాళన చేసి, ప్రతి ఒక్కరి భూమికి భద్రత కల్పించేలా రాజముద్రతో కొత్త పాస్ పుస్తకాలు జారీ చేయాలని నిర్ణయించాం. భూములే కాదు, ఇసుకను కూడా వదలకుండా - మిగతా3లో



## లోక్‌సభ, రాజ్యసభ వాయిదా

- మళ్లీ మార్చి 9న ప్రారంభం
- వాయిదా పడిన పార్లమెంట్ ఉభయ సభలు
- మార్చి 9న మళ్లీ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం

## ‘అధికారం కోసం రాహుల్ దేశ విభజనకు ప్లాన్ చేస్తున్నారా?

- విపక్షనేతపై నిశికాంత్ దూబే ఫైర్
- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై తీవ్ర ఆరోపణలు చేసిన బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే
- రాహుల్‌ను తుక్డే తుక్డే గ్యాంగ్‌కు నాయకుడిగా అభివర్ణించిన ఎంపీ





## ఎవరైనా డబ్బు ఇస్తే తీసుకోండి

- కానీ ఓటు మాత్రం మాకే వేయండి
- టీవీకే చీఫ్ విజయ్.. సేలం సభలో విజయ్ ఫైర్
- మహిళల భద్రత, శాంతిభద్రతలపై డీఎంకే ప్రభుత్వానికి సవాల్ టీవీకే అధికారంలోకి వస్తుందని స్పష్టం
- తమిళనాడులో అధికార మార్పు ఖాయం

# రైతులందరూ ధైర్యంగా ఉండండి

మీ కోసం ప్రభుత్వం పని చేస్తుంది: ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో పాల్గొన్న పవన్

వైఎస్సార్సీపీ ప్రభుత్వ దుర్మార్గ, అసమర్థ విధానాలతో రాష్ట్రం నష్టపోయిందన్న పవన్



**అమరావతి**

వైఎస్సార్సీపీ ప్రభుత్వ దుర్మార్గ, అసమర్థ విధానాలతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. అందుకే ఆ ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపారని ఆయన అన్నారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధికి అద్దం పట్టిందన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో అన్నం పెట్టే రైతులకు ధాన్యం డబ్బులు చెల్లించకుండా ఇబ్బంది పెట్టిన విషయం గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం - మిగతా3లో

# ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదు



- వైసీపీ హయాంలో 4064.59 కోట్లు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు
- వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం
- వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్ గా మారింది
- శాసనమండలిలో వైసీపీని నిలదీసిన నిలదీసిన మంత్రి లోకేష్

**అమరావతి**

వైసీపీ హయాంలో రూ.4064.59 కోట్లు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఉన్నాయి. వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదు. వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్ గా మారిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నిలదీశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. ముందుగా మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ.. విపక్ష నేత బొత్స - మిగతా3లో



## టిబెట్ చైనాదే

- 1954లోనే నెహ్రూ సర్కారు గుర్తించింది
- సీడీఎస్ అనిల్ చౌహాన్
- తొలుత టిబెట్, ఆ వెంటనే షిన్ జియాంగ్‌ను చైనా ఆక్రమించింది
- లద్దాఖ్, లేహ్ సరిహద్దుల్లో నెహ్రూ శాంతిని కోరుకున్నారు
- అందుకే పంచశీల ఒప్పందాన్ని కుదుర్చుకొని ఉండొచ్చు
- సీడీఎస్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు

## రూ.3.38 లక్షల కోట్ల నుంచి రూ.3.48 లక్షల కోట్లు

నేడే రాష్ట్ర బడ్జెట్

ఆర్థిక సవాళ్ల మధ్య రేపు శాసనసభకు 2026-27 రాష్ట్ర బడ్జెట్

రూ.3.38 లక్షల కోట్ల నుంచి రూ.3.48 లక్షల కోట్ల మధ్యే స్వరూపం

సంక్షేమం, అభివృద్ధి పనులకూ పెద్దపీటవేస్తూ రూపకల్పన



**అమరావతి**

రాష్ట్రం పునరుద్ధరణ నుంచి ప్రగతి వైపు అడుగులు వేస్తున్నప్పటికీ ఆర్థికంగా ఇంకా సుస్థిరం కావాల్సి ఉంది. పాత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక సంక్షోభాల నుంచి బయటపడి ఊపిరి పీల్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్న సమయంలోనే ప్రభుత్వం మూడో బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. రేపు ప్రశ్నోత్తరాలు, శూన్య గంట ముగిశాక ఉదయం 11 గంటలకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 2026-27 వార్షిక బడ్జెట్‌ను శాసనసభకు సమర్పించనున్నారు. బడ్జెట్ రూ.3.38 లక్షల కోట్ల నుంచి - మిగతా3లో

# రూ.3.38 లక్షల కోట్ల నుంచి రూ.3.48 లక్షల కోట్లు

-మొదటిపేజీ తరువాయి

రూ.3.48 లక్షల కోట్ల మధ్య ఉండనున్నట్లు సమాచారం. అసెంబ్లీలో రేపు ప్రవేశపెట్టబోయే వార్షిక బడ్జెట్ కసరత్తు కొలిక్కి వచ్చింది. ఆర్థికశాఖ అధికారులు దీనికి తుదిరూపు ఇచ్చే పనిలో ఉన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రేపు సమర్పించబోయే బడ్జెట్ స్వరూపం ఇంతకు ముందుతో పోలిస్తే పెద్దగా మారే అవకాశాలు కనిపించడం లేదు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.3,22,359.33 కోట్ల అంచనాలతో రాష్ట్ర బడ్జెట్‌ను సమర్పించారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఇది రూ.3.35 లక్షల కోట్ల నుంచి రూ.3.48 లక్షల కోట్ల మధ్య ఉండొచ్చని అంచనాలు ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.3,22,350 కోట్లకు బడ్జెట్ సమర్పించినా ఇంతవరకు ఖర్చు రూ.2.40 లక్షల కోట్ల వరకే ఉందని ఆర్థికశాఖ వర్గాల అంచనా. జనవరి నెలాఖరు వరకు ఏపీ రెవెన్యూ రాబడి లక్షా 40 వేల 540 కోట్లుగా ఉందని ఆర్థికశాఖ అధికారులు అధికారికంగా వెల్లడించారు. ఇందుకుగానూ బహిరంగ మార్కెట్ రుణాలు కలిపి ప్రస్తుతం ఖర్చులు కొలిక్కి వస్తాయి.

కిందటి ఆర్థిక సంవత్సరం తరహాలోనే: 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తం మీద ఖర్చు సవరించిన అంచనాల ప్రకారం 2 లక్షల 40 వేల 500 కోట్లుగా బడ్జెట్ లెక్కలు పేర్కొంటున్నాయి. రేపటి బడ్జెట్‌లో అసలు వాస్తవంగా ఎంత ఖర్చు పెట్టారనే లెక్కలు తేలతాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కిందటి ఆర్థిక సంవత్సరం తరహాలోనే ఉంది. రాబడులు 10 శాతం మించి పెరిగే అవకాశాలు కనిపించడం లేదు.

రాష్ట్ర స్థూల ఉత్పత్తి అంచనాల ఆధారంగా బహిరంగ మార్కెట్ రుణాలకు మరికొంత అస్కారం ఉండొచ్చు. సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి పథకాలు దాదాపు పాత ఆర్థిక సంవత్సరం తరహాలోనే కొనసాగే అస్కారం కనిపిస్తోంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు చూస్తే కిందటి ఆర్థిక సంవత్సరం బడ్జెట్ స్వరూపంతో పోలిస్తే 5 నుంచి 10 శాతం మధ్య పెరుగుదలకు అస్కారం ఉంటుందనేది అంచనా.

**బడ్జెట్‌లో తొలి ప్రాధాన్యం:**

సూపర్ సిక్స్ పథకాల అమలుకు ప్రభుత్వం బడ్జెట్‌లో తొలి ప్రాధాన్యం ఇవ్వనుంది. ఈ పథకాల కోసం ఏడాదికి రూ.33



వేల కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారు. దీంతో పాటు సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయం, ఆరోగ్యం, గ్రామాల అభివృద్ధి, విద్యకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. జీతాలు, పెన్షన్ల చెల్లింపులకు రాష్ట్ర సొంత రాబడి సరిపోతోంది.

ఇవి కాక అప్పుల అసలు, వడ్డీలు కలిపి చెల్లించేందుకు ఏడాది మొత్తానికి ఎంత లేదన్నా సుమారు రూ.60 వేల కోట్ల వరకు ఖర్చవుతోంది. ఇతర రెవెన్యూ వ్యయాలు పెరిగిపోతున్నాయి. రెవెన్యూ రాబడిలోపు రెవెన్యూ ఖర్చును పరిమితం చేసే పరిస్థితులు అనేక ఏళ్లుగా కనుమరుగయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ రెవెన్యూ లోటు అంచనాలకు మించి ఉన్నాయని తాజా కాగ్ లెక్కలు విశదీకరిస్తున్నాయి.

**ఆర్థికశాఖ బడ్జెట్ మార్గదర్శకాలు విడుదల:**

బడ్జెట్ కసరత్తుకు ముందు ఆర్థికశాఖ బడ్జెట్ మార్గదర్శకాలు విడుదల చేస్తుంది. ప్రతి ప్రభుత్వశాఖ నుంచి ఆయా ప్రధాన హెడ్ల పరంగా ఎంత బడ్జెట్ అవసరమో ఆ ప్రతిపాదనలు స్వీకరిస్తుంది. ఆయా ప్రభుత్వశాఖలు తమ అవసరాలకు అనుగుణంగా రాష్ట్ర ఆర్థికశాఖ అధికారులకు ప్రతిపాదనలు సమర్పిస్తారు. అంతకుముందు సంవత్సరం ఎంత బడ్జెట్ ఇచ్చారు? ఆయా శాఖలు ఎంత మేర ఖర్చు చేశాయి? ఏయే విభాగాల్లో ఎక్కువ ఖర్చయింది? ఎక్కడ తక్కువ ఖర్చయింది అనే అంశాల ప్రాతిపదికన కొత్త బడ్జెట్ రూపొందుతుంది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్ని ప్రభుత్వశాఖల మంత్రులు, కార్యదర్శులతో ఇప్పటికే సమీక్షలు పూర్తి చేశారు. వారి అవసరాలు, ప్రభుత్వ ఆర్థిక పరిస్థితుల మధ్య సమన్వయం సాధించే దిశగా బడ్జెట్ అడుగులు పడేలా ప్రయత్నిస్తున్నారు. అన్ని ప్రభుత్వశాఖలు కలిపి వచ్చే ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.5 లక్షల కోట్లు అవసరమని తమ ప్రతిపాదనలు సమర్పించాయి. అనవసర ఖర్చులు తగ్గించి అవసరాలపై మాత్రమే దృష్టి సారించాలనే మార్గదర్శకాలతో బడ్జెట్ అంకెలు రూపుదిద్దుకుంటున్నాయి.

# జీడీపీలో వైజాగ్ ఫస్ట్

**విశాఖపట్టణం :** ఏపీ ప్రభుత్వం జిల్లాల వారీగా స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయం లెక్కలు విడుదల చేసింది. విశాఖపట్నం టాప్ ప్లేస్‌లో నిలిచింది. సీఎం చంద్రబాబు మంత్రులు, కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయం ప్రతి ఐదేళ్లకూ రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు చేపట్టాలని చంద్రబాబు అధికారుల్ని ఆదేశించారు. ప్రజల జీవన ప్రమాణాలకు తలసరి ఆదాయం ప్రతీక అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారీగా స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయంలో విశాఖపట్నం అదరగొట్టింది.. మొదటి స్థానంలో నిలిచింది. ఎన్టీఆర్ జిల్లా స్థూల ఉత్పత్తిలో రెండో స్థానంలో నిలిచింది. అయితే తలసరి ఆదాయంలో మాత్రం మూడో ప్లేస్‌లో నిలిచింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. జాతీయ ఆర్థిక సర్వే, జీఎస్‌డీపీ, జీడీపీలపై అధికారులతో చర్చించారు. ఈ మేరకు ప్రభుత్వం జిల్లాల వారీగా స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయం గణాంకాలను (2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ముందస్తు అంచనాలు) విడుదల చేసింది.జిల్లాల వారీగా జీడీపీ ముందస్తు అంచనాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నం- రూ.1,60,771 కోట్లు, ఎన్టీఆర్ జిల్లా- రూ.1,05,173 కోట్లు, కృష్ణా జిల్లా-రూ.98,801 కోట్లు, తిరుపతి జిల్లా-రూ.98,526 కోట్లు, ఏలూరు జిల్లా- రూ.88,543 కోట్లు, నెల్లూరు జిల్లా-రూ.85,444 కోట్లు, గుంటూరు జిల్లా- రూ.83,618 కోట్లు, కడప జిల్లా- రూ.79,617 కోట్లు, అనంతపురం జిల్లా- రూ.76,849 కోట్లు, కాకినాడ జిల్లా-75,342 కోట్లు, పశ్చిమ గోదావరి జిల్లా-రూ.73,970 కోట్లు, తూర్పుగోదావరి జిల్లా- రూ.70,512 కోట్లు, శ్రీ సత్యసాయి జిల్లా-రూ.63,190 కోట్లు, అనకాపల్లి జిల్లా-రూ.60,146 కోట్లు, కర్నూలు జిల్లా-రూ.54,452 కోట్లు, పల్నాడు జిల్లా- రూ.49,596 కోట్లు, చిత్తూరు జిల్లా రూ.49,303 కోట్లు, నంద్యాల జిల్లా-రూ.48,531 కోట్లు, బాపట్ల జిల్లా-రూ.48,457 కోట్లు, శ్రీకాకుళం జిల్లా-రూ.47,663 కోట్లు, ప్రకాశం జిల్లా- రూ.46,268 కోట్లు, విజయనగరం జిల్లా




రూ.45,085 కోట్లు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా- రూ.44,859 కోట్లు, అన్నమయ్య జిల్లా రూ.36,035 కోట్లు, మార్కాపురం జిల్లా- రూ.29,031 కట్లు, అల్లూరి సీతారామరాజు జిల్లా రూ.18,583 కోట్లు, పార్వతీపురం మన్యం జిల్లా రూ.17,271 కోట్లు, పోలవరం జిల్లా- రూ.6,723 కోట్లు. జిల్లాల వారీగా తలసరి ఆదాయం చూస్తే.. విశాఖపట్నం-6,58,091, కృష్ణా-4,82,078, ఎన్టీఆర్ జిల్లా-3,91,390.. వరుసగా మూడు స్థానాల్లో ఉన్నాయి'ప్రతీ ఐదేళ్లకూ జీఎస్డీపీ, తలసరి ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు చేపట్టాలి. తలసరి ఆదాయం ప్రజల జీవన ప్రమాణాలకు ప్రతీకగా నిలుస్తుంది. కీ-పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల విషయంలో జాగ్రత్తగా అంచనాలు వేయాలి. క్షేత్రస్థాయి నుంచి తీసుకునే సమాచారం ఒకటికి రెండు సార్లు పరిశీలన చేసుకోవాలి. పీ 4 అనేది రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు తగ్గించే ప్రత్యేక కార్యక్రమం. మార్గదర్శులు బంగారు మిత్రలను నియమించుకోవాలి.. వారి ద్వారా ఆయా పేద కుటుంబాలను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలి. గత పాలకులు చేసిన అప్పుల కారణంగా 14 శాతం వడ్డీ చెల్లిస్తున్నాం. ఏపీ క్రెడిట్ రేటింగ్ పెంచుకుని వడ్డీ తగ్గించుకునేలా రుణాలన్నీ రీషెడ్యూలు చేస్తున్నాం. గత పాలనలో పాలకులు 2019-24 మధ్య ఆర్థిక క్రమశిక్షణ దెబ్బతీశారు. జీతాలు కూడా మొదటి తేదీకి ఇవ్వలేని పరిస్థితి ఉండేది. ఇప్పుడు జీతాల చెల్లింపులను గాడిలో పెట్టాం.. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నాం. కొన్ని జిల్లాల్లో అద్భుతమైన అభివృద్ధి జరుగుతోంది. భవిష్యత్తులో ఆ జిల్లాలు మరింత వృద్ధిలోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి' అన్నారు చంద్రబాబు.పారిశ్రామిక కాలుష్యం ద్వారా భూగర్భ జలాలు కలుషితం కాకుండా చూడాలి. సురక్షితమైన తాగునీరు ప్రజలకు అందాలి. ఆశ్రమ హాస్టల్‌లో కలుషితమైన నీరు కారణంగా విద్యార్థులు అస్వస్థతకు గురైన పరిస్థితి ఎదురైంది. ఈ తరహా ఘటనలు ఇక రాష్ట్రంలో ఉత్పన్నం కాకూడదు. మళ్లీ ఇలాంటి సంఘటనలు జరిగితే... దానికి సంబంధిత జిల్లా కలెక్టర్, ఇంచార్జ్ మంత్రులదే బాధ్యత. పంచాయితీరాజ్ రోడ్లు, నీటి సంరక్షణా చర్యలు, గోకులం షెడ్లు, మేజిక్ డ్రెయిన్లు చేపట్టాలి' అని సూచించారు.

# ఆస్తి పన్ను బకాయిలుంటే ఆస్తులు సీజ్

**విశాఖపట్టణం :** విశాఖపట్నంలో ఆస్తి పన్ను బకాయిల వసూళ్లపై జీవీఎంసీ అధికారులు ఫోకస్ పెట్టారు. నగరంలో మొండి బకాయిలను వసూలు చేసేందుకు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఆస్తి పన్ను బకాయి ఉన్నవారికి ముందుగా నోటీసులు ఇస్తున్నారు.. ఒకవేళ వారు స్పందించని పక్షంలో ఆస్తుల దగ్గర బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. అప్పటికి చెల్లించినవారికి ఊహించని షాకిస్తున్నారు.. ఆ ఆస్తుల్ని సీజ్ కూడా చేస్తున్నారు. జీవీఎంసీ అధికారులు కఠినగా వ్యవహరిస్తుండటంతో పెండింగ్ బకాయిలు ఒక్కొక్కటిగా వసూలవుతున్నాయి విశాఖపట్నం జీవీఎంసీ పరిధిలో 6,02,937 ఆస్తి పన్ను అసెస్‌మెంట్‌లు ఉంటే.. ఆ ఆర్థిక సంవత్సరంలో రూ.566.41 కోట్లు పన్ను రావాలి. అయితే ఇప్పటి వరకు రూ.360 కోట్లు మాత్రమే చెల్లించగా.. మిగిలిన మొండి బకాయిల్ని కూడా రాబట్టేందుకు సిద్ధమయ్యారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ మొండి బకాయిలపై ఫోకస్ పెట్టారు.. ఆస్తి పన్ను బకాయి ఉన్నవారికి వరుసగా నోటీసులు జారీ చేస్తున్నారు. జీవీఎంసీ పరిధిలో లక్షా 36వేల 149మంది ఆస్తి పన్ను చెల్లించాల్సిన వారు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి..




వీరందరికి జప్తు నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు వెళ్లాయి. వీరిలో లక్షా 10వేల 136మందికి అధికారులు నోటీసులు ఇచ్చారు.. అయితే వీరిలో కూడా కొందరి నుంచి స్పందన రాలేదు. ఈ క్రమంలో వారి ఆస్తుల దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. ఆ నోటీసులు పన్ను బకాయి వివరాలు ఉన్నాయి.. ఒకవేళ అప్పటికి ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోతే.. వారి ఆస్తులను సీజ్ చేస్తున్నారు అధకారులు.ఇటీవల నగరంలోని ఓ సంస్థ మూడేళ్ల నుంచి రూ.87,74,916 పన్ను చెల్లించడం లేదు.. వారికి జప్తు నోటీసులు ఇచ్చినా స్పందించలేదు. ఈ క్రమంలో అధికారులు ఆ సంస్థ ముందు హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. అలాగే మరో సంస్థ ఏకంగా ఐదేళ్ల నుంచి పన్ను చెల్లించడంలేదు.. అక్కడ కూడా హెచ్చరిక బోర్డ్ ఏర్పాటు చేశారు. మరో వ్యక్తి తొమ్మిదేళ్ల నుంచి ఆస్తి పన్ను చెల్లించలేదు.. అక్కడ కూడా బోర్డు పెట్టారు. ఇలా బోర్డు పెట్టినా పన్ను చెల్లించనివారి ఆస్తుల్ని సీజ్ చేస్తున్నారు. ఈ తాజా పరిణామాలతో చాలామంది పన్నులు వసూలు చేస్తుండగా.. కొందరు మాత్రం వేచి చూసే ధోరణిలో ఉన్నారు.ఇదిలా ఉంటే.. విశాఖపట్నం జిల్లా తలసరి ఆదాయంలో నంబర్ వన్‌గా ఉంది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. సీఎం సోమవారం రోజు మంత్రులు, కార్యదర్శులలతో అమరావతిలో సమీక్షా సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. జిల్లా కలెక్టర్లు వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో గత ఏడాది విశాఖపట్నం జిల్లా.. స్థూల ఉత్పత్తిలో రూ.1,44,192 కోట్లతో ప్రథమ స్థానంలో ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26)లో కూడా రూ.1,60,771 కోట్లతో ఫస్ట్ ప్లేస్‌లో నిలబడింది.

## 2026 నాటికి రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన

-మొదటిపేజీ తరువాయి

దోపిడీ చేశారు.

తిరుపతి లడ్డూ వ్యవహారం చాలా సున్నితమైన అంశం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులు పవిత్రంగా భావించే శ్రీవారి దర్శనం, ప్రసాదం విషయంలోనూ వాళ్లు రాజకీయాలు చేశారు. దేవుడి పవిత్రతను, భక్తుల మనోభావాలను దెబ్బతీయాలని ప్రయత్నించారు. జరిగిన తప్పులను మేం చెప్పకుండా ఉంటే, ఆ అపవిత్రతను కొనసాగించడానికి వాళ్లు వెనుకాడరు. అందుకే, టీటీడీ సహా అన్ని దేవాలయాల్లో పవిత్రతను కాపాడే బాధ్యతను మా కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. వివేకా హత్య కేసులో వాళ్లు ఎన్ని నాటకాలు ఆడారో అందరూ చూశారు. 'నారాసుర రక్త చరిత్ర' అంటూ సాక్షి పత్రికలో రాసి, ఆ నేరాన్ని మాపై నెట్టాలని చూశారు. ఇప్పుడు అదే తరహాలో కల్తీ నెయ్యి వివాదాన్ని మా కుటుంబ సంస్థ అయిన హెరిటేజ్‌కు అంటగట్టి, బ్రాండ్ ప్రతిష్టను దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారు. గతంలో రాయలసీమలో ఫ్యాక్షన్ రాజకీయాల్లో భాగంగా ప్రత్యర్థులను ఆర్థికంగా దెబ్బతీయడానికి చీనీ చెట్లను నరికివేసేవారు. ఇప్పుడు అదే ఫ్యాక్షన్ బుద్ధితో మా వ్యాపారాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారు. శాంతిభద్రతల విషయంలో మేం కఠినంగా వ్యవహరిస్తాం. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు" అని చంద్రబాబు హెచ్చరించారు.

## ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదు

-మొదటిపేజీ తరువాయి

సత్యనారాయణ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు అన్న కాంటీన్లు మూసివేయబోమని సభలో చెప్పి మాటతప్పారని, ఇప్పుడు వైసీపీ పాలనలో ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు లేవంటూ నీతులు చెబుతున్నారని ఎత్తిచూపారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ.. మండలి వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు లేవని చెబుతున్నారు. 2020- 2021 ఏడాది క్యూ-4 పెండింగ్ 683.1 కోట్లు, 2023-24 క్యూ-2, క్యూ-3, క్యూ-4 బకాయిలు 1753.98 కోట్లు, 2023-24 ఏడాది గమనిస్తే.. ఎంటీఎఫ్ ఎరియర్లు కానీ చూస్తే సుమారు రూ.895 కోట్లు బకాయిలు పెట్టారు. వైసీపీ ప్రభుత్వంలో ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించినట్లు సభ్యులు చెబుతున్నారు. ప్రభుత్వం మారే సమయంలో రూ.645 కోట్ల బకాయిలు చెల్లించలేదు. నేను రికార్డెడ్ గా చెబుతున్నాను. విద్యాశాఖ మంత్రిగా మాట్లాడేందుకు నాకు హక్కు ఉంది. వైసీపీ రూ.4064.59 కోట్లు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెట్టి వెళ్లారు. దీనిని నేను టేబుల్ చేస్తాను. మీరు రెడీగా ఉన్నారా అని వైసీపీ సభ్యులను నిలదీశారు. దీనిపై బొత్స స్పందిస్తూ.. వైసీపీ హయాంలో రూ.4వేల కోట్ల బకాయిలు లేవని, రెండు వాయిదాలు మాత్రమే ఉన్నాయని చెప్పారు. ఇంటర్ విద్యను పట్టించుకోవడం లేదన్నారు. ఇందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నామని చెప్పారు.

**వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం**

నిజాలు చేదుగా ఉంటాయి. వైసీపీ సభ్యులు అబద్దాలు చెప్పి బయటకు వెళ్తున్నారు. ఇంటర్ విద్యపై దృష్టి పెట్టడం లేదంటున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 70వేల మంది విద్యార్థులు పెరిగారు. అదీ ఈ ప్రభుత్వ చిత్తశుద్ధి. వైసీపీ ఐదేళ్ల కాలంలో కనీసం పుస్తకాలు బ్యాగ్స్ ఇవ్వలేదు. మధ్యాహ్న భోజనం రద్దు చేసి వెళ్లిపోయారు. ఇప్పుడు మమ్మల్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదు. మేం ఇంటర్ లో మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించాం. పుస్తకాలు ఇస్తున్నాం. 10, ఇంటర్ విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నాం. వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్. ఈ తలుపు నుంచి వెళ్తారు. హాయిగా టీ తాగి ఆ తలుపు నుంచి వస్తారు. చిత్తశుద్ధి ఉంటే మా ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. మాకు చిత్తశుద్ధి ఉంది కాబట్టే సమాధానం ఇస్తున్నాం. సమస్యలు లేవని మేం చెప్పడం లేదు. మేం వినేందుకు సిద్ధంగా ఉన్నాం. పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నాం. గతంలో మాదిరిగా నోరు మూసివేయడానికి కాదు మేం ఇక్కడ ఉంది. మేం చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. పరదాలు కట్టుకుని మేం తిరగడం లేదు. అసెంబ్లీకి సీఎం గారు వస్తుంటే ప్రజలు నవ్వుతూ చేతులు ఊపుతున్నారు. గత సీఎం 3వేల మంది పోలీసులను పెట్టేవారు రోడ్లపైన. యుద్ధవాతావరణం ఉండేది. ఇప్పుడు ప్రశాంతంగా, హాయిగా తిరగలుగుతున్నాం. ఇదీ మా చిత్తశుద్ధి. విపక్ష నేతను పిలిపించాలి. ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదు. వైసీపీ హయాంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరం అయ్యారు. ప్రశ్నించే హక్కు నాకు ఉంది. వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి చెప్పారు.

## రైతులందరూ ధైర్యంగా ఉండండి

-మొదటిపేజీ తరువాయి



24 గంటల్లోనే ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. 'కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్లు పెంచాం. తల్లికి వందనం కింద రూ.10 వేల కోట్లు జమ చేశాం. రైతులకు గత ప్రభుత్వం రూ. 1,674 కోట్ల ధాన్యం బకాయిలు చెల్లించలేదు.

వారందరికీ ఎన్డీఏ ప్రభుత్వం అండగా ఉంటుంది. ఎలాంటి సిఫార్సులు లేకుండానే 10 వేల మందికి ఏకకాలంలో పదోన్నతులు ఇచ్చాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 1,069 కి.మీ. రహదారుల నిర్మాణం చేపట్టారని, కొన్ని రహదారులకు గంటల వ్యవధిలోనే అనుమతులు మంజూరు చేశాం. గవర్నర్ ప్రసంగం వేళ వైఎస్సార్సీపీ సభ్యులు వెల్‌లోకి వచ్చి హంగామా చెయ్యడం హనుమంతుని ముందు కుప్పిగంతులు వేయటమే.'
-పవన్ కల్యాణ్, ఉపముఖ్యమంత్రి

కౌలు రైతులు ధైర్యం కోల్పోవద్దని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లో అడవి తల్లి బాట పేరుతో రూ. వెయ్యి కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో సైతం మౌలిక వసతులు, రోడ్లు, తాగునీటి వసతి కల్పించడం ద్వారా అక్కడి ప్రజల కళ్లలో వెలుగులు చూశామన్నారు. పవన్ కల్యాణ్ ప్రసంగం అనంతరం సీఎం చంద్రబాబు ఆయన వద్దకు వచ్చి బాగా మాట్లాడారని అభినందించారు. సాక్షిలో వచ్చిన కథనంపై అసెంబ్లీలో చర్చ: సాక్షి పత్రిక తనపై అసభ్యకర కథనాలు ప్రచురించిందని జనసేన పార్టీకి చెందిన యలమంచిలి ఎమ్మెల్యే సుందరం విజయకుమార్ ఆరోపించారు. తాను భూకబ్జాకు పాల్పడినట్లు సాక్షిలో వచ్చిన కథనంపై అసెంబ్లీలో మాట్లాడారు. అసత్య కథనాల వల్ల తన గౌరవానికి భంగం కలిగిందని దీనిపై సభాహక్కుల కమిటీకి ఫిర్యాదు పంపాలని విజ్ఞప్తి చేశారు. అ సమయంలో అసెంబ్లీలో ఉన్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు ఈ విషయాన్ని ప్రివిలేజ్ కమిటీ పరిశీలిస్తుందని చెప్పారు.

ప్రతిపక్ష హోదా తప్ప ప్రజా సమస్యలపై ఆసక్తి లేదు: గత ప్రభుత్వంలో పంచాయతీలు, జెడ్పీ నిధులు పక్కదారి పట్టించారని జనసేన ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, వంశీకృష్ణ యాదవ్, సుందరపు విజయ్ కుమార్‌లు ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వ హయాంలో సంక్షేమ పాలన జరుగుతోందని, అడవితల్లి బాట పట్టి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 1050 కిలోమీటర్ల రోడ్లు వేయించారని చెప్పారు. వైఎస్సార్సీపీ నేతలు ప్రతిపక్ష హోదా అడుగుతున్నారు తప్ప ప్రజా సమస్యల గురించి మాట్లాడటం లేదని మండిపడ్డారు. విశాఖ వేదికగా త్వరలో 5 లక్షల ఉద్యోగాలు రానున్నాయన్నారు. వైఎస్సార్సీపీ నాయకులు తిరిగి తాము అధికారంలోకి వస్తామంటూ అధికారులను, పారిశ్రామిక వేత్తలను బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మూడు బిల్లులకు ఆమోదం**

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఇవాళ మూడు బిల్లులకు ఆమోదం లభించింది. మున్సిపల్ చట్టంలో సవరణలు చేస్తూ రెండు బిల్లులను ప్రవేశ పెట్టారు. మంత్రి నారాయణ శాసనమండలిలో ఉండటంతో ఆయన బదులు మంత్రి టీజీ భరత్ ఈ బిల్లులు ప్రవేశ పెట్టారు. విద్యుత్తు చట్టంలో సవరణలు ప్రతిపాదిస్తూ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. ఈ మూడు బిల్లులు ఎలాంటి చర్చ లేకుండానే అసెంబ్లీలో ఆమోదం పొందాయి.

# అయ్యా రెవెన్యూ అధికారులు మాగ్రామం లో రెవెన్యూ సమస్యలు పరిష్కరించండి



**ఫిబ్రవరి 13 ప్రజాజ్యోతి రాయసీమ బ్యూరో:-** అయ్యా కూడేరు మండలం ఉదిరిపికొండ రెవెన్యూ అధికారులు లు నిన్న గ్రామసభా జరగాల్సి ఉండగా ఇక్కడ చూస్తే ఎమ్మార్వో కానీ ఎవరు రావడం లేదు వీఆర్వో ఒక్కరే రావడం జరిగింది ఉదిరిపికొండలో భూ సమస్య ఎక్కువగా ఉన్నది పై అధికారులకు కూడా వస్తే బాగుంటుంది భూ సమస్యలు తీరుతాయేమో అని ఆశగా ప్రజలందరూ ఆతృత్వముగా ఎదురు చూశారు తీరా చూస్తే నేడు లేదు రేపు రండి అని చెప్పడం జరిగింది వీఆర్వో గారు రేపు అన్న కరెక్ట్ గా రాండి సర్ ఇక్కడ భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి పై అధికారులు కూడా వస్తే మా సమస్యలు తీరుతాయి అని అడగడం జరిగింది వీఆర్వో గారిని స్థానిక వైఎస్ఆర్ పార్టీ నాయకులు కిష్టప్ప ఉప సర్పంచ్ రామాంజనేయులు శివరాశీపేట పీరా. బి నరేష్ వీఆర్వో సార్ అని అడగడం జరిగింది విలేకరులు కు తెలిపారు.


# కన్నాయిగూడెం జడ్పీ హైస్కూల్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### ఎంపిడిఓకు వినతిపత్రం అందజేసిన జనసేన పార్టీ మండల నాయకులు



**ఎటపాక, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం కన్నాయిగూడెం గ్రామం లోని జడ్పీ హైస్కూల్‌లో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జనసేన పార్టీ మండల యువజన నాయకు లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎటపాక మండల ఎంపిడిఓ ఎల్. విజయ దత్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.పాఠశాలలో సుమారు 150 మంది విద్యార్థులు చదువుకుంటున్నప్పటికీ త్రాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు సరైన స్థితిలో లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో పాఠశాలకు వెళ్లేందుకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం కారణంగా పిల్లలు బురదలో నడవాల్సిన పరిస్థితి నెలకొం టోందని ఆవేదన వ్యక్తం చేశారు.అదనంగా,పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడం వల్ల భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయని, విద్యార్థుల క్రీడా వికాసానికి క్రీడా ప్రాంగణం ఏర్పా టు చేయాలని కోరారు. సమస్యలను వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఎం పిడిఓను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ కొ మ్ము వెంకటేష్, ఉపాధ్యక్షుడు గోవింద్ వెంకట్, మండల జడ్పీటీసీ ఉబ్బ సుస్మిత పాల్గొన్నారు.

# యాగంటి ఉమామహేశ్వర కళ్యానమునకు మాజీ ఏమ్మెల్లే కాటసాని రామిరెడ్డి కి ఆహ్వానం



**కోవెలకుంట్ల (బనగానపల్లె )ప్రజా జ్యోతి పిబ్రవరి = 13 (యస్ .భాస్కర్ రిపోర్టర్ )** శివరాత్రి సందర్భంగా శ్రీ యాగంటి ఉమామహేశ్వర స్వామి వార్ల కళ్యాణ,రథ,వసంతోత్సవ,తెప్పోత్సవముల ఆహ్వాన పత్రికను బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారికి అందచేసిన యాగంటి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి పాండురంగారెడ్డి,ఆలయ ప్రధాన అర్చకుడు మహేష్......బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారికి శాలువ కప్పి పూలమాలతో సత్కరించిన ఆలయ కార్యనిర్వహణ అధికారి పాండురంగారెడ్డి,అర్చకులు మహేష్....ఈ నెల 14 వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు శ్రీ యాగంటి ఉమామహేశ్వర స్వామివారి శివరాత్రి మహోత్సవాలు జరుగునని ఆలయ అర్షకులు తెలిపారు

# పిల్లల ప్రవర్తనను గమనించాలి






**కుక్కునూరు,ప్రజా జ్యోతి ,ఫిబ్రవరి 13 :** కునూరు మండలం కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుకునూరులో ఆడపిల్లలపై లైంగిక దాడులను నివార ణపై అవగాహన మండల విద్య శాఖ అధికారి గిరి భగ వాన్ దాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డి ఇ ఐ సి సైకాలజిస్ట్ హిమబిందు పాల్గొ న్నారు.ఆమె మాట్లాడుతూ,తల్లి దండ్రులు గానీ,ఉపాధ్యాయులు గాని,పాఠశాల సిబ్బంది గాని ఎప్పటికప్పుడు పిల్లల యొక్క ప్రవర్తన గమనిస్తూ సరియైన మార్గనిర్దేశం చేయడం ముఖ్యమని డి ఇ ఐ సి సైకాలజిస్ట్ హిమబిందు సూచించారు.పిల్లలు ఎదుర్కొనే మానసిక ఒత్తిడిపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు.మండల విద్యాశాఖ అధికారి గిరి భగ వాన్ దాస్ పోక్స్ చట్టంపై అవగాహన కల్పించారు.సోషల్ వర్కర్ కమల పిల్లల సంరక్షణపై అవగాహన కలిగించే విధంగా సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్,అంగన్వాడి సిబ్బంది,నర్సులు,మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మహాశివరాత్రి వేళ పుణ్యక్షేత్రమైన కుమార్ స్వామి ఆలయం వద్ద మహా అన్నదానం

### -మద్రిగూడెంలో కాకతీయుల నాటి ఆలయంలో శివరాత్రికి ప్రత్యేక ఏర్పాట్లు.

### -పుణ్యక్షేత్రంలో భక్తులకు సేవ చేయడం తమకు భాగ్యమని భీమవరంకు చెందిన వెంకన్న తెలిపారు.

### -మహాశివరాత్రికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఉంటాయని ఆలయ వర్గాలు తెలిపారు.

### -ప్రముఖ లెక్చరర్ నందికొండ వెంకన్న స్టార్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో శివరాత్రి సేవా కార్యక్రమం.



**ప్రజాజ్యోతి కూనవరం పిబ్రవరి 13 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మద్రిగూడెం పంచాయతీ పరిధిలోని కుమారస్వామి గుట్టపై వెలసిన శ్రీ వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 15న జరగనున్న మహాశివరాత్రి సందర్భంగా శివభక్తులకు విశేష అన్నదాన కార్యక్రమం నిర్వహించను న్నట్లు ప్రముఖ లెక్చరర్ నందికొండ వెంకన్న తెలిపారు.స్టార్ గణేష్ యూత్ (అభయాంజనేయ ఉత్సవ కమిటీ) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమా న్ని నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మహాశివరాత్రి రోజున ఆలయానికి తరలివచ్చే వేలాది మంది భక్తులకు సకల సౌకర్యాలతో అన్నప్రసాదం అందజేయడానికి ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు. భక్తు లు నిరభ్యంతరంగా దర్శనం చేసుకుని ప్రసాదం స్వీకరిం చేలా ప్రత్యేక చర్యలు తీసుకుం టున్నామని చెప్పారు. తెలంగాణలో ప్రభుత్వ విధులు నిర్వహి స్తున్న తాను స్వస్థలం పై ఉన్న అభిమానం, భక్తితో ఈ సేవా కార్యక్రమాన్ని చేపడుతున్నానని వెంకన్న వివరించారు. సమాజ సేవలో భాగంగా ప్రతి సంవత్సరం ఏదో ఒక సేవా కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతున్నదని తెలిపారు.కాకతీయుల నాటి కాలంలో నిర్మితమైన ఈ ప్రాచీన ఆలయం చారిత్రక ప్రాధాన్యం కలిగి ఉందని, ప్రతి ఏడాది మహాశివరాత్రి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు హాజర వుతారని చెప్పారు. అటువంటి పుణ్యక్షేత్రంలో భక్తులకు సేవ చేయడం తమకు భాగ్యంగా భావిస్తున్నామని భీమవరంకు చెం దిన వెంకన్న పేర్కొన్నారు.మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# గన్నవరంలో శివనామస్మరణ.. కల్యాణోత్సవానికి ముస్తాబైన శైవక్షేత్రం!

### నేటి నుండి శ్రీబొట్లమ్మ కార్తికేయ శివాలయంలో మహాశివరాత్రి వేడుకలు

**ఎటపాక, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం గన్నవరం గ్రామం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడుతో ంది .భక్తజన హృదయాలలో భక్తి భావాన్ని రగిలించే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గన్నవరంలోని పురాతన శైవక్షేత్రం శ్రీబొట్లమ్మ కార్తికేయ శివాలయం మహా కల్యాణోత్స వానికి సర్వాంగ సుందరంగా అలంకరించబడింది.విద్యుత్ దీపాలతో, పుష్పాల తోరణాలతో దేవాలయ ప్రాంగణం దివ్య శోభను సంతరించుకుంది.స్వయంభూగా వె లసిన పార్వతీ పరమేశ్వరుల సన్నిధిలో శ్రీ వల్లి దేవసేన సమేత కార్తికేయ స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహి ంచేందుకు ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేపట్టిం ది.శివనామస్మరణతో మారుమోగేలా భక్తులు సిద్ధమవుతున్నా రు.

**చారిత్రక వైభవం -- భక్తుల విశ్వాసానికి నిదర్శనం**

ఆలయ విశిష్టతను వివరిస్తూ ఆలయ కమిటీ సభ్యులు, సమరసత ఫౌండేషన్ ధర్మ ప్రచారకులు కరి చిన్న శ్రీనివాస్ "కాకతీయుల కాలం నాటి ఘన చరిత్ర కలిగిన ఈ ఆలయం ఒక దశలో శిథిలావస్థకు చేరింది.గ్రామస్తులు, భక్తుల అచంచల విశ్వాసంతో పునర్నిర్మాణం చేపట్టి, గత 26 ఏళ్లుగా మహాశివరాత్రి వేడుకలను కనులపండువగా నిర్వహిస్తు న్నాం" అని తెలిపారు.ప్రతి సంవత్సరం స్థానికులతో పాటు సుదూర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు కమిటీ వెల్లడించింది.



**ఉత్సవ కార్యక్రమాల షెడ్యూల్**

మహాశివరాత్రి సందర్భంగా రెండు రోజుల పాటు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 14 (శని వారం) ఉదయం 9:00 గంటలకు స్థల శుద్ధి,పుణ్యాహవా చనం, సాయంత్రం 5:00 గంటలకు లోక కళ్యాణార్థం శ్రీ లక్ష్మీగణపతి హోమం, ఫిబ్రవరి 15 (ఆదివారం మహాశివరా త్రి) ఉదయం 6:00 గంటలకు గోపూజా మహోత్సవం , ఉదయం 7:30 గంటల నుండి విశేష అభిషేకాలు,అలంకరణ ఉత్సవం, మధ్యాహ్నం 12:00 గంటల నుండి విచ్చేసిన భక్తుల కు భారీ అన్నసంతర్పణ, రాత్రి 8:00 గంటల నుండి ఆధ్యాత్మి క భజనలు,కోలాటం, సాంస్కృతిక ప్రదర్శనలు, రాత్రి 12:00 గంటలకు (లింగోద్భవ కాలం) జగన్మాత పార్వతీదేవి ,పరమేశ్వరుల మహా కల్యాణ మహోత్సవం నిర్వహిస్తారు.

**ఆలయ కమిటీ విన్నపం**

ఈ పవిత్ర మహాశివరాత్రి పర్వదినాన భక్తులందరూ అధిక సంఖ్యలో హాజరై స్వామివారి మహా కల్యాణాన్ని తిలకించి, దైవానుగ్రహం పొందాలని, ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ భక్తులకు విజ్ఞప్తి చేసి పిలుపునిచ్చింది.గన్నవరం గ్రామం మరోసారి శివభక్తి పరవశంతో నిండిపోనుంది.

# నాయిబ్రహ్మణులకు ఎప్పటికి అన్యాయం



**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి పిబ్రవరి = 13 (యస్.భాస్కర్‌రిపోర్టర్ ) :** నాయినిబ్రహ్మణులకు ఏప్రభ్వం వచ్చిన అన్యాయమే జరుగుతుందని వారు అవేదన చెందు తున్నారుగ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అనే నినాదం ఎప్పటి నుంచో ఉంది ఇప్పటికీ వింటున్నాం??నేటి కంప్యూటర్ యుగంలో అనేకమంది గ్రామాలను వదిలిపెట్టి పట్టణాలకు వెళ్తున్నారుకానీ నాయి బ్రాహ్మణులు గ్రామాలనే అంటిపెట్టుకొని ఆ గ్రామం అంతటికీ క్షౌర సాంప్రదాయం మంగళ వాయిద్యాల సేవలను అందిస్తున్నారువీరి సమస్యలను స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుండి ఏ ప్రభుత్వం అయినా పట్టించుకోవడంలెదన్నారు ఎవరు పట్టించుకోవాలి వీరి సమస్యలను నేటి కంప్యూటర్ యుగంలో సైతం గ్రామాలను అంటిపెట్టుకొని సేవలందిస్తున్న బీసీ కులవృత్తిదారులకు మొదటగా షాపులు నిర్మించి ఇవ్వాలి (షాపింగ్ కాంప్లెక్స్) ఈ విధానం ఆ కులవృత్తిదారుల ఆత్మ గౌరవాన్ని పరిరక్షిస్తుంది ఆ కులవృత్తులను గౌరవించినట్లు ఉంటుంది??శిధిలమైన బంకులు బడ్డీలలో సేవలు అందిస్తున్న వారి మారాలి??గ్రామమంతటికి సేవలందించే బీసీ కులవృత్తులు లోక కళ్యాణానికి వారధులు సంస్కృతి సంప్రదాయాలకు రథసారథులుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు తక్షణం గ్రామాలలో ఉంటున్న కులవృత్తిదారుల సంక్షేమానికి కృషి చేయాలి??మద్దులూరి శ్రీనివాసులు జాతీయ కన్వీనర్ భారతీయ నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీసీ సంక్షేమ సాధన సమితి శ్రీ సీతారామస్వామి దేవాలయ సేవా సమితి


# బుట్టాయిగూడెంలో శివరాత్రి వేడుకలకు ముస్తాబైన శివాలయం




**ఎటపాక, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** బుట్టాయి గూడెంలో, భద్రాచలం, కూనవరం ప్రధాన రహదారి పక్కన కొలువై ఉన్న పురాతన శివాలయం మహా శివ రాత్రి వేడుకలకు అంగరంగ వైభవంగా ముస్తాబ వుతోంది. ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన ఈ శైవక్షే త్రం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అలంకరణలతో శోభాయమానంగా తీర్చిదిద్దుతు న్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.భక్తి శ్రద్ధల తో నిత్యం పూజలు అందుకుంటున్న ఈ దేవాలయం, కోరిన కోర్కెలు తీర్చే క్షేత్రంగా ప్రాంతీయ భక్తుల విశ్వాసాన్ని సంపాదించుకుంది. ప్రతి సంవత్సరం మహా శివరాత్రి సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది.మహా శివరాత్రి నాడు నిర్వహించనున్న పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. చుట్టుపక్కల గ్రామాల నుంచి విచ్చేసే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తీర్థప్రసాదం, అన్నప్రసాదం, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు కమిటీ వెల్లడించింది.భక్తులందరూ పెద్ద సంఖ్యలో హాజరై తీర్థప్రసాదం, అన్నప్రసాదం స్వీకరించి దైవ అనుగ్రహం పొందాలని ఆలయ కమిటీ సభ్యులు ఛైర్మన్ కుసుమరాజు సురేష్ ఒక ప్రకటనలో కోరారు.శివరాత్రి పర్వదినం సందర్భంగా బుట్టాయిగూడెం గ్రామం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడనుంది.


# నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరమ్మ గారికి ధన్యవాదాలు

### కోవెలకుంట్ల ఎంపీ బైరెడ్డి శబరమ్మగారికి ధన్యవాదాలు??




**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి (పిబ్రవరి =13 )(యస్.భాస్కర్ రిపోర్టర్) :** కోవెలకుంట్ల మరియు చుట్టుపక్కల మండలాల ప్రజల విజ్ఞప్తి మేరకు తిరుపతి గుంటూరు తిరుపతి వెళ్ళు రైలు 1726 1/2 ను కోవెలకుంట్ల రైల్వే స్టేషన్ నందు శాశ్వతమైనటువంటి నిలుపుదల ప్రతిపాదన పొంధుటలో కృషి చేయవలసిందిగా కోరగా ఈ రైలును కోవెలకుంట్ల రైల్వే స్టేషన్ నందు తాత్కాలిక ప్రతిపాధికన నిలుపుదల చేయుటకు రైల్వే ఉన్నతాధికారుల చేత అనుమతులు పొందినందుకు గాను కోవెలకుంట్ల మండల మరి యు పరిసర ప్రాంత ప్రజానికం తరుపున ఎంపీ బైరెడ్డి శబరమ్మ గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని పత్రిక ముఖంగా తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి శ్రీ గడ్డం రామకృష్ణారెడ్డి గారు తెలియ పరిచారు మరియు భవిష్యత్తులో ఈ రైలుకు సంబంధిం చినటువంటి శాశ్వతమైనటువంటి ప్రాతిపదికన కోవెలకుంట్ల రైల్వే స్టేషన్ నందు నిలుపుదల చేసేవిధంగా ఉన్నతాధికారులు లేదా కేంద్ర రైల్వే శాఖ వారిచేత ఉత్తర్వులు పొందే విధంగా విజయం సాధించాలని పత్రికా ముఖంగా శ్రీ గడ్డం రామకృష్ణారెడ్డి గారు ఎంపీ బైరెడ్డి శబరి గారికి విన్నవించుకున్నారు ??వెలకుంట్ల మరియు చుట్టుపక్కల మండలాల ప్రజల విజ్ఞప్తి మేరకు తిరుపతి గుంటూరు తిరుపతి వెళ్ళు రైలు 17261/2 ను కోవెలకుంట్ల రైల్వే స్టేషన్ నందు శాశ్వతమైనటువంటి నిలుపుదల ప్రతిపాదన పొంధుటలో కృషి చేయవలసిందిగా కోరగా ఈ రైలును కోవెలకుంట్ల రైల్వే స్టేషన్ నందు తాత్కాలిక ప్రతిపాధికన నిలుపుదల చేయుటకు రైల్వే ఉన్నతాధికారుల చేత అనుమతులు పొందినందుకు గాను కోవెలకుంట్ల మండల మరియు పరిసర ప్రాంత ప్రజానికం తరుపున ఎంపీ బైరెడ్డి శబరమ్మ గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని పత్రిక ముఖంగా తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి శ్రీ గడ్డం రామకృష్ణారెడ్డి గారు తెలియ పరిచారు మరియు భవిష్యత్తులో ఈ రైలుకు సంబంధించినటువంటి శాశ్వతమైనటువంటి ప్రాతిపదికన కోవెలకుంట్ల రైల్వే స్టేషన్ నందు నిలుపుదల చేసేవిధంగా ఉన్నతాధికారులు లేదా కేంద్ర రైల్వే శాఖ వారిచేత ఉత్తర్వులు పొందే విధంగా విజయం సాధించాలని పత్రికా ముఖంగా శ్రీ గడ్డం రామకృష్ణారెడ్డి గారు ఎంపీ బైరెడ్డి శబరి గారికి విన్నవించుకున్నారు ??

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమాజీ ముఖ్యమంత్రివర్యులు దళిత జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ




**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి (పిబ్రవరి = 13 )(యస్.భాస్కర్ రిపోర్టర్ ) :** గౌరవనీయులు శ్రీ మాన్యశ్రీ దామోదరం సంజీవయ్య గారి, 105 వ. జయంతిని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించడానికి ఈనెల 14.2.2026.న, నంద్యాల జిల్లా కలెక్టరేట్ లో గల జ.ఎ. ఆల్ నందు ఉదయం 9 గంటల సమయమున దామోదర్ సంజీవయ్య గారి జయంతి వేడుకలను జరుపుతున్నారని నంద్యాల జిల్లా డిస్టిక్ విజిలెన్స్, అండ్ మానిటింగ్ కమిటీ సభ్యులు మరియు కోవెలకుంట్ల మండలం భీమునిపాడు గ్రామ నివాసి అయిన భోధనం. బాల నాగన్న తెలిపారు. ఈ యొక్క దామోదర్ సంజీవయ్య గారి జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా నంద్యాల జిల్లా కలెక్టర్ గారైన శ్రీమతి రాజకుమారి గనియ గారు విచ్చేయుదురని కాబట్టి జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన అధికారులు, నాఃన.జ.ఎ.ఎ. సభ్యులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ... భోధనం. బాలనాగన్న సవినయంగా కోరుచున్నారుఈయన కార్యక్రమంలో ఆయన వెంట ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రెడ్డి పల్లె. ఓబులేసు మాదిగ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం






**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి న్యూస్ :** భారత కోకిల తెలుగుజాతి మహిళా స్వాతంత్ర్య సమరయోధురాలు స్వతంత్ర భారత తొలి మహిళా గవర్నర్ శ్రీమతి సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా దినోత్సవం గా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ భాష ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం రెగ్యులర్ బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ మేడం షేక్ పీర్దోసి అంజున్ మరియు ముఖ్య అతిథిగా ఆళ్లగడ్డ టౌన్ ఎస్సై శ్రీమతి షేక్ నగిన విచ్చేసి ఉపాధ్యాయ బృందం విద్యార్థి బృందం సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాల అర్పించి సరోజినీ నాయుడు కి జై భారత్ మాతాకీ జై వందేమాతరం జయహో భారత్ అంటూ నినాదాలతో దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు.జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఎస్సై శ్రీమతి నగీనా కు ప్రిన్సిపల్ ఫిర్దోస్ కి శాలువతో పూలమాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గా ఎస్సై నగీనా విద్యార్థులకు సందేశమిస్తూ సరోజినీ నాయుడు భారత స్వాతంత్ర్య పోరాట తెలుగు మహిళగా బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా చేసిన ఉద్యమాలు ప్రసంగాలు ప్రజలకు ఉత్తేజపరిచి స్వాతంత్ర్య కాంక్ష ను రగిలించారు సరోజినీ నాయుడు మహిళా విద్య సమానత్వం మహిళా సాధికారతకు చేసిన సేవకు జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారు. విద్యార్థులందరూ సరోజినీ నాయుడు జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని విద్యలో ఉన్నత శ్రేణి రాణించి సమాజంలో మహోన్నత స్థానం పొంది మహిళా లోకానికి స్ఫూర్తిగా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా అపుస్మా అధ్యక్షుడు టి అమిర్ భాష సందేశానిస్తూ సరోజినీ నాయుడు భారత కోకిలగా రచయిత్రిగా సంఘ సేవకురాలుగా ఉపన్యాస వక్తగా స్వాతంత్ర్య పోరాట వీరవనితగా స్వతంత్ర భారత తొలి మహిళ గవర్నర్గా ఖ్యాతి పొంది భారతీయుల గుండెలలో చిరస్మనీయురాలుగా నిలిచారు. గాంధీజీతో పాటు సహాయ నిరాకరణ ఉద్యమం ఉప్పు సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమాలలో కీలకపాత్ర వహించి జైలు జీవితం గడిపారు అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీమతి పిర్దోస్ మాట్లాడుతూ సరోజి ధైర్య సాహసాల మార్గదర్శకంనీ నాయుడు గారి నిస్వార్థ సేవ గురించి కొనియాడడం జరిగింది.

## సత్యసాయి జిల్లా -- ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ల హక్కుల కోసం ఎస్.టి.యూ. ధర్నా




**సత్య సాయి, (ప్రజా జ్యోతి) 13 ఫిబ్రవరి:** సత్య సాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్లకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు కోరుతూ ఎస్.టి.యూ. ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గజ్జల హరిప్రసాద్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామంజులు యాదవ్, రాష్ట్ర కౌన్సిలర్లు జవహర్, రామ్మోహన్, దొడ్డం రవీంద్రనాథ్, సుధాకర్, జిల్లా ఆర్థిక కార్యదర్శి జయకృష్ణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు లక్ష్మీ ప్రసాద్, జాఫర్ హుస్సేన్, సంపత్ కుమార్, రవిచంద్ర, వెంగమ నాయుడు, జిల్లా కార్యదర్శి ఎన్.వి.ఎన్. ప్రసాద్, మాజీ రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు బి.ఎన్. ప్రసాద్, ధనుంజయ రెడ్డి, గంగాధర్ యాదవ్, యోగేంద్ర, రాము, ముద్దుకృష్ణ, సురేష్, నాయజ్, నరహరి తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలన్న సంకల్పంతో ఎస్.టి.యూ. నాయకులు ఐక్యంగా ముందుకు వచ్చారు.మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## సమ్మక్క సారక్క దేవాలయానికి రూ: 25 వేల విరాళం ఇచ్చిన గుమ్మనూ రు నారాయణస్వామి



**గుంతకల్లు ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** మండలంలోని పులి గుట్టపల్లి పెద్దతండ గ్రామంలో నూతనంగా నిర్మించిన సమ్మక్క సారక్క దేవాలయం ఈనెల ఫిబ్రవరి 28వ తేదీ ప్రారంభోత్సవం సందర్భంగా గుంతకల్లు టిడిపి మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి ని గ్రామ నాయకులు, గ్రామ యువత సహకారం కోరగా ఆలయ అభివృద్ధికి ప్రారంభోత్సవ కార్యక్రమానికి గాను 25వేల రూపాయలు విరాళం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువత బి.మీటు నాయక్, మండల్ సెక్రటరీ,ఫీల్డ్ అసిస్టెండ్ వి. రామకృష్ణ నాయక్,స్టోర్ డీలర్ ఎన్. బాలు నాయక్, ఆనిమీటర్ ఎన్. హేయ్.. కుమార్ నాయక్, మరియు టీడీపీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెట్టిచాకిరీ ఒక నేరం-మనిషి వస్తువు కాదు




**కనిగిరి ఫిబ్రవరి 13 ప్రజాజ్యోతి :** బాండెడ్ లేబర్ సిస్టం (అబోలిషన్) యాక్ట్, 1976 చట్టం అమల్లోకి వచ్చి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ శాఖల సమన్వయంతో న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెట్టి విమోచన కూటమి,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కనిగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల్లో సామాజిక చైతన్యం పెంపొందించేందుకు వెట్టి చాకిరి నిర్మూలనపై వ్యాసరచన పోటీలను ఏర్పాటు చేశారు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ పాల్గొని మాట్లాడుతూ, వెట్టిచాకిరీ అనేది మానవ హక్కులకు విరుద్ధమైన నేరమని ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకుని సమాజంలో అన్యాయాలకు వ్యతిరేకంగా నిలబడాలని అన్నారు.కనిగిరి మండల విద్యాధికారి నారాయణ రెడ్డి,పి సి పల్లి ఎం ఈ ఒ శ్రీనివాసచారి మాట్లాడుతూ ఎవరైనా బలవంతపు శ్రమకు గురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.వెట్టి చాకిరి నిర్ములనకు, బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు, బాలల అక్రమ రవాణాను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వ చెపట్టిన కార్యక్రమాలు గురించి అవగాహన కలిగించారు.వెట్టి విమోచన కూటమి కనిగిరి డివిజన్ కన్వీనర్, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులే భవిష్యత్ సమాజ నిర్మాతలు అని వారు సమానత్వం మరియు న్యాయం విలువలను పాటించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో వెట్టి చాకిరి నిర్మూలనపై చైతన్యం పెరిగిందని పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పల్లా కోటి రత్నం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుగుప్ప మండలం యలగలవంక గ్రామ కమిటీ అధ్యక్షులు గా ఎన్నికైన గొల్ల తిప్పేస్వామి



**పిబ్రవరి 13 బెలుగుప్ప ప్రజజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :** నాపై నమ్మకం ఉంచి నన్ను బెళుగుప్ప మండలం ,యలగలవంక గ్రామ్~ా= గ్రామ కమిటీ అధ్యక్షులు గా ఎన్నిక నియమించినటువంటి మా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి అన్న గారికి,యువనేత ప్రణయ్ రెడ్డి అన్న గారికి మరియు బెలుగుప్ప జడ్పీటీసీ త్రిలోక్ రెడ్డి గారికి మండల కన్వీనర్ మచ్చన్న గారికి మండలస్థాయి,గ్రామస్థాయి నాయకులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ వైసీపీ పార్టీ గెలుపునకు శక్తివంచనం లేకుండా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో సి తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సేవా కార్యక్రమాలపై ప్రశంసల జిల్లులు కురిపించిన ఎంఈఓ



**దొర్నిపాడు ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమాజంలో నిత్యం ఎంతో బిజీగా ఉండే జర్నలిస్టులు కూడా సామాజిక స్పృహతో ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావడం ఎంతో ఆనందంగా ఉందని దొర్నిపాడు మండల విద్యాశాఖ అధికారి (1) మనోహర్ రెడ్డి కొనియాడారు. మండల కేంద్రమైన దొర్నిపాడు లోని ఎస్సీ కాలనీకి చెందిన ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఏపీ జర్నలిస్ట్ యూనియన్ (ఫ్యాజీఖ) ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజనం ప్లేట్లు , నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ లు మనోహర్ రెడ్డి, రామచంద్రయ్య లు జర్నలిస్టులపై ప్రశంసల జల్లులు కురిపించారు. పేద విద్యార్థులు భోజనం ప్లేట్లు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని జర్నలిస్టులు గమనించి వారికి భోజనం ప్లేట్లను పంపిణీ చేయడము ఎంతో గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రజ్ఞా కాలేజీ విద్యార్థులకు కూడా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులకు మరిన్ని ఉత్తమ కార్యక్రమాలను యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించాలని ఎంఈఓ మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మావతమ్మ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గురువయ్య, సర్పంచ్ దేవమని రాంబాబు, ఉపాధ్యాయుల కిషోర్ బాబు వాణి స్రవంతి, ఏపీ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్యాపిలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


## ఎస్సై జయప్పను మర్యాదపూర్వకంగా కలిసిన మాలల అభివృద్ధి సంక్షేమ సంఘం నాయకులు



**రుద్రవరం ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి న్యూస్ :** దళితుల అభ్యున్నతి కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని మాల సంక్షేమ అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెన్నం సుధాకర్, రాయలసీమ అధ్యక్షుడు నేగల యేసు అన్నారు. శుక్రవారం వారు రుద్రవరం ఎస్సై జయప్పను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఎస్సైకి వివరించామన్నారు. ఆయన కూడా దళితుల కు ఎటువంటి అన్యాయం జరిగిన వారు పోలీస్ స్టేషన్ కు వచ్చి సమస్యలు తెలియజేయాలన్నారు. వాటిని త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారని వారు తెలిపారు. ప్రభుత్వం దళితులకు అందవలసిన సంక్షేమ పథకాలు వారికే అందేలాగున చర్యలు తీసుకోవాలన్నారు.దళితులపై దాడులు జరిగితే సహించేది లేదన్నారు.

## ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం

### మహిళా ఉపాధ్యాయులకు సన్మానం




**కనిగిరి ఫిబ్రవరి 13 ప్రజాజ్యోతి :** భారత కోకిల సరోజిని నాయుడు జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష అభియాన్ సౌజన్యంతో కె ఎస్ ఎం ఎడ్యుకేషన్ సొసైటీ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కనిగిరిమున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ సరోజినీ నాయుడు మహిళా హక్కుల కోసం, ముఖ్యంగా మహిళా ఓటు హక్కు, విద్య కోసం చేసిన కృషికి గుర్తింపుగా ప్రభుత్వం ఈ రోజును కేటాయించిందని అన్నారు.మహిళలు సమాజానికి బలమైన స్థంభాలని ముఖ్యంగా ఉపాధ్యాయులు భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే మహత్తర బాధ్యత నిర్వహిస్తున్నారని అన్నారు.మహిళల సాధికారత లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదు అని పేర్కొన్నారు. మహిళలకు సమాన అవకాశాలు గౌరవం కల్పించేందుకు సమాజం కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.కనిగిరి ఎం.ఈ ఒ నారాయణ రెడ్డి మాట్లాడుతూ మహిళల విద్య మరియు ఆర్థిక స్వావలంబన సమాజ పురోగతికి మూలస్తంభాలు.ప్రతి అమ్మాయి చదువుకొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు కుటుంబం,సమాజం పూర్తి మద్దతు ఇవ్వాలి అని అన్నారు.గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు మాట్లాడుతూ మహిళల హక్కులు,భద్రత మరియు ఆరోగ్యం, బాల్య వివాహాల నిర్ములన పై అవగాహన కలిగించారు.పాఠశాలల్లో విశిష్ట సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులను, పాఠశాల శానిటేరీ వర్కర్స్ ను శాలువాలతో సత్కరించారు.విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో వారి కృషిని కొనియాడారు.కార్యక్రమం లో పి సి పల్లి ఎం ఈ ఒ శ్రీనివాసచారి, ప్రధానోపాధ్యాయులు పల్లా కోటి రత్నం, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన కరపత్రా లను విడుదల చేసిన గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** పట్టణం ఏడవ వార్డు లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సమేత శ్రీ గోవింద మాంబ మరియు పౌత్రి శ్రీ ఈశ్వరీ మాత విగ్రహాలు మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు గుంతకల్లు టిడిపి మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి విచ్చేసి కార్యక్రమ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడు తూ భవిష్యత్తును ముందు గానే గ్రహించి బోధన చేసిన మహా మహర్షి వీరబ్రహ్మేంద్ర స్వామి. కూటమి ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే గుమ్మనూ రు జయరాం గెలిచినప్పటి నుండి దేవాలయాలకు అన్ని సహాయ సహకారాలు అందిస్తు న్నారు. వచ్చేనెల మార్చి 4,5,6 తేదీలలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని భక్తులు గుంతకల్లు ప్రజలు అందరూ పాల్గొని స్వామి వారి ఆశీస్సు లు పొందాలని కోరుకుంటు న్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి గ్రామంలో వెంకటేశ్వర స్వామి దేవాలయం ఉండాలని టిటిడి దేవదాయ శాఖ ద్వారా నిధు లు మంజూరు చేసే గొప్ప సంక ల్పాన్ని తీసుకున్నారు అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో రుద్రాక్షల బొట్టుకుల్లయప్ప, కనకవీటి రామప్ప, కేశప్ప, కాంట్రాక్టర్ యుగంధర్, మరియు ఆలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బడ్జెట్ లో బ్రాహ్మణ కార్పొరేషన్ కు 500 కోట్లు కేటాయించాలి...



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి న్యూస్ :** బ్రాహ్మణ సంక్షేమం కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ లో బ్రాహ్మణ కార్పొరేషన్ కు 500 కోట్లు కేటాయించాలని బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షుడుకె. పి. వి. సుబ్బారావు ఒక పత్రికా ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గత సంవత్సరం బడ్జెట్ లోపాలకమండలి లేకపోయినా 345 కోట్లు కేటాయించారనిప్రస్తుతం పాలక మండలిఉన్నందువలన 500 కోట్లు కేటాయించాలని కోరారు. గతములో మాదిరిగా కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ ఋణాలు, గరుడ పథకం మంజూరు చేయాలని కూడా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. బ్రాహ్మణులకు ఆర్థిక సహా కారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అలాగే కార్పొరేషన్ బి. సి. శాఖ నుశీడి దేవాదాయ శాఖకు మార్చాలని పేర్కొన్నారు. పాలక మండలి కూడా వెంటనే ముఖ్యమంత్రిని కలిసి ఈ విషయంపై ఒక వినతి ఇవ్వాలని ఆయన కోరారు. కూటమి ప్రభుత్వంపై బ్రాహ్మణులు చాలా ఆశలుపెట్టుకొన్నారని ధూపదీప నైవేద్యం తో పాటు దీని పైన కూడా దృష్టి పెట్టాలని నంద్యాల జిల్లా బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు కె. పి. వి. సుబ్బారావు కోరారు. గతములో కార్పొరేషన్ ద్వారా పెన్షన్ ఇచ్చేవారని దానిని కూడా అమలు చేయాలని ఆయనకోరడం జరిగింది.

## కోటపాడులో వీధి వీధినా విద్యుత్ కాంతులు.



**శిరివెళ్ళ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి న్యూస్ :** శిరివెల్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో వీధీవీధినా విద్యుత్ కాంతులు విరజిమ్ముతున్నట్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ డి హుసేన్ బి గుర్రప్ప తెలియజేశారు.శుక్రవారం గ్రామంలోని పలు వీదులు విద్యుత్ స్తంభాలు పర్యవేక్షించి ఎల్ ఇ డి బల్బులను అమర్చినట్లు సర్పంచ్ తెలియజేశారు.గ్రామంలో సుమారు 20 కి పైగా స్తంభాలకు విద్యుత్ బల్బులు మరమ్మత్తులకు గురి కావడంతో వాటి స్థానంలో నూతన ఎల్ ఇ డి బల్బులను అమర్చమన్నారు.కొన్ని విద్యుత్ స్తంభాలకు తీగలు పని చేయకపోవడం వల్ల నూతన విద్యుత్ బంతి కేబుల్ తీగలు అమర్చినట్లు డి హుసేన్ బి గుర్రప్ప పేర్కొన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకోని కోటపాడు గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు విద్యుత్ కాంతులకు కృషి చేసినట్లు సర్పంచ్ తెలియజేశారు.

## మానవతా ఆధ్వర్యంలో ఏపీ ఎన్జిజివో రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్ కు సన్మానం



**లక్కిరెడ్డిపల్లి 13 ఫిబ్రవరి ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మానవతా సేవాసంస్థ ఆధ్వర్యంలో మానవతా సేవా సంస్థ సెంట్రల్ కమిటీ సభ్యులు, నూతనంగా ఎన్నికైన ఏపీ ఎన్జిజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు, వై. ప్రసాద్ యాదవ్ ను మానవతా వ్యస్థాపకులు కేంద్ర కమిటీ ఛైర్మెన్, విశ్రాంత ప్రిన్సిపాల్ యన్. రామచంద్రారెడ్డి ,సెంట్రల్ డైరెక్టర్ యన్ సహదేవరెడ్డి, లక్కీరెడ్డిపల్లి మానవతా ఛైర్మెన్ ఏ ఎస్ బాలసుబ్రహ్మణ్యం, అధ్యక్షులు టి ఉమాపతిరెడ్డి, కో ఛైర్మెన్ యన్ శివశంకర్ రెడ్డి, డైరెక్టర్ వి వి రమణారావు కన్వీనర్ ఆర్ శివయ్య, రీజినల్ ఛైర్మెన్ ఈవి కృష్ణ చైతన్యరెడ్డి, కోశాధికారి పి రవి కుమార్, డి రామచంద్ర కలసి శుభాకాశీక్షలు తెలియ జేసి ఘనంగా సన్మానించారు.అనంతరం ఛైర్మెన్ యన్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు ఏ. విద్యా సాగర్, డి వి రమణ నాయకత్వంలో పనిచేయడం అదృష్టమగా భావించి ఉద్యోగుల కు సేవలశీదిచలన్నారు.ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ మరో సారి ఎన్ జి వో రాష్ట్ర ఉపాధ్యక్షులు గా అవకాశం ఇచ్చిన ఏపీ ఎన్జిజి వో రాష్ట్ర అధ్యక్షులు విద్యా సాగర్ గారికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి వి రమణ గారికి, ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులుగారికి కడప అన్నమయ్య జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలు పరిష్కరానికి నా వంతు కృషి చేస్థానన్నారు. రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మానవతా సంస్థ కు సేవచేయడం అదృష్టం గా భావిస్తున్నా నన్నారు. మానవతా కుటుంబసభ్యులకు ధన్యవాదాలు తెలియ జేశారు.

## గ్రామ. వార్డు .సచివాలయాల పేర్లను మార్చడం చాలా బాధాకరం.



**పోరుమామిళ్ల అర్బన్ ఫ్రిబవరి 13(ప్రజా జ్యోతి ప్రతినిధి)** : మాజీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని ప్రజల ముందుకు తెచ్చిన ఏకైక నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిని. మరి ఇప్పుడు ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామ సచివాల వ్యవస్థను నీరుగార్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మరో అడుగు ముందుకేసి గ్రామ సచివాలయాన్ని. స్వర్ణ గ్రామ. అని వార్డు సచివాలయాన్ని. స్వర్ణ వార్డుగా. మార్పు చేశారని. గత ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థ ప్రజలకు అన్ని విధాల పరిపాలన అందుబాటులో ఉండేదని. 11 నుంచి 13 రకాల డిపార్ట్మెంట్లను సచివాల వ్యవస్థలోనే ఉద్యోగులను నియమిస్తూ ఒకేసారి .ఒకే నోటిఫికేషన్ ద్వారా. దాదాపు ఒక లక్ష 40 వేల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం . రెండు లక్షల 50 వేల వాలంటీర్లను ఒకేసారి నియమించడం.దేశ చరిత్రలోనే ఒక సువర్ణ అధ్యాయమని. మరి ఇప్పుడు సచివాల వ్యవస్థ వేలవేల పోతున్నదని సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులను తగ్గించి ఇతర టిపార్టుమెంటులకు పంపడం. జరుగుతున్నదని. ఇప్పుడు రైతు భరోసా కేంద్రాలు. హెల్త్ సెంటర్లు. డిజిటల్ లైబ్రరీలు. పాల కేంద్రాలు. ఇప్పుడు కనుమరుగయ్యే పరిస్థితి కనబడుతున్నదని. జగనన్న చేసిన . ప్రజలకు ఉపయోగపడే ఏ మంచి పనిని. ఆ పేరును తొలగించడం జరుగుతున్నదని . నాడు నేడు. ఆరోగ్యశ్రీ. రైతులకు ఇన్పుట్ సబ్సిడీ. కాపు నేస్తం. ఇంకా చాలా రకాలైన సేవలను తొలగించడం.ఇప్పుడు ప్రజలందరూ గమనిస్తున్నారని. జగనన్న మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే సచివాల వ్యవస్థ ఒక వెలుగు వెలిగేదని. సచివాలయంలోనే భూముల రిజిస్ట్రేషన్లు. బస్సు టికెట్లు. రైలు టికెట్లు. ఫ్లైట్ టికెట్లు. అన్నీ కూడా గ్రామ సచివాల వ్యవస్థ ద్వారానే జరిగేవని. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని. ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.

## ఎస్.వి విద్యా మందిర్ పాఠశాలలో ఘనంగా 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం





**రాయచోటి ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి :** ఎస్.వి విద్యా మందిర్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల కోసం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ డీజీ రామమూర్తి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు.అతిథులుగా రోటరీ క్లబ్ ప్రతినిధి మనోజ్ కుమార్ గారు, లయన్స్ క్లబ్ ప్రతినిధి మొహమ్మద్ గారు, స్కూల్ సెక్రటరీ డాక్టర్ నాగేంద్ర గారు, డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి గారు పాల్గొన్నారు.ముఖ్య అతిథి డీజీ రామమూర్తి గారు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కృషి చేస్తే విజయాన్ని సాధించగలరని సూచించారు. జీవితంలో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఎంతో ముఖ్యమని చెప్పారు.డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ పాఠశాల ప్రతిష్టను పెంచే విధంగా మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. సెక్రటరీ డాక్టర్ నాగేంద్ర గారు విద్యార్థుల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.ఉపాధ్యాయులు విద్యార్థుల పాఠశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆశీర్వాదాలు అందించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించారు. కార్యక్రమం ఆనందభరిత వాతావరణంలో ముగిసింది.

# ఎక్సైజ్ అధికారుల అండదండలతోనే బెల్ట్ షాపుల దందా?

నెల్లిపాకలో గ్రామస్తుల వినూత్న నిరసన..
వైన్స్ షాపు ముందే నిరసన ఫ్లెక్సీలు
పట్టించుకోని అధికార యంత్రాంగంపై ఆగ్రహం..
మంత్రి దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరిక






**ఎటపాక, ఫిబ్రవరి 13 ప్రజాజ్యోతి:**ఎటపాక మండలం లోని నెల్లిపాక గ్రామస్తులు ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా కదనరంగంలోకి దిగారు. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న మద్యం విక్రయాలపై అధికారులు మొద్దునిద్ర నటిస్తుండటంతో, వినూత్న రీతిలో నిరసన తెలిపి తమ నిరసన సెగను చాటారు.

**అక్రమాల నిలయంగా 'శ్రీ మహాలక్ష్మి వైన్స్':** నెల్లిపాకలోని శ్రీ మహాలక్ష్మి వైన్స్ యజమాన్యం ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మద్యం సీసాలపై ఉన్న ఎమ్మార్పీ కంటే అదనపు వసూళ్లకు పాల్పడటమే కాకుండా, గ్రామాల్లోని బెల్ట్ షాపులకు విచ్చలవిడిగా మద్యాన్ని తరలిస్తున్నారని మండిపడుతున్నారు. దీనిపై గతంలో పలుమార్లు ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినా, వారు కనీసం కన్నెత్తి చూడకపోవడం వెనుక లోతైన 'మంత్రాంగం' దాగి ఉందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు.

**శ్రీ మహాలక్ష్మి వైన్స్ షాపు ముందే నిరసన ఫ్లెక్సీలు :** అధికారులు స్పందించకపోవడంతో విసిగిపోయిన నెల్లిపాక గ్రామస్తులు శుక్రవారం ఒక వినూత్న నిర్ణయం తీసుకున్నారు. "ఇక్కడ ఎమ్మార్పీ ధరలకే మద్యం అమ్మబడును.. బెల్టు షాపులకు మద్యం సరఫరా చేయబడదు" అని ముద్రించిన భారీ ఫ్లెక్సీని స్వయంగా తయారు చేయించి మద్యం దుకాణం ముందే కట్టారు.

**"అధికారుల బాధ్యతను ప్రజలే గుర్తుచేయాల్సిన పరిస్థితి రావడం గమనార్హం" :** కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారు: నలజాల శ్యామ్ ప్రసాద్ ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎటపాక బీజేపీ మండల అధ్యక్షుడు నలజాల శ్యామ్ ప్రసాద్ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం మాఫియా, ఎక్సైజ్ అధికారులు కుమ్మక్కై బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ కూటమి ప్రభుత్వానికి మచ్చ తెస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే శిరీష దేవి ద్వారా నేరుగా ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకెళ్తామని, అక్రమాలకు పాల్పడుతున్న షాపు లైసెన్సును రద్దు చేయించే వరకు పోరాటం ఆపబోమని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఊకె శంకర్, బూదుకూరి శ్రీకాంత్, గుర్రం నిశాంత్, నలజాల సతీష్, కరి హేమంత్, బాచినేని సురేష్, దుద్దుకూరి నగేష్, గుడిమళ్ళ రాము, యర్రం మహేష్, వెంకటేష్, ఏలూరి ఠాగూర్, భద్రరావు, నరసింహారావు తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# వారధి ప్రెస్ క్లబ్ అసోసియేషన్ నిర్వహణ




**కుక్కునూరు,ప్రజా జ్యోతి,ఫిబ్రవరి 13 :** కుక్కునూరు లో వారధి ప్రెస్ క్లబ్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ తో ప్రారంభించడం జరిగింది. కుక్కునూరు మండలంలోని మీడియా మిత్రు అందరూ ఒక తాటి మీద ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ,ఆ సమస్యల పోరాటంలో మీడియా ప్రతినిధులకు వచ్చే ఇబ్బందులను అధిగమిస్తూ, మీడియా సమాజ అభ్యుదయానికి పాటుపడాలి అనే ఉద్దేశంతో వారధి ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ప్రారంభించడం జరిగిందని అసోసియేషన్ అధ్యక్షులు కమిటీ సభ్యులు తెలియజేయడం జరిగింది.ఈ అసోసియేషన్ యొక్క ముఖ్య ఉద్దేశం మీడియా మిత్రులందరికీ ఆరోగ్య ,జీవిత బీమాలు అందించాలని,ఈ అసోసియేషన్ మీడియా మిత్రుల అభివృద్ధి కోసం పని చేస్తుందని తెలియజేశారు.ఈ ప్రెస్ క్లబ్ సొసైటీ అధికారికంగా నమోదు కావటం సంతోషమన్నారు. ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకొచ్చి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం,సామాజిక న్యాయం,గ్రామీణ అభివృద్ధి అంశాల పై అవగాహన కల్పించడం, జర్నలిస్టుల కోసం శిక్షణ కార్యక్రమాలు,చర్చా వేదిక నిర్వహించడం,ప్రకృతి విపత్తులు అత్యవసర పరిస్థితుల్లో సేవా కార్యక్రమాలు చేపట్టటం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో వారధి ప్రెస్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు సమయమంతుల లక్ష్మణస్వామి, ఉపాధ్యక్షులు ప్రసాద్,కార్యదర్శి షేక్ చాంద్ పాషా,సహాయ కార్యదర్శి సమయమంతుల దుర్గాప్రసాద్,కోశాధికారి గా చిన్ని మెండెం,గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్, మణికంఠదావూద్, వేణు,బాబ్జీ,సురేష్ ఇతర మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# మెడికల్ మాఫియాను అరికట్టాలి

పి పి పి విధానాన్ని రద్దు చెయ్యాలి
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్




**గుంతకల్లు ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతు న్న మెడికల్ మాఫియాను అరికట్టాలని శుక్రవారం స్థానిక బీటీ పకీరప్ప భవనం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జగదీష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన విద్య వైద్యం ఆహారం ప్రాథమిక హక్కులను ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా వ్యాపారం గా మారి సామాన్యుల పాలిట విశేషార్పమై వేధింపులకు గురిచేస్తుందన్నారు. స్థానిక గల్లి నుండి దేశాంతరం వరకు మెడికల్ మాఫియా ప్రజా జీవిత దోపిడీ కొనసాగిస్తున్నారని ఇది కేవలం ప్రభుత్వాల ప్రజా హక్కుల నిర్లక్ష్యమేనని ఆయన భావోద్వేగంతో పునరుద్ఘరించారు. నాణ్యత లేని బోగస్మందులను ప్రజలకు అందించడం, నకిలీ మందులు, నిషేధిత మందులు విచ్చలవి డిగా మార్కెట్లో ప్రవేశపెట్టి ప్రజా ఆరోగ్యాలను ప్రమాదంలోకి నేటుతున్నా యన్నారు. ప్రజలు డాక్టర్లతో బేరం మాడలేని స్థితి ఎలా కోవడంతో వారు చెప్పిందే రేటుగా ఆర్థికంగా హింసకు గురవుతూ చావు బ్రతుకుల మధ్య హింసను అనుభవిస్తు న్నారు. డ్రగ్ కంట్రోల్ వ్యవస్థ బలోపేతం చేసిన బాధ్యులపై చర్యలు తీసుకుని వారిని శిక్షించే అధికారం లేకపోవడం దౌర్భాగ్యం అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల దందా చెప్పడానికి నోరు చాలదని వారిని నియంత్రించే వ్యవస్థ లేకపోవడం దారుణమని ఆయ న ఆవేదన వ్యక్తం చేశా రు. ప్రైవేట్, కార్పొరేట్ ఆసుప త్రి లలో అనవసరమైన ఆపరే షన్లు, రక్త పరీక్షలు, స్కానింగ్లు చేస్తూ పేద ప్రజల నుండి లక్షల కు లక్షలు వసూలు చేస్తున్నార న్నారు. ప్రాణ భయం పేరుతో బ్లాక్ మెయిల్ చేస్తూ ప్రజా దోపిడీకి పాల్పడుతున్నటు వంటి ఇటువంటి ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలపై చర్యలు తీసుకుంటూ ప్రజా రక్షణ కల్పించాల్సిన అవసరం ఈ ప్రభుత్వాలకు ఉందని ఆయన ఉద్ఘటించారు. ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ప్రజలకు తెలియజే సేందుకు ఫిబ్రవరి 14వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్య మాలను నిర్వహిస్తు న్నమన్నారు. అప్ప టికి కూడా ప్రభుత్వ చర్యలలో మార్పు లేకపోతే అన్ని వామ పక్ష పార్టీలను,ప్రజా సంఘాల ను కలుపుకొని దశలవారీగా పెద్ద ఎత్తున ఉద్య మాలు చేస్తామని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు వీరభ ద్ర స్వామి, ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మహేష్, ఏఐటీయూసీ మండల్ నాయ కులు ఈశ్వరయ్య, ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు దాసరి శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ నాయక్ పాల్గొన్నారు.

# పిఆర్సీ సాధనకై పోరు తీవ్రతరం

- ఈనెల 17న ఛలో విజయవాడ జయప్రదం చేయండి.
-రణభేరిలో యుటిఎఫ్ నేతలు బి.లక్ష్మీరాజా, మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) :** 12వ పిఆర్సీ అమలు, పెండింగ్ డిఏ ల విడుదల, ఆర్థిక బకాయిల సాధన కోసం పోరు తీవ్రతరం చేస్తామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు హెచ్చరించారు. రణభేరి 2.0 కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 17వ తేదీ యుటిఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన జీపు జాత శుక్రవారం మధ్యాహ్నం కడప జయనగర్ కాలనీలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 18 మాసాలు పూర్తవుతున్నా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. ఎన్నికలకు ముందు కూటమి పెద్దలు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదన్నారు. 12వ పిఆర్సీ గడువు ముగిసి మూడేళ్లవుతున్నా , పిఆర్సీ అమలుకు ప్రయ త్నించకపోవడం ఉద్యోగుల పట్ల ప్రభుత్వ వైఖరిని తేటతెల్లం చేస్తున్నదన్నారు. వైసీపీ హయాంలో నియమించిన పిఆర్సీ చైర్మన్ డాక్టర్. మన్మోహన్ సింగ్ తన బాధ్యతలకు రాజీనామా చేసినప్పటికీ నూతన చైర్మన్ ను నియమించకపోవడం తగదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను అమలు చేయడంతో పాటు, ఆర్థిక బకాయిలన్నిటినీ ఆరు మాసాలలోగా చెల్లిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఆ వైపుగా కనీసం ఆలోచించకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఉద్యోగులకు ఎనిమిది వేల కోట్ల రూపాయల బకాయిలను మాత్రమే చెల్లించి, ఆర్భాటంగా ప్రకటనలు చేస్తున్న కూటమి ప్రభుత్వం ఇంకా 35 వేల కోట్ల రూపాయల బకాయిల్ని చెల్లించే విషయాన్ని విస్మరించిందన్నారు. ఆర్థిక బకాయిల చెల్లింపులపై రోడ్డు మ్యాప్ ప్రకటించి నిర్ణీత గడువులోగా అన్ని రకాల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. డి.ఏ లను ఎప్పటికప్పుడు చెల్లిస్తామని ఇచ్చిన హామీ మేరకు నాలుగు డిఏలు చెల్లించాల్సి ఉండగా, ఒక్క డిఏ మాత్రమే చెల్లించి చేతులు దులుపుకోవడం తగదన్నారు. ఒక్క డిఏ చెల్లింపు కోసం సైతం ముఖ్యమంత్రి స్థాయిలో సంఘాలు చర్చించాల్సి రావడం దారుణమన్నారు. సరెండర్ లీవ్ బకాయిలను నాలుగేళ్లుగా చెల్లించడం లేదన్నారు. జీతం మాత్రం ఒకటవ తేదీ చెల్లిస్తే చాలన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే విషయంలో ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ఆర్భాటంగా ప్రకటించుకుంటున్న పాలకులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో మాత్రం ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని బీద అరుపులు అరుస్తున్నారని విమర్శించారు. తక్షణం నూతన పిఆర్సీ ని ఏర్పాటుచేసి, పిఆర్సీ అమలయ్యే వరకు 29 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 17వ తేదీ చేపట్టబోయే ఛలో విజయవాడ కార్యక్రమానికి ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు రాజశేఖర్ రాహుల్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహమ్మద్, డి.సుబ్బారావు, ఎ.డి.దేవ దత్తం, కె.సుధాకర్, పి.వెంకటసుబ్బయ్య, కడప నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హిఫాజితుల్లా, కరీముల్లా, ట్రెజరర్ మేరీ ప్రసన్న, కడప మండల ప్రధానకార్యదర్శిచెన్నయ్య,శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.


# ఆలూరు లో టీడీపీ గెలుపే లక్ష్యంగా టిడిపి కార్యకర్తలు పనిచేయాలి

### కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి బాటలో ఆలూరు

### పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు

### హోళగుంద లో టిడిపి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

### కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి...



**హోళగుంద, ఫిబ్రవరి 13, ప్రజా జ్యోతి న్యూస్ –** ఆలూరు నియోజకవర్గం లో 2029 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా ప్రతి టిడిపి నాయకుడు కార్యకర్త పనిచేయాలని,క్షేత్రస్థాయిలో టిడిపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆలూరు టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర తెదేపా ఆర్గనైజేషన్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ లు అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక ఎల్ఎల్సీ అతిథి గృహంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ... గత 30 సంవత్సరాలుగా ఆలూరు నియోజకవర్గం లో టిడిపి జెండా ఎగురలేదని, అయినా నాటి నుండి నేటి వరకు పార్టీ క్యాడర్లో చైతన్యం తగ్గలేదని అన్నారు. అయితే కొంతమంది స్వార్థపరుల వల్ల ఇప్పటిదాకా పార్టీ గెలవకపోవడం జరిగిందని అయితే ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకుల్లో మాత్రం పార్టీ పట్ల ప్రేమ గాని అభిమానం గాని తగ్గలేదన్నారు. ఇందుకు నిదర్శనంగా జిల్లాలోనే టిడిపి సభ్యత్వం లో 70 వేల సభ్యత్వ నమోదు కార్డులు కలిగిన నియోజకవర్గం కేవలం ఆలూరు మాత్రమేనని అన్నారు. అలాగే సుపరిపాలనలో తొలి అడుగు, సూపర్ సిక్స్ పథకాల అమలు, మరియు ఇతర పథకాల ప్రచారంలో కూడా ఆలూరు ముందంజలో ఉందన్నారు. అంతేకాకుండా కొంతమంది గత నాయకులు పార్టీ కార్యకర్తలకు గుర్తింపునివ్వకపోవడం, మరియు వారికి పార్టీలో ఎలాంటి స్థానం కల్పించకపోవడంతో కార్యకర్తలు ఎటు వెళ్ళాలో తెలియక తటస్థంగా మారిపోయా రన్నారు. అయితే ప్రస్తుతం కార్యకర్తలు అలాంటి ఆవేదన పడటం అనవసరమని, పార్టీ కార్యకర్తల్లో కొంతమంది "ఈగో " వల్ల దూరమైన అలాంటి వారిని సైతం తాము దగ్గరకు చేర్చుకుంటామని అది తమకు మరియు తమ కుటుంబానికి సంబంధించిన విషయమని దీనిపై ప్రత్యర్థులు రాద్ధాంతం చేయవలసిన అవసరం లేదన్నారు. గతంలోనే ఇన్చార్జి మామగారైన వైకుంఠం శ్రీరాములు గారు నియోజకవర్గంలోనే 16, ఓట్ల మద్దతుతో సమితి సభ్యులుగా నిలిచారని, అప్పటినుండి ఇప్పటిదాకా తమకు కార్యకర్తల మద్దతు అలాగే ఉందనీ, అదే మద్దతుతో తాము నియోజకవర్గంలో 70 వేల సభ్యత్వ నమోదు చేసి జిల్లాలోనే ఆలూరు నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలిచామన్న విషయాన్ని గుర్తు చేశారు. అంతేకాకుండా కేవలం తాము ఇన్చార్జిగా వచ్చిన నాలుగు నెలల్లోనే ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలలో సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధిదారులకు చాలామందికి 60 లక్షల వరకు చెక్కులను పంపిణీ చేశామన్నారు. అలాగే హోళగుంద మండలంలో హెబ్బగుంద-హోన్నూరు క్యాంపు,హెబ్బగుంద–ఎల్లార్తి, పెద్దహ్యాట, రహదారులకు కోట్ల రూపాయలతో నిధులు తీసుకువచ్చి రహదారులను చేపట్టామన్నారు. అలాగే ఎన్నో ఏళ్లుగా ఉన్న హెబ్బగుంద– ధనాపురం ప్రధాన రహదారుల నిర్మాణం కు మరో వారంలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తామన్నారు. గ్రామంలోని వాల్మీకి సర్కిల్ నుండి సినిమా రోడ్డు వరకు సిసి రోడ్డు చేయటంతో పాటు గ్రామీణ ప్రాంతాలలో సిసి రోడ్లు డ్రైనేజీలతోపాటు పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. రాబోయే ఎన్నికలలో కచ్చితంగా పార్టీ కార్యకర్తలు ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ ఉప ముఖ్యమంత్రి పవన్ బిజెపి సారథ్యంలో కూటమి ప్రభుత్వం విజయానికి ప్రతి ఒక్కరూ తమవంతుగా కృషి చేయాలని సూచించారు. కార్యకర్తలకు ఎలాంటి అవసరం ఉన్న తమకు తెలపాలని అన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ తిప్పయ్య, పార్లమెంటు ఆర్గనైజేషన్ సెక్రటరీ అబ్దుల్ సుభాన్,సింగల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఈ బిజీ గోవింద్ గౌడ్, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ నెరనికి మల్లికార్జున,కో కన్వీనర్ జాకీర్, మాజీ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి,సీనియర్ నాయకులు సిహెచ్ శేషగిరి,దుర్గయ్య, యువ నాయకుడు రాజేంద్ర, వీరన్న గౌడ్,పార్టీ వివిధ అనుబంధ సంస్థల సభ్యులు బకాడి వీరేష్,ముల్లా మోయిన్, హుస్సేన్ పీరా,అయ్యప్ప,మిక్కిలినేని శ్రీనివాసులు, తోక వెంకటేష్, ఖాదర్, వీరేంద్ర,తాహెర్,ఐ టి డి పి హనుమంతు,వలి బాషా,నాగేంద్ర,పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు దుస్తులు పంపిణీ



**హోళగుంద, ఫిబ్రవరి 13,ప్రజా జ్యోతి న్యూస్ –** ఎల్ఎల్సి డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్ 52వ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు దుర్గాప్రసాద్ పేదలకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన 10 మందికి నిరుపేద వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ, రైతులకు సాగునీరు తదితర విషయాలపై పోరాడుతుండడంతో మిక్కిలినేని వెంకట శివప్రసాద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. సేవా భావం కలిగిన వ్యక్తి మిక్కిలినేని వెంకట శివప్రసాద్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుభాన్, రైతు సంఘం నాయకులు కృష్ణయ్య, తోక వెంకటేష్, స గురించి సంఘము ఉపాధ్యక్షుడు జొండే రామచంద్ర,కన్నారావు,రవికాంత్, రైతు సంఘం నాయకుడు ఎల్లప్ప,వలి బాషా,ఈరణ్ణ,దేశ పోరాటం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి పట్టణంలో ఏపీ ఎస్సీ మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్ పర్యటన





**గుత్తి ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి న్యూస్ :** అనంతపురం జిల్లా గుత్తి పట్టణం గుత్తి మున్సిపాలిటీలో ఏపీ ఎస్సీ మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్ విస్తృత తనిఖీలు చేశారు మొదట రజాపురం బాలికలగురుకుల పాఠశాలలో సందర్శించి అక్కడ విద్యార్థు లకు అన్ని సౌకర్యాలు మరియు భోజనాలు సరిగా అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు తర్వాత గుత్తి మున్సిపాలిటీలో గల ఎస్సీ కార్పొరేషన్ భూములు సందర్శించారు కోళ్ల ఫారం కర్నూల్ రోడ్డు లో గల ఎస్సీ కార్పొరేషన్ భూములను సందర్శించి అక్కడ ఎంత మంది లబ్ధిదారులు ఉంటున్నారు అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఎన్టీఆర్ సర్కిల్లో గల అంబేద్కర్ కు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ అంబేద్కర్ అనే నినాదాలు పలికారు తర్వాత అనంతపురం రోడ్ లో గల బండలు పాలిష్ ఎస్సీ కార్పొరేషన్ భూములు పరిశీలించారు ఎస్సీ కార్పొరేషన్ భూములు కాపాడుకోవడానికి చట్టపరంగా అన్ని చర్యలు తీసుకొని కబ్జాదారులు కాపాడుకోవడానికి ఎప్పుడు నేను ముందు ఉంటానని తెలియజేశారు ఏపీ ఎస్సీ మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్ మరియు అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కొంకిరి కమలమ్మ, గడ్డం ముత్యాలు, జి సి నాగప్ప బండల రామాంజనేయులు కోళ్ల రమేష్ మిద్దె ఓబులేసు, పాటిల్ సురేష్, బోయ గడ్డ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు

## సేవా పథంలో వినయ్ కుమార్..

# శివయ్య సన్నిధిలో 'స్వచ్ఛ' సంకల్పం!

### శివరాత్రి వేళ ముస్తాబవుతున్న నెల్లిపాక పుష్కర ఘాట్ శివాలయం

### ముదిగొండ వినయ్ కుమార్ స్వచ్ఛందంగా శ్రమదానం




**ఎటపాక, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** భక్తి అనేది కేవలం పూజలు, ప్రార్థనలకే పరిమితం కాదని, దైవం కొలువై ఉన్న ఆలయాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం కూడా భక్తిలో భాగమేనని పోలవరం జిల్లా ఎటపాక మండలంలోని నెల్లిపాక యువత చాటిచెప్పింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నెల్లిపాక గోదావరి తీరాన ఉన్న పుష్కర ఘాట్ శివాలయంలో ముదిగొండ వినయ్ కుమార్ గ్రామస్తులతో కలిసి విస్తృత స్థాయిలో శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టాడు.

**మారిపోయిన ఆలయ ముఖచిత్రం :** గత కొద్దిరోజులుగా ఆలయ ఆవరణలో పేరుకుపోయిన చెత్తాచెదారం, పెరిగిన పిచ్చి మొక్కలు భక్తులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఈ పరిస్థితిని గమనించిన వినయ్ కుమార్, సామాజిక బాధ్యతగా ఆలయ పరిసరాల శుభ్రతకు నడుంబిగించారు. ఆయన పిలుపుతో గ్రామానికి చెందిన యువకులు, భక్తులు ఒక్కటై శ్రమదానం నిర్వహించారు. ఆలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచి, భక్తులు ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకునేలా ముస్తాబు చేశారు.

**అందరినీ కలుపుకుని ఆదర్శంగా :** ఈ కార్యక్రమంలో పురుషులతో పాటు మహిళలు కూడా ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. గుడిమల్ల రాము, షేక్ ఆశాబి, షేక్ హసీనా, షేక్ సబీనా, గంటసాల సంగీత, యాటకాని రామకృష్ణ, కాకర్ల మాల శ్రీ తదితరులు శ్రమదానంలో పాల్గొని తమ వంతు సేవను అందించారు. గ్రామస్థులు కలిసి పనిచేయడంతో ఆలయ పరిసరాలు అద్దంలా మెరిసిపోయాయి.

**' వినయ్ కుమార్ సేవలకు ప్రశంసలు' :**పెద్ద పండుగ వేళ ప్రభుత్వ యంత్రాంగంపై మాత్రమే ఆధారపడకుండా, స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఆలయాన్ని శుభ్రపరిచిన వినయ్ కుమార్ ను స్థానిక గ్రామ పెద్దలు, భక్తులు ప్రత్యేకంగా అభినందించారు. భక్తి, సామాజిక బాధ్యత కలగలిపిన ఈ కార్యక్రమం అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు.మహాశివరాత్రి సందర్భంగా నెల్లిపాక పుష్కర ఘాట్ శివాలయం భక్తులతో కళకళలాడనుండగా, యువత చేపట్టిన ఈ సేవా కార్యక్రమం గ్రామంలో స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

# బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా జి.కృష్ణమూర్తి నియమకం




**గుంతకల్లు ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు జి.కృష్ణమూర్తి భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఎస్సీ మోర్చా అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులుగా నియమిస్తూ జి.కృష్ణమూర్తికి అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులు కొనకండ్ల రాజేష్ మరియు బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా నూతన అధ్యక్షులు మలోబుల శివ నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సంద ర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ బుధవారం అనంతపురం జిల్లాలోని భారతీయ జనతా పార్టీ (బిజెపి) కార్యాలయంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కమిటీ జిల్లా పదాధికారుల సమావేశం నిర్వహించడం జరిగిందని,ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైనటువంటి కమిటీ సభ్యు లందరికీ బిజెపి అనంతపురం జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మరియు బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా నూతన అధ్యక్షులు మలోబు ల శివ నూ తన కమిటీలో నాకు బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా నియామక పత్రం అంద జేయడం జరిగింద ని, నన్ను గుర్తించి నా యొక్క ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయ కత్వానికి మరియు బిజెపి కుటుంబ సభ్యులందరి కీ నా యొక్క కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ పార్టీని విస్తరింప చేయడంలో నా వంతు కృషి చేస్తానని,ఎస్సీల సమస్యలపై అధిష్టానానికి తెలియజేస్తూ వారి సంక్షేమం మరియు అభివృద్ధి కి పాటుపడతానన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి




**ప్రజా జ్యోతి– ఫిబ్రవరి 13 :** బ్రహ్మంగారి మఠం మండలం గంగిరెడ్డిపల్లి సమీపంలో విషాదం చోటుచేసుకుంది. ట్రాక్టర్ పై ప్రయాణిస్తున్న వ్యక్తి అకస్మాత్తుగా కిందపడడంతో ట్రాక్టర్ టైర్ తలపై నుంచి వెళ్లింది. దీంతో తల తీవ్రంగా నుజ్జు నుజ్జు అయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు నరసన్నపల్లి గ్రామానికి చెందిన కొనిరెడ్డి ప్రతాప్ రెడ్డి వయస్సు 19 అని స్థానికులు తెలిపారు. ఘటన విషయం తెలిసిన వెంటనే గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కు తరలించారు.

# ప్రాథమిక వైద్య కేంద్రాలకు ఎస్బిఐ చేయూత

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన పరికరాలను అందించిన ఎస్బిఐ




**హెబ్బగుంద, ఫిబ్రవరి 13, :** మండల కేంద్రం హోళగుంద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తో పాటు,మండల పరిధిలోని గజ్జహల్లి ప్రాథమిక వైద్య కేంద్రానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రాథమిక వైద్య కేంద్రాలకు కావాల్సిన పరికరాలను విరాళంగా అందించినట్లు హెబ్బగుంద స్టేట్ బ్యాంక్ శాఖ మేనేజర్ మహేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రాథమిక వైద్య కేంద్రాలలో ఆయన పర్యటించి వైద్యాధికారుల ఆధ్వర్యంలో పరికరాలను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమరావతి సర్కిల్ పాన్ ఇండియా సి,ఎస్,ఆర్ కార్యక్రమం లో భాగంగా అవేర్ సంస్థతో కలిసి మౌళిక సదుపాయాలు, వసతులు,వైద్య పరికరాలను అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఎస్బిఐ, అవేర్ సంస్థ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రెండు ప్రాథమిక వైద్య కేంద్రాలకు దాదాపు రు.3.94 లక్షల రూపాయల పరికరాలను విరాళంగా అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు న్యూటన్,బిందు మాధవి, వైద్య సిబ్బంది, అవేర్ సంస్థ సభ్యులు, ఎస్బిఐ సిబ్బంది చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ కోర్టులో ప్రశాంతంగా జరిగిన న్యాయవాదుల సంఘం ఎన్నికలు..




**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ కోర్టులో రాష్ట్ర న్యాయవాదుల సంఘం ఎన్నికలు శుక్రవారం ప్రశాంత వాతావరణంలో జరిగాయి. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శివ రామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ 163 మంది న్యాయ వాదులు ఉండగా 149 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించడం జరిగిందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శివరాంరెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టులలో ఇదేవిధంగా ఎన్నికలు నేడు నిర్వహించడం జరిగిందని ప్రాధాన్యత క్రమంలో ప్రాధాన్యత క్రమంలో 23 మందిని ఎన్నుకోవడం జరుగుతుందని ఆయన వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టుల నుండి బ్యాలెట్ బాక్సులు డిటిడిసి కొరియర్ ద్వారా తరలించి వారం రోజుల అనంతరం కౌంటింగ్ చేసి ఫలితాలను ప్రకటించడం జరుగుతుందని ఆయన వివరించారు. సీనియర్ న్యాయవాది బివి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 40 వేల మందికి పైగా న్యాయవాదులు నేడు తమ ఓటు హక్కును వినియోగించడం జరిగిందని వివరించారు. మీడియా సమావేశంలో ఎన్నికల పోలింగ్ అధికారి శివరాంరెడ్డి, షాహినా బేగం, సుబ్బయ్య, బాల గురు రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, గణేష్, బాబా ఫక్రుద్దీన్, సుదర్శన్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుండలేశ్వరంలో పర్యటించిన ఎస్పీ



**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం జిల్లా ఎస్పీ రాహుల్ మీనా శుక్రవారం మండల పరిధిలోని కుండలేశ్వరంలో పర్యటించారు. వృద్ధ గౌతమి నది తీరాన ఉన్న స్నాన ఘట్టాన్ని పరిశీలించారు. గజ ఈతగాలను అందుబాటులో ఉంచాలని, భక్తులు నదిలో లోతుకు వెళ్లకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. అంతకుముందు కుండరేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట అమలాపురం డిఎస్పి టి ఎస్ ఆర్ కే ప్రసాద్, ముమ్మిడివరం సిఐ మోహన్ కుమార్, ఎస్పై అవినాష్, త్సవటపల్లి నాగు,గోకర కొండ సత్యనారాయణ మూర్తి, పి ఎస్ ఎన్ రాజు, మోటేపల్లి శ్రీనివాస్, శివ, తో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శింగనమల meo1,meo,2 లకు సలకం చెరువు విద్యార్థుల తల్లి తండ్రులు కృతజ్ఞతలు తెలిపారు




**ఫిబ్రవరి 12 శింగనమల ప్రజజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జీ శ్రీనివాస్ నాయుడు:** సింగనమల మండలంలోని సలకం చెరువు గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ స్కూలుకు చెందిన పదవ తరగతి విద్యార్థి విద్యార్థినుల ఇండ్లను ఎంఈఓ. 1.నరసింహారాజు ఎంఈఓ.2.శివప్రసాద్, పాఠశాల ఇంచార్జ్ అబ్దుల్ షూకుర్ ఈరోజు సందర్శించారు వారి పిల్లల చదువుల గురించి వారి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు పాఠశాల విద్యార్థిని హరిప్రియ వారి తండ్రి సుబ్రహ్మణ్యం తల్లి అరుణకుమారి ఇంటి వద్ద రోజు బాగా చదువుతుందా అని వారిని అడిగి తెలుసుకున్నారు అంతే కాకుండా పరీక్షలో ఎన్ని మార్కులు సాధిస్తావ్ అని హరిప్రియను ప్రశ్నించారు 560 అని చెప్పడంతో విద్యార్థినీకి మార్కులు పెంచుకోవడానికి సలహాలు సూచనలు తెలియజేశారు మరియు గ్రామంలోని పూజిత,లోక్నాథ్, వంశి,పవన్ కుమార్, మరికొందరి విద్యార్థుల, విద్యార్థి నీల ఇండ్లను సందర్శించి ఈ పరీక్షా సమయంలో పిల్లలకు సెల్ఫోన్ టీవీ సీరియల్స్ చూడకుండా చేయాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు మరియు ఈ పరీక్షా సమయాలలో పిల్లలు ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని తెలియజేశారు.

## వైద్య ఖర్చులకు రూ.10 వేలు వసుధ ఫౌండేషన్ ఆర్థిక సాయం.




**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఫిబ్రవరి 13.:** అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స పొందుతున్న ఒక మహిళకు వసుధ పౌండేషన్ రూ.10 వేలు ఆర్థిక సాయం అందచేసింది. పాలకొల్లు మండలం ఆగర్రు గ్రామానికి చెందిన పెనుమత్స భారతి (65) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తున్నారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో వైద్య ఖర్చులకు ఇబ్బందులు పడుతున్నారు. వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు కు ఈ సమాచారం తెలియడంతో తమ ఫౌండేషన్ ద్వారా భారతికి వైద్యఖర్చుల నిమిత్తం రూ. 10వేల ఆర్థికసాయం మంజూరు చేశారు. సంబంధిత చెక్కును శుక్రవారం వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు భారతి కుమారుడు మూర్తి రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా భారతి, వారి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## పార్టీకి కష్టపడ్డాం.. పదవుల్లో కనుకరించండి



### పల్లా శ్రీనివాసరావు ను కలిసిన జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి శిరిశాల రాంబాబు

**గుంతకల్లు ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావడానికి చాలా కష్టపడ్డాం...2019 నుంచి అప్పటి వైసిపి ప్రభుత్వం పెట్టి న అక్రమ కేసులకు బెదరకుం డా పార్టీకి పని చేసాం...తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్లక్ష్యానికి గురవుతున్నామని మంగళగి రిలోని కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్ ను కలిసి గోడు వెళ్ళబోసుకున్న జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి శిరిశాల రాంబాబు.ఈ సందర్భంగా శిరిశాల రాంబాబు మాట్లాడుతూ... నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ లో ఏమైనా సమస్యలు ఉంటే కేంద్ర కార్యా లయంకు వచ్చి విన్నవించు కోవాలని మంత్రి నారా లోకేష్ సూచన మేరకు ఇక్కడకు రావడం జరిగిందని అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తనకు న్యాయం చేస్తారని శిరిశాల రాంబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అమ్మ ఆశీస్సులతో అక్షర సేవ

### - పాఠశాల అభివృద్ధికై నెల జీతం విరాళం.
### తన వంతు సాయంగా 40,000/- ఆర్థిక సాయం అందించిన ఏఆర్ కానిస్టేబుల్ మారుతీ ప్రసాద్.




**కళ్యాణదుర్గం : ఫిబ్రవరి 13,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** శెట్టూరు మండల పరిధిలోని మాకొడికి గ్రామ పాఠశాల అభివృద్ధికై పుట్టి పెరిగిన ఊరిపై మమకారాన్ని, చదువు నేర్పిన బడిపై కృతజ్ఞతను చాటుకున్నారు.మాకొడికి గ్రామానికి చెందిన ఎం.మారుతి ప్రసాద్ ప్రస్తుతం అనంతపురం ఎస్పీ ఆఫీసులో ఏఆర్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న ఆయన,తన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం తన ఒక నెల జీతం రూ40,000/- విరాళంగా అందజేస్తానని ప్రకటించి అందరికీ ఆదర్శంగా నిలిచారు.మాతృమూర్తి స్ఫూర్తితో ముందడుగుమారుతి ప్రసాద్ గారి మాతృమూర్తి రత్నమ్మ గారు గతంలో మాకొడికి గ్రామ సర్పంచ్గా సేవాలందించారు.అమ్మ ఆశీస్సులతో ఆమె నేర్పిన సేవా గుణమే నన్ను ఉన్నత చదువులు చదివించి,ఈ రోజు పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించేలా చేశాయని మారుతి ప్రసాద్ గారు ఈ సందర్భంగా భావోద్వేగంతో గుర్తు చేసుకున్నారు.తన తల్లి సర్పంచ్గా గ్రామానికి చేసిన సేవలను కొనసాగిస్తూ,ఇప్పుడు తాను కూడా గ్రామ అభివృద్ధిలో భాగస్వామి కావడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.మాజీ సర్పంచ్ రత్నమ్మ గారి ఆశయాలను గుర్తు చేసుకుంటూ,తల్లి లక్ష్యం పట్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పన ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు నా వంతు చిన్న సహాయం చేయాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నానని.మా అమ్మగారు సర్పంచ్గా ఉన్నప్పుడు గ్రామంపై చూపిన ప్రేమే నన్ను ఈ రోజు ఈ స్థాయికి చేర్చిందని.ఎం.మారుతి ప్రసాద్,ఏఆర్ కానిస్టేబుల్ గ్రామ అభివృద్ధికి,ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం ఒక ప్రభుత్వ ఉద్యోగి తన జీతాన్ని వెచ్చించడం పట్ల మాకొడికి గ్రామస్తులు మరియు విద్యాశాఖ అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

## పాలకొల్లు ప్రభుత్వ కళాశాల విద్యార్థినులకు ఏరియల్ డ్రోన్ పైలట్ శిక్షణ.



**పాలకొల్లు.ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.ఫిబ్రవరి 13.** పాలకొల్లు లోని అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళా శాల నందు విద్యార్థుల్లో ఉపాధి నైపుణ్యాలు మరియు స్వయ ం ఉపాధి అవకాశాలను పెంపొందించడమే లక్ష్యంగా విద్యార్థి నులకు నిర్వహించిన అయిదు రోజుల ఏరియల్ డ్రోన్ పైలట్ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా జరిగింది.. ఈ శిక్షణ కార్యక్రమం ఎస్.కె.పి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), గుంతకల్లు వారి ఆర్థిక సహకారంతో, పీఎం--ఉషా జి.ఐ.ఈ.ఐ స్కీంలో భాగంగా, ఏరీస్ ఆగ్రో లిమిటెడ్, ముంబై సహకారంతో, కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లు, మహిళా సాధికారతా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడింది.శిక్షణ ముగింపు సందర్భంగా శుక్రవారం ఉదయం డ్రోన్ శిక్షణ పొందిన విద్యార్థినులకు వైవా వోస్, వ్రాత పరీక్షలు నిర్వహి ంచారు. డ్రోన్ భాగాలు, ఫ్లైట్ కంట్రోల్స్, జీపీఎస్ నావిగేషన్, ఫ్లైట్ ప్లానింగ్, భద్రతా నియమాలు, బ్యాటరీ మేనేజ్మెంట్, వ్యవసాయ స్ప్రేయింగ్ తదితర అంశాలపై వారి అవగాహ నను పరీక్షించారు. విద్యార్థినులు విశ్వాసంతో పరీక్షలను పూర్తి చేసి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అనంతరం కళాశాల సెమినార్ హాల్లో జరిగిన శిక్షణ ముగింపు కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ టి. రాజరాజేశ్వరి అధ్యక్షత వహించి మాట్లాడుతూ, డ్రోన్ టెక్నాలజీ వంటి ఆధునిక నైపుణ్యాలను బాలికలు నేర్చుకోవడం గర్వకారణమని, భవిష్యత్లో వ్యవసాయం, సర్వే, ఫోటో గ్రఫీ, విపత్తు నిర్వహణ వంటి రంగాలలో విస్తృత అవకాశా లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ శిక్షణ విద్యార్థినుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించి స్టార్ట్-అప్ అవకాశాలకు దారి చూపుతుందని తెలిపారు. ఈ సందర్భం గా కళాశాల ఉన్నత విద్యాశాఖ కమిషనర్ డాక్టర్ నారాయణ భరత గుప్తా,గుం తకల్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మయ్యలకు కళాశాల తరపున, విద్యార్థినుల తరపున ప్రిన్సిపాల్ టి రాజరాజేశ్వరి ధన్యవాదాలు తెలిపారు.ఇదే కార్యక్రమంలో ఏరీస్ ఆగ్రో లిమిటెడ్, ముంబై, కళాశాల రసాయన శాస్త్ర విభాగం, మహిళా సాధికారతా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడిన భూసార పరీక్షలపై రెండు రోజుల ల్యాబ్ శిక్షణ పొందిన విద్యార్థులకు శుక్రవారం పరీక్షలు నిర్వహించారు. ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందచేసారు. ఈ శిక్షణ ద్వారా వ్యవసాయ రంగంలో శాస్త్రీయ పద్ధతులను అవలంబించే సామర్థ్యం పెంపొందుతుందని నిపుణులు తెలిపారు.వైస్ ప్రిన్సిపల్ టి. కృష్ణ మాట్లాడుతూ, పీఎం--ఉషా పథకం ద్వారా ఇలాంటి నైపుణ్యాధారిత కోర్సులు నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కొత్త అవకాశాలు అందుతున్నాయని తెలిపారు. తెలుగు విభాగాధిపతి డా. బి. వెంకట స్వామి విద్యార్థులు నేర్చుకున్న సాంకేతిక నైపుణ్యాలను సమాజ సేవలో ఉపయోగించాలని సూచించారు. డ్రోన్ ట్రైనర్ పి. దుర్గా ప్రసాద్ విద్యార్థుల ప్రతిభను అభినందించి, వారు భవిష్యత్లో సర్టిఫైడ్ డ్రోన్ పైలట్లుగా ఎదగాలని ఆకాంక్షించారు.శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థినులకు సర్టిఫికెట్లు అందచేశారు. విద్యార్థినులు తమ అనుభవాలను పంచుకుంటూ కళాశాల యాజమాన్యానికి, శిక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ సిబ్బంది అశోక్ బాబు, వినయ్, ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ కె భద్రాచలం, ఎకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి యామిని,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. ఎం. రామకృష్ణ, డా. వి.డి.వి. విజయలక్ష్మి, మహిళా సాధికారతా విభాగం కన్వీనర్ బి కే వి రామలక్ష్మి , రసాయన శాస్త్ర అధ్యాపకులు ఏవంసి సుబ్బరాయన్, ఎమ్ దివ్య,ఎన్ఎస్ఎస్ కమిటీ మెంబర్లు డి మన్మధరావు, పి జోస్న శ్రీ తదితరులు పాల్గొన్నారు..

## యూరియా అధికంగా వాడడం వల్ల కలిగే దుష్ప్రభావాలు విస్తృత ప్రచారం కల్పించే పోస్టర్లను విడుదల చేసిన మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి




**దువ్వూరు, ఫిబ్రవరి 13 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు వ్యవసాయ అధికారి కార్యా లయం వద్ద యూరియా అధికంగా వాడ డం వల్ల కలిగే దుష్ప్రభావాలు విస్తృత ప్రచారం కల్పించే పోస్టర్లను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రబీ సీజన్లో సాగు చేసిన ముఖ్యమైన పంటలు వరి మొక్కజొన్న జొన్న మినుము సజ్జ నువ్వులు పంటలకు అధికంగా యూరియా వాడుతున్నారు.దానివల్ల కలిగే దుష్ప్రభావాలు ఏమిటంటే పంటకు యూరియా వాడిన వెంటనే పైరు పచ్చగా మరియు వేపుగా పెరుగుతుందని,రైతులలో అపోహ ఉన్నది కానీ పైరు పచ్చగా కనబడుతుంది.కానీ దానివల్ల తెగుళ్లు పురుగులు అధికంగా వ్యాపించి,నాణ్యత దిగుబడి తగ్గిపోతుంది. పంట నిలువ సామర్థ్యం తగ్గిపోతుంది... నేలపైన కూడా ప్రభావం చూపుతుంది మట్టిలో ఉండే సూక్ష జీవులు చనిపోతాయి భూమి చౌడుగా మారుతుంది పంటకు అందనీయకుండా చేస్తుంది. భూగర్భ జల కాలుష్యం అవుతు ంది దానివలన అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి కావున రైతులందరూ గమనించి భూసార పరీక్ష చేసుకొని మన భూమిలో ఎన్ని పోషకాలు ఉన్నాయో ఏ పంట వేస్తున్నామో దానికి ఎంత మేరకు పోషకాల అవసరము తెలుసుకొని యూరియా మరియు ఇతర ఎరువులు వాడవలనని అలా సాగు చేస్తే పెట్టుబడి ఖర్చు కూడా తగ్గుతుంది.కావున రైతులందరూ గమనించి సాగు చేసుకోవాలని సూచించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి రామకృష్ణ,వ్యవసాయ విస్తరణ అధికారి చరణ్ మరియు రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ సోషల్ మీడియా అధ్యక్షులుగా గొంతిరెడ్డి సతీష్

### --ఇంచార్జి ముద్రగడ గిరిబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సతీష్
### --శుభాకాంక్షలు తెలిపిన బదిరెడ్డి గోవింద్





పత్రికా ప్రకటన
అధ్యక్షులు శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల
KAKINADA DISTRICT
DISTRICT AFFILIATED WING COMMITTEES

| Designation | Name |
|---|---|
| Artisan Cell President | Irusumalla Vishnu |
| Vanijya Vibhagam Vice-President | Kedarasetti Nageswara Rao |
| Vanijya Vibhagam General Secretary | Kukkadapu Krishna Rao |
| CONSTITUENCY AFFILIATED WING PRESIDENTS | |
| ...peta Constituency Christian Minority ...esident | Gudala Santhi Prasad |
| ...adu Constituency Social Media Wing ...nt | Gonthireddy Satish |

**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ సోషల్ మీడియా వింగ్ అధ్యక్షు లుగా ఎన్నిక చేసినందుకు ఇంచా ర్జ్ ముద్రగడగిరి బాబును గొంతిరె డ్డి సతీష్ మర్యాదపూర్వకంగా కలి సారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్తిపాడు నియో జకవర్గ వైసిపి ఇంచార్జి ముద్రగడ గిరిబాబు సూచనలతో ప్రత్తిపాడు నియోజకవర్గ సోషల్ మీడియా వింగ్ అధ్యక్షులుగా ఎంపిక చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నాపై నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ,పార్టీ బలోపేతానికి నాయకులు సహకారంతో కృషి చేస్తానని అన్నారు.నాకు ఈ అవకాశం కల్పించిన గురువర్యులు ముద్రగడ పద్మనాభంకు,ఇంచార్జి ముద్రగడ గిరిబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఈ సందర్భంగా గొంతిరెడ్డి సతీష్ మీడియాకి తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర వైసీపీ యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి గోవింద్,యువ నాయకులు సిరిపురపు రాజేష్,లోగీసు శేఖర్,దత్తి రాజా,భీశెట్టి రాజా,బంటుమిల్లి శ్రవణ్,సూతి ప్రసన్న,భీశెట్టి స్వామి,బుద్ద గణేష్,గాది చిన్నా తదితరులు సతీష్ కి శుభాకాంక్షలు తెలియచేశారు.

## ఆచంటలో అత్యంత వైభవోపేతంగా ప్రారంభమైన శివరాత్రి ఉత్సవాలు

### స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఆలయ కమిటీ చైర్మన్ గజేశ్వరరావు
### తెల్లవారుజాము నాలుగు గంటలకు కళ్యాణం
### ఐదు రోజులపాటు భక్తులకు అన్న సమారాధన



**ఆచంట ( ప్రజా జ్యోతి ), ఫిబ్రవరి-13:** ఆచంటలో శివరాత్రి ఉత్సవాలు శుక్రవారం వేడుకగా అత్యంత వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఆలయ పరిసరాల్లో పెద్ద ఎత్తున స్టాల్స్ ఏర్పా టు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన బంధు మిత్రులతో ఆచంటలో సందడి వాతావరణం నెలకొంది. శ్రీ స్వామివారి కల్యాణోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్వామి వాళ్లకు అమ్మవార్లకు ఆలయ మర్యాదలతో కమిటీ చైర్మన్ గజేశ్వరరావు స్వామివార్లకు అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్ఎస్ రంగరాజు, కమిటీ సభ్యులు ఆలయ సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు. తెల్లవారుజాము నాలుగు గంటలకు కళ్యాణం నిర్వహించనున్నారు. శ్రీ రామేశ్వర స్వామి వారి సత్రంలో అన్నదాన సమాజ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఐదు రోజులపాటు అన్నదాన కార్యక్రమం కొనసాగనున్నది.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు యాదవును మర్యాదపూర్వకంగా కలిసిన గుమ్మనూరు వెంకటేష్



**గుంతకల్లు ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు యాదవ్ ను మర్యాదపూర్వ కంగా కలిసిన అనంతపురం జిల్లా టిడిపి పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మనూరు వెంకటేష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు.

# రాజకీయ కక్షతో కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుంది

-జడ శ్రవణ్ కుమార్

-- అంబటి రాంబాబు చేసిన తప్పేంటి?

--ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాస్తున్న కూటమి ప్రభుత్వం

--కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉండాలి

--మాజీ మంత్రి ముద్రగడ నివాసంలో జరిగిన ప్రెస్ మీట్లో జడ శ్రవణ్ కుమార్ వ్యాఖ్యలు




**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా కిర్లంపూడిలో మాజీ మంత్రి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం ను,ప్రత్తిపాడు వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబుని మాజీ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం,జై భీమ్ రావ్ భారత్ పార్టీ అధ్యక్షులు జడ శ్రవణ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,జై భీమ్ రావ్ భారత్ పార్టీ ఉపాధ్యక్షులు దాడిశెట్టి వీరబాబు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జడ శ్రావణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు.రాజకీయాలకు సంబంధం లేని మహిళలు మరియు పిల్లల మీద దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని,ప్రస్తుత కూటమి ప్రభుత్వం తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు .పోలీసుల సమక్షంలోనే ఈ దాడులు జరగడం విచారకర మని ఆయన విమర్శించారు.ముద్రగడ పద్మనాభం లాంటి వ్యక్తులు మా లాంటి వ్యక్తులకు రోల్ మోడల్ గా ఉన్నంత వరకు రాజకీయాలు స్పష్టంగా లో,సూటిగా నడిపించడానికి మేము పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతామని అన్నారు.ముఖ్య మంత్రి,ఉప ముఖ్యమంత్రి,హోం మంత్రి,ఎంటైర్ కూటమి ప్రభుత్వం ప్రజల ప్రాథమిక హక్కులను తుంగలో తొక్కి పబ్లిక్ గా వాళ్ళ పొలిటికల్ అజెండా అమలు చేస్తున్నారన్నారు. అలాంటి సంస్కృతిని ప్రోత్సహిస్తున్న కూటమి ప్రభుత్వానికి 2029లో బుద్ధి చెప్పే రోజు ఖచ్చితంగా ఉంటుందని ఆయన అన్నారు.ఇంట్లో ఉండగా మహిళలు,చిన్న పిల్లల మీద దాడి చేసి చంపే ప్రయత్నం చేస్తే ఆ ఘటనను ఖండించక పోవడంపై ధ్వజమెత్తారు.ఆ రోజు చంద్రబాబు భార్య భువనేశ్వరి మీద అసెంబ్లీలో ఒక మాట అంటే మేము అందరం చంద్రబాబుకు మద్దతుగా రాలేదా అని గుర్తు చేసారు.రాజకీయాలకు సంబంధం లేని మహిళల ఇళ్ల మీద దాడులు చేస్తూ,రాజకీయాలకు సంబంధం లేని వారి ఇళ్లను మారణాయుధాలతో ధ్వంసం చేస్తారా అని కూటమి ప్రభుత్వం మీద మండిపడ్డారు.మాజీ మంత్రులు ఇంటిపై దాడి చేసిన వ్యక్తులను ఏ జైలు లో పెట్టారని జడ శ్రవణ్ కుమార్ ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి,వైసీపీ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి గోవింద్,ఆర్టిఐ జిల్లా అధ్యక్షులు గౌతు స్వామి,సీనియర్ నాయకులు గొల్లపల్లి కాశీ విశ్వనాథ్ ,ప్రత్తిపాడు మండల వైసీపీ అధ్యక్షులు రామిశెట్టి నాని,ఏలేశ్వరం మండల రూరల్ అధ్యక్షులు గొల్లపల్లి సురేష్,నాయకులు సామంతుల సూర్యకుమార్,ప్రత్తిపాడు నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు గుడాల వెంకటరత్నం,మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మ స్తోత్రం కలిగిన స్వయంభు శివలింగం.



**ముత్తుకూరు, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) :** పంటపాలెం గ్రామపంచాయతీ కోళ్ల మిట్ట గ్రామంలో బ్రహ్మ స్తోత్రం కలిగి ఆవిర్భించిన స్వయంభు భవాని సమేత శ్రీ లింగేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 15వ తేదీ మహాశివరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఆహ్వాన పత్రిక ద్వారా పలువురికి ఆహ్వానం పలికినారు. తొలి ఆహ్వాన పత్రికను స్వామి వారికి అర్చకులు రవితేజ శర్మ ద్వారా అందజేశారు. ఈ శివలింగాన్ని దర్శించుకుంటే సకల ఫలితాలు కలుగుతాయని అర్చకులు తెలిపారు. పూజా కార్యక్రమాలతో పాటు కళ్యాణ మహోత్సవం, అన్నదానం, గ్రామోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు

## కొత్తకలాలు - కొత్త గళాలకు ఆహ్వానం.

**ఫిబ్రవరి 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాప్ రిపోర్టర్ :** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా నూతన కవులను, గాయకులను ప్రోత్సహించేందుకు నూతనంగా రచనలు చేస్తున్న వారికి వేదికను కల్పించనున్నట్లు సాహిత్య కళాభారతి కార్యదర్శి జింకా సుబ్రమణ్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిబ్రవరి 21వ తేదీన మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని యువ కవులను, గాయకులను ప్రోత్సహించడంతోపాటు విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కవులు గాయకులు తమ పేర్లను జింకా సుబ్రమణ్యం ఫోన్ నెంబర్ 9704651414 ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని తెలిపారు. స్నేహ సేవ సమితి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డితో కలిసి ఈ కార్యక్రమం చేస్తున్నట్లు వివరించారు.

## జీతాలు పెంపుపై 108 ఉద్యోగులు హర్షం

నెలకు రూ. రెండు వేలు పెంపు

భవ్య కంపెనీకి మంచి పేరు తీసుకొస్తాం ఉద్యోగుల హామీ





**పాలకొల్లు( ప్రజా జ్యోతి ), జనవరి– 13 :** ఏపీ 108 అంబులెన్స్ సర్వీస్ లో ఉద్యోగులుగా పనిచేస్తున్న ఈ.యం.టి, పైలెట్ లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అప్పటికే ఉన్న ఉద్యోగి జీతంకు అదనంగా ఉద్యోగికి నెలకు 2 వేల రూపాయలను పెంచడంతో పాటు, 5సం", 10సం" సర్వీస్ పూర్తి చేసుకొన్న ఉద్యోగులకు ఆటోమేటిక్ స్లాబ్ అప్గ్రేడేషన్ చేయవలెనని నిర్ణయించడం ద్వారా వారికి మరింత ఆర్థిక వెసులుబా టును అందించారు. 108 అంబులెన్స్ ఉద్యోగులకు అందించిన ఆర్థిక పెంపుదలను ఉద్యోగులు ఈ.యం.టి, పైలెట్లు హర్షం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి నెల నుండి స్లాబ్ అప్గ్రేడ్ చేసిన జీతాలు చేతికి అందడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు అందరూ ఆంధ్రప్రదేశ్ 108 సర్వీస్ లో ఏకైక సంఘం ఏపీ 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్, అనుబంధం ఉద్యోగ సంఘంగా నిర్వహించే వాహనం ముందు ప్రదర్శిస్తూ వారికి ధన్యవాదాలు తెలియపరుస్తున్నాము.ఈ సందర్భంగా మేము చేస్తున్న విధినిర్వహణలో మరింత మెరుగైన సేవలు ఆపదలో ఉన్నవారికి అందించి ప్రభుత్వానికి మరియు భవ్య కంపెనీ వారికి మంచి పేరును తీసుకువస్తామని హామీ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఎంటిలు కే సత్యనారాయణ, టి.రవి, పైలెట్లు కే. నాగేశ్వరరావు, జి.ప్రసాద్ పాల్గొన్నారు.

## రాష్ట్ర సచివాలయంలో మంత్రి నారాయణను కలిసిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే



**ఫిబ్రవరి 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** రాష్ట్ర వెలగపూడి సచివాలయంలో పురపాలక శాఖ మంత్రివర్యులు నారాయణ ను కలిసి ప్రొద్దుటూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని,పట్టణం నందు జరుగుతున్న రోడ్ల విస్తరణ పనులు గురించి చర్చించి, ప్రొద్దుటూరు నూతన కూరగాయల మార్కెట్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగను కలిసిన నాయకులు



**ఫిబ్రవరి 13 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు ప్రతినిధి ) :** కర్నూలు జిల్లా కౌతాళం మండ లం,హాల్వి, గుడి కంబాళి గ్రామాలలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నిలువెత్తు విగ్రహాల ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణమాదిగ ను ఎమ్మిగనూరు టిడిపి నేత, డా.బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి ఛైర్మన్ కదిరికోట ఆదెన్న, దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు ఆరె కంటి భాస్కర్ తదితరులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్ కు వస్తున్న మందకృష్ణ మాదిగ ను కర్ణాటక – ఆంధ్ర సరిహద్దు మాధవరం గ్రామంలో కృష్ణ మాదిగను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దళితుల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కు 2026 ఏప్రిల్ 5న ఆ మహనీయుని జయంతి సందర్భంగా భారతరత్న అవార్డు ప్రకటించేలా ప్రధాని నరేంద్ర మోడీ కు విన్నవించాలని మందకృష్ణ మాదిగను కోరారు. ఎమ్మిగనూరులో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ.2 కోట్లు నిధులు మంజూరు చేసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని కృష్ణ మాదిగ కు వివరించారు. ఈ అంశాలపై కృష్ణ మాదిగ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి జి.ఆనంద్ చైతన్య మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి గంజహళ్లి మహదేవ్ మాదిగ, ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ హాలహర్వి దావీదు, బూదూరు ప్రకాశం మాదిగ, మాజీ సర్పంచ్ దాస్, ఎంఈయఫ్ నాయకులు టీచర్ అంపయ్య, ఇలాడి జయమ్మ, గంజిల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు పెంపుపై హర్షం వ్యక్తం చేసిన 108 అంబులెన్స్ ఉద్యోగులు




**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** 108 అంబులెన్స్ లో పనిచేస్తున్న ఉద్యోగులు కి వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం పెంచడంతో ప్రత్తిపాడు 108 అంబులెన్స్ ఉద్యోగులు ఈఎంటి లు సంధ్య, సోనీ, రూప, పైలెట్లు అడపా శ్రీనివాస్ రామకృష్ణ, అశోక్ హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు థ్యాంక్సు సీఎం సార్ అంటూ ప్లకార్డులతో తమ ఆనందాన్ని తెలియజేశారు.

## మాజీ మంత్రి ముద్రగడను మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ స్పీకర్ తమ్మినేని




**కిర్లంపూడి ,ప్రజాజ్యోతి న్యూస్:** కూటమి ప్రభుత్వ ప్రతీకార రాజకీయ చర్యల నేపథ్యంలో సెం ట్రల్ జైల్ రిమాండ్లో ఉన్న మాజీ మంత్రి అంబటి రాంబాబు ను పరామర్శించేందుకు మా జీ స్పీకర్ ,వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం రాజమండ్రి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కిర్లంపూడిలో సీనియర్ రాజకీయ నాయకుడు, ప్రజానేత ముద్రగడ పద్మనాభం ఆహ్వానం మేరకు తమ్మినేని సీతారాం ఆయన నివాసానికి విచ్చేశారు. అక్కడ ముద్రగడ ప్రత్యేకంగా అల్పాహారం ఏర్పాటు చేసి సాదరంగా ఆతిథ్యం అందించారు.సుమారు నాలుగున్నర దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నెలకొన్న హుందాతనం, విలువలతో కూడిన ప్రజాసేవ, అప్పటి రాజకీయ నైతికత వంటి అంశాలను ఈ సందర్భంగా ఇరువురు సీనియర్ నేతలు స్మరించుకున్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే రాజకీయాల లక్ష్యంగా ఉండేదని, వ్యక్తిగత విద్వేషాలు, ప్రతీకార భావాలు అప్పటి రాజకీయాల్లో అరుదుగా కనిపించేవని వారు గుర్తుచేశారు.ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో పెరుగుతున్న పగలు, ప్రతీకార చర్యలు ప్రజాస్వామ్యానికి ముప్పు కలిగిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అధికారంలో ఉన్న పార్టీలు ప్రతీకార రాజకీయాలకు స్వస్తి పలకాలని, ప్రజా సంక్షేమం ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగాలని ఈ ఇద్దరు సీనియర్ నేతలు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్ ) ,కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల లక్ష్మణరావు, రాష్ట్ర ఇంటలెక్చువల్ కార్యదర్శి పిల్లల రామకృష్ణ, హెచ్చర్ల జడ్పీటీసీ సనపల నారాయణరావు ,కొత్తూరు మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ పాల్గొన్నారు.

## జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం.

12వ మఠాధిపతుల వారి పట్టాభిషేక మహోత్సవానికి రెడ్యశీకు ఆహ్వానం.


తప్పక హాజరవుతానని చెప్పిన రెడ్యశీ.




**ఫిబ్రవరి 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కంది మల్లయ్యపుర మహాసంస్థానం, జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాములవారి మఠం ,8వతరం,12వ మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వాముల వారి పట్టాభిషేక మహోత్సవం ఫిబ్రవరి 26వ తేదీ గురువారం జరుగుతుంది. ఆరోజు మీరు తప్పక హాజరుకావాలని మఠాధిపతులు, సోదరుడు నొస్సం దత్తాత్రేయ స్వామి వారు శుక్రవారం ఖాజీపేట మండలం దుంపలగట్టులోని వారి స్వగృహంలో వైఎస్ఆర్పీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యశీ వెంకటసుబ్బారెడ్డిని ఆహ్వానించారు.పట్టాభిషేక మహోత్సవానికి తప్పక హాజరవుతానని దత్తాత్రేయ స్వాముల వారికి రెడ్యశీ తెలిపారు.

# జాతరకు వచ్చే సామాన్య భక్తులకు సులభతరంగా అమ్మవారి దర్శనాన్ని కల్పించాలి .

అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, ఆర్డీవో ఏ శ్రీనివాసులు





**లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి :** ఈ నెల 18,19 న జరగనున్న గంగమ్మ జాతర సందర్భంగా సామాన్య భక్తులకు అమ్మవారి దర్శనాన్ని కల్పించేలా చొరవ చూపాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ దీరజ్ కునుబిల్లి, ఆర్డీవో ఏ శ్రీనివాసులు అధికారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని గంగమ్మ దేవత ఆలయ ప్రాంగణంలో రాయచోటి డి. ఎస్పీ కృష్ణమోహన్, టిడిపి నాయకులు లక్ష్మి ప్రసాద్ రెడ్డి, ఆలయ ఛైర్మెన్ వెంకటేశ్వర్లు, ఆలయ ఈ. ఓ శ్రీనివాసులు తో కలిసి మండల స్థాయి అధికారులు సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో జాతర ఏర్పాట్లపై రివ్యూ చేశారు. జాతరకు వచ్చే సామాన్య భక్తులకు ఏటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని వారు సూచించారు. తాగునీటి సమస్య తలెత్తకుండా అదనపు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. జాతర జరిగే మూడు రోజులు విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా చూడాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఎక్కడికి అక్కడ ముందస్తుగా ఏర్పాట్లు చేపట్టాలనీ వారు సూచించ్చారు. శానిటేషన్, మరుగుదొడ్లు, స్నానపుగదులు మహిళా భక్తులకు యిబ్బందులు లేకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. లక్షలాది మంది భక్తులు జాతరకు తరలిరానుండడంతో భక్తులకు చలువ పందిళ్ళు ఏర్పాటు చేసి క్యాలైన్ల వద్ద సౌకర్యాలు కల్పించి తాగునీటి సరఫరా జరిగేలా చూడాలన్నారు. జాతర మూడు రోజులు ఆర్టిసి వారు ప్రత్యేక బస్సులను నడపాలన్నారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలన్నారు.భక్తులకు మంచినీళ్ల ప్యాకెట్లు, వాటర్ బాటిల్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసెలా దాతలను ప్రోత్సహించాలన్నారు. ఈ ఏడాది విఐపి పాసులు రద్దు చేయడంతో రూ.300 టికెట్స్ ఏర్పాటు చేయడం, కొంత మేర సామాన్య భక్తులను దృష్టిలో ఉంచుకుని వారికి సులభతరంగా అమ్మవారి దర్శనాన్ని కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా లక్కిరెడ్డిపల్లె జర్నలిస్టులు, రాయచోటి మురళి కోచింగ్ సెంటర్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, గాలివీటి ప్రవీణ్ కుమార్ రెడ్డి లతో పాటు దాతల సహకారంతో ఈ ఏడాది కూడా భక్తుల సౌకర్యార్థం నీళ్ల ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు, నీళ్ల బాటిల్లు పంపిణీ చేసేందుకు ప్రోత్సాహం చూపాలని సిబ్బందికి తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ క్రాంతికుమార్ , టిడిపి నాయకులు మదన్, మార్కెట్ చైర్మెన్ షఫీ నాయక్, ఆలయ పూజారులు చంద్ర, రెడ్డి శేఖర్,గంగయ్య, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, ఆలయ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## కురసాల కన్నబాబును కలిసిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం





**రాజమహేంద్రవరం,ప్రజాజ్యోతి న్యూస్ :** ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబుని కాకినాడ ఆయన నివాసంలో మాజీ స్పీకర్ వైయస్సార్ పార్టీ పార్లమెంటరీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్ ) , కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్,రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు (లక్ష్మణరావు), రాష్ట్ర ఇంటలెక్చువల్ ప్రధాన కార్యదర్శి పిల్లల రామకృష్ణ , హెచ్చర్ల జడ్పీటీసీ సనపల నారాయణరావు, కొత్తూరు మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యానవన కళాశాలలో రైతులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం



**ఫిబ్రవరి 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** పులివెందుల మరియు పరిసర గ్రామాల ఎస్సీ రైతులకు హార్టీ మిల్లెట్ కార్యక్రమం కింద పులివెందులలోని హార్టికల్చర్ కళాశాల ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించబడింది. ఈ శిక్షణా కార్యక్రమం పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో జరిగింది. ఈ సందర్భంగా వనరుల నిపుణులు మిల్లెట్ల ప్రాముఖ్యత, వాటి విలువ ఆధారిత ఉత్పత్తులపై అవగాహన కల్పించారు. వాటి పోషక విలువలు మరియు పెరుగుతున్న మార్కెట్ డిమాండ్ గురించి వివరించారు. రైతులకు మిల్లెట్ మరియు ఉద్యాన పంటల ఆధారిత విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై ప్రత్యక్ష ప్రాయోగిక శిక్షణ అందించారు. అలాగే ఆహార ప్రాసెసింగ్ యంత్రాల ప్రదర్శన నిర్వహించి, చిన్న స్థాయి పరిశ్రమలు స్థాపించడంలో వాటి ఉపయోగాన్ని వివరించారు. హార్టికల్చర్ కళాశాల అసోసియేట్ డీన్ డా. ఆర్. నాగరాజు విలువ ఆధారిత ఉత్పత్తుల ప్రాముఖ్యత మరియు ప్రాయోగిక నైపుణ్యాల అవసరాన్ని వివరించారు. రైతులు ఈ శిక్షణను వినియోగించుకుని మిల్లెట్ ఆధారిత చిన్న స్థాయి వ్యాపారాలు ప్రారంభించి అదనపు ఆదాయం పొందాలని సూచించారు. ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల అసోసియేట్ డీన్ డా. మాధవ గారు సభను ఉద్దేశించి భవిష్యత్తులో కూడా సాంకేతిక సహాయం మరియు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. కళాశాలలో విభిన్న విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి అవసరమైన ఆధునిక యంత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హార్టికల్చర్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. నాగలక్ష్మి మరియు ఎస్. నజ్మా హఫీజా కార్యక్రమాన్ని సమన్వయం చేసి పర్యవేక్షించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా లభించిన ప్రాయోగిక అవగాహనకు అధ్యాపకులు మరియు రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

# బాల్య వివాహాలు చేయడం నేరం - సీడీపీవో ముంతాజ్ బేగం

## బాల్య వివాహాల అవగాహనా పై కళా జాతర కార్యక్రమం



**దువ్వూరు,ఫిబ్రవరి 13 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రంలోని పోలీస్ క్వార్టర్స్ లో బాల్య వివాహాల అవగాహనాపై కళా జాతర కార్యక్రమం చాపాడు సీడీపీవో ముంతాజ్ బేగం శుక్రవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీడీపీవో ముంతాజ్ బేగం మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర బాల్య వివాహాలు చేయడం వలన వ్యక్తిగతంగా కుటుంబం పరంగా చట్ట పరంగా ఆరోగ్యపరంగా ఎదురయ్యే సమస్యలు ఇబ్బందులతో పాటు ఇలాంటి పర్యావసాలు మరియు చిన్న వయసులోనే బాల్య వివాహాలు జరగకుండా భ్రూణ హత్యలు జరగకూడదని ఆడపిల్లను చదివిద్దాం, ఆడపిల్లను కాపాడుదాం, బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం ఆడపిల్లకు 18 సంవత్సరాలు మగ పిల్లవాడికి 21 సంవత్సరాలు నిండకుండా వివాహం జరిపించడం నేరము దీనిని ప్రోత్సహించిన తల్లిదండ్రులు,పెళ్లి పెద్దలు, పురోహితులు శిక్షార్హులు, బాల్య వివాహాలు జరగడం వలన చిన్న వయసులో గర్భం దాల్చడం రక్తహీనత ,పోషకాహార లోపం ,ప్రసవ సమయంలో మరణాలు, తక్కువ బరువుతో పిల్లలు పుట్టడం వంటి సమస్యలు వస్తాయని, ప్రదర్శన రూపంలో తెలియజేయడం జరిగింది.బాల్య వివాహాలు చేయడం నేరమని, ఆడపిల్లల తల్లిదండ్రులు ప్రోత్సహించకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్ వైజర్స్ వరలక్ష్మి,కళావతి,సౌజన్య మరియు అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎం ఆశా వర్కర్లు మరియు గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.

# పోరుమామిళ్ల లో కార్గో సేవలు సద్వినియోగంచేసుకో వాలి



**పోరుమామిళ్ల అర్బన్ ఫిబవరి 13(ప్రజా జ్యోతి ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణాసంస్థ ఆధ్వర్యంలో ప్రజల ఇంటి ముంట్లో కి సేవలు అందిస్తున్న కార్గోను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోని, ఉపయోగించే విదంగా అందరికి తెలపాలని బద్వేలు డిపో మేనేజర్ నిరంజన్ తెలిపారు.శుక్రవారం పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ ను ఆయన పరిశీలించారు. ఈసంద ర్భంగా ఆర్టీసీ బస్టాండ్ లోని కార్గో సర్వీస్ సెంటర్ ను తనిఖీ చేశారు. అక్కడప్రజలకు ఎలాంటి సేవలు అందిస్తున్నారు,ఎంత సమయంలో డెలివరీ జరుగుతుంది, ఎంత సమయంలో పంపడం జరుగు తుంది.సిసికెమెరాలుఅమర్చారు.పరిశుభ్రఎలా ఉందని అడిగి తెలుసుకున్నా రు.బద్వేలు డిపో పరిధిలో ఒసూరి రాజు నడుపుతున్నకార్గోఅందిస్తున్న సేవలకు రెండో స్థానంలోబద్వేలు డిపో ఉందని, తొందరలోమొదటిస్థాన ంలోచేరుతామన్నారు.ఉదయం 6గంటల నుండి రాత్రి 9గంటల వరకు పనిచేస్తుందన్నారు. పోరుమామిళ్ల, కాశినాయన,బి.కోడూరు,కలసపాడు మండలాల్లోని ప్రజలుసద్వినియోగం చేసుకోవాలన్నారు. మహాశివరాత్రి కి ప్రత్యేక బస్సులు మహాశివరా త్రిపర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల15 వతేది నుండిశైవక్షేత్రాల కు భక్తులకు అందుబాటు లో ఉండేందు కు ప్రత్యేక బస్సులునడుపుతున్నట్లు డిపో మేనేజర్ నిరంజన్ తెలిపారు. బద్వేలు డిపో నుండి నారాయ ణ స్వామి మఠం కు 3 బస్సులు,బ్రహ్మంగారి మఠం కు బద్వేలు డిపోనుండి 4బస్సులు, మైదుకూరు డిపోనుండి13బస్సులులంకమలకు బద్వేలు డిపో నుండి 23బస్సులు,మైదుకూరుడిపోనుండి15 బస్సులు,మల్లెంకొండ స్వామి కొండకు బద్వేలుడిపోనుండి7 బస్సులు,జ్యోతిక్షేత్రం కు మైదుకూరు డిపో నుండి 4 బస్సు లునడుపుతు న్నట్లు ఆయన తెలిపారు. భక్తుల రద్దీని చూసి ఇంకొన్ని బస్సులు నడుపుతామన్నారు.మహిళాశక్తికిప్రత్యేక బస్సుల్లోఉచితబస్సుప్రయా ణ సౌకర్యం ఉందన్నారు.ప్రవేటుబస్సులు,జీపులు,లారీలలో ప్రయా ణం చేస్తే ప్రమాదాలభారిన పడవచ్చన ఆర్టీసీబస్సుప్రయాణంసురక్షి ంగాఉంటుందన్నారు.14వతేదిమధ్యాహ్నం 12గంటలనుండిలంకమలకు2బ స్సులు,మల్లెంకొండకు2బస్సులు,బ్రహ్మంగారిమఠంకు2బస్సులునడుపుతామన్నారు.

# లక్ష్యం దిశగా అడుగులు - అండగా ఆరా ఛారిటబుల్ ట్రస్ట్.

**పేదరికం ప్రతిభను ఆపలేదని, నేడు సామాజిక బాధ్యతతో నిరూపించిన ఆరా ట్రస్ట్ కమిటీ.**

**నేటి అభ్యర్థి - రేపటి సమాజ రక్షకభటి.**

**తల్లిదండ్రులను కోల్పోయిన యువతి కల.**

**ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆగిపోకూడదనే ఆశయానికి ట్రస్ట్ వెన్నుదన్ను.**




**కళ్యాణదుర్గం : ఫిబ్రవరి 13,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కళ్యాణదుర్గం ప్రాంతానికి చెందిన ఒక అనాథ యువతి పోలీస్ కావాలనే ఆశయానికి ఆరా చారిటబుల్ ట్రస్ట్ ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచింది.దురదృష్టవశాత్తూ తల్లిదండ్రులను కోల్పోయినా గుండె నిండా ధైర్యం,కళ్లలో పోలీస్ కావాలనే ఆశయం ఉన్నా ఆర్థికంగా తన కలను నిజం చేసుకోలేక వెనకడుగు వేసింది.ఇది ఇలా ఉండగా నేడు ఆరా ట్రస్ట్ ఆధ్వర్యంలో యువతి తన కల సాకారం కాబోతుంది.మరియు గతంలో కేవలం 5 మార్కుల స్వల్ప తేడాతో కానిస్టేబుల్ ఉద్యోగాన్ని కోల్పోయిన ఆమె,కోచింగ్ ఉండి ఉంటే మెరుగైన ప్రదర్శన చేయగలను అని భావించింది.అయితే తన ఆర్థిక ఇబ్బందుల వల్ల కోచింగ్ తీసుకోలేక నిరాశలో ఉన్న తరుణంలో ఆరా ట్రస్ట్ వారికి తన సమస్యను తెలిపి సంప్రదించగా తన కల నెరవేర్చడానికి ఆరా ట్రస్ట్ కమిటీ భరోసాన్ని ఇచ్చింది.ఈ క్రమంలో విషయం తెలుసుకున్న ఆరా టీమ్ సభ్యులు వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి,ఆ యువతి వాస్తవ స్థితి మరియు ఆమె పట్టుదలను గుర్తించారు.నువ్వు లక్ష్యం వైపు అడుగులు వేయాలంటూ,నీ దారిలో అండగా మేముంటామని భరోసాన్నిస్తూ,ఆమెను కాకినాడలోని ప్రముఖ పోలీసు ఉద్యోగాల శిక్షణా కేంద్రం అయిన శ్యామ్ ఇన్స్టిట్యూషన్లో శిక్షణకు పంపాలని నిర్ణయించారు.అదే విధంగా యువతికి ఆర్థిక చేయూతను అందిస్తూ,ఆ యువతి చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఉండాలని భావించి.కోచింగ్ ఫీజుకు సంబంధించి 28,000/- రూపాయలు,మరియు యువతికి 6 నెలల వసతి ఖర్చుల కోసం 36,000/- రూపాయలను కలిపి మొత్తం 64000/-రూపాయల విలువైన చెక్కును నేరుగా శ్యామ్ ఇన్స్టిట్యూట్ పేరు మీద అందజేయడం జరిగింది.ఈ నెల అనగా ఫిబ్రవరి 16 వ తేదీన ఆమె తన చిరకాల కలల గమ్యాన్ని కాకినాడ ప్రయాణంతో ప్రారంభించనుంది కావున తనకు ప్రత్యేక భరోసాన్నిస్తూ,ధైర్యం చెప్పడం జరిగింది.ఈ సేవా కార్యక్రమంలో ముఖ్య అతిథుల ఎస్ఐ.జగదీష్ పాల్గొని ఆరా ఛారిటబుల్ ట్రస్ట్ చేసిన ఆలోచనను మరియు ఆ ఆలోచనను అమలు చేసిన కమిటీ సభ్యుల తీరును కొనియాడారు.మరియు ఈ కార్యక్రమంలో ఆరా ఛారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు,శ్రీ గంగిరెడ్డి గారు,చైర్మన్ శ్రీ లోకేష్ గారు,కో-చైర్మన్ శ్రీ డాక్టర్ రాజేష్ గారు,ప్రధాన కార్యదర్శి శ్రీ డాక్టర్ సాయి సరన్ గారు,కోశాధికారి శ్రీ రాఘవేంద్ర గుప్త,గౌరవ సలహాదారు శ్రీ బాపూజీ గారు,అదనపు కార్యదర్శి శ్రీ సాయిరాం గారు,మహిళా కార్యదర్శి బిక్కి ఉమాదేవి గారు,మరియు ఆరా కమిటీ సభ్యులు మల్లికార్జున ,బసవరాజు,రమేష్, శ్రీనాథ్,రాజేష్,రామాంజనేయులు,నరహరి,గౌరీ శంకర్ ,మంజునాథ్ యాదవ్,ఉమారెడ్డి, పాల్గొని యువతికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపడం జరిగింది.ఒక తల్లిదండ్రులు లేని యువతి ఆత్మవిశ్వాసాన్ని నిలబెట్టి,ఆమెను రేపు ఖాకీ యూనిఫాంలో చూడటమే మా లక్ష్యమని ఈ సందర్భంగా ఆరా కమిటీ తెలియజేసింది.ఆమె సాధించే విజయం సమాజంలో మరెంతో మంది పేద విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని ఆరా ట్రస్ట్ ను బలంగా విశ్వసిస్తోంది.

# గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి

**- కూటమి పాలనలో మారుతున్న గ్రామాల రూపురేఖలు**

**- ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు**

**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్ :**గ్రామాల అభివృద్ధి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు అన్నారు. రణస్థలం మండలం రణస్థలం పంచాయతీ పరిధిలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ ఇటు సంక్షేమాన్ని ,అటు అభివృద్ధిని సమపాళ్లలో ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారాయన్నారు. గ్రామాల అభివృద్ధిలో రహదారులు ప్రధాన పాత్ర పోషిస్తాయని కూటమి పాలనలో ప్రతీ గ్రామంలో ముమ్మరంగా సీసీ రోడ్లు , డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ,ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు సారథ్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమం లో రణస్థలం మాజీ సర్పంచ్ మహదాసు రమణారావు , ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకటరమణ , వార్డు సభ్యులు కరిమజ్జి చంద్రినాయుడు, కరిమజ్జి అప్పలనాయుడు ,గుడిపాటి ప్రదీప్ కుమార్ , బుడుమూరు దుర్గారావు కరిమజ్జి శ్రీను, కరిమజ్జి రమణ ,పి రమణ, ఫాల్గుణ, లంక రామారావు, కరిమజ్జి గోవింద, కేలం వెంకటరమణ, గొర్లె గోవింద, గొర్లె రమణ,ఆదినారాయణ, రెడ్డి రమణ, కరిమజ్జి సత్యం,కర్రీ సీతారాం, గులివిందల శంకర్, దుర్గాసి శ్రీను పాల్గొన్నారు.

# వైసీపీ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా బోయ తిమ్మరాయుడు ఎంపిక.

**అవకాశం కల్పించిన పార్టీ నేతలకు,అభినందనలు తెలిపిన తిమ్మా రాయుడు.**



**కళ్యాణదుర్గం డివిజన్ ఇంఛార్జి : ఫిబ్రవరి 13,(ప్రజా జ్యోతి).:** కంబదూరు మండలం ములకనూరు గ్రామానికి చెందిన బోయ తిమ్మరాయుడు వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రెట రీగా గురువారం నియమితులయ్యారు ఈ పదవీ వరించుటకు సహకరించిన అనంత పురం వైఎస్ఆర్సీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామి రెడ్డికి,రాష్ట్ర వైసీపీ సభ్యులు ,కళ్యాణదుర్గం నియోజక వర్గ వైఎస్ఆర్సీపీ పార్టీ సమన్వయ కర్త మాజీ ఎంపి.తలారి రంగయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ములకనూరు గ్రామవాసి బోయ.తిమ్మారాయుడు.ఈ క్రమంలో ఆయన వివరిస్తూ ఇటువంటి అవకాశాన్నీ నాకు కల్పించిన నేతలకు ఎల్లవుడూ రుణ పడి ఉంటానని,పార్టీ కోసం కష్టపడి పనిచేస్తాననీ,ఈ పదవిను,బాధ్యతలను నాకు అప్పగించడం వల్ల నాలో మరింత పార్టీ కోసం కష్టపడే విధంగా రెట్టింపు స్థాయిని నెలకొల్పిందని,ఎంతో ఉత్సాహాన్ని నాలో నింపిందని నాకు కల్పించిన పదవిని,నాపై చూపిన ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా తనవంతు ఓ సైనికుడిగా,సేవకుడిగా,పనిచేస్తూ పార్టీనీ బలోపేతం చేస్తూ 2029 నాటికి జగన్ సీఎంగా,రంగయ్యను ఎమ్మెల్యే గా చూడటమే నా లక్ష్యంగా పెట్టుకుంటూ పనిచేస్తానని తిమ్మారాయుడు ఈ సందర్భంగా పేర్కొన్నారు.వైసీపీ నేత,పార్టీ సభ్యులు కల్పించిన పదవి పట్ల కళ్యాణదుర్గం నియోజకవర్గ నాయకులు మండల వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు ములకనూరు తిమ్మారాయుడు కు ప్రతేక అభినందనలు తెలిపార.

# కమలాపురంలో ఏదేచ్ఛగా మట్కా రాయిల్లు - - పట్టించుకోని అధికారులు!



**ఫిబ్రవరి 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** వైఎస్సార్ కడప జిల్లా, కమలాపురం మండల పరిధిలో ఇటీవల మట్కారాయుల్లు యదేచ్ఛగా కొనసాగుతున్నాయని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలు, పట్టణ పరిసర ప్రాంతాల్లో బహిరంగంగా మట్కా రాయడం జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ మట్కా వ్యసనానికి గురై తమ భవిష్యత్తును నాశనం చేసుకుం టున్నారని, కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతున్నాయని స్థానిక పెద్దలు, మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ మట్కా రాయిల్లు కారణంగా గ్రామాల్లో చట్టవ్యవస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతింటోందని తెలిపారు. సంబంధిత పోలీస్ అధికారులు, వెంటనే స్పందించి మట్కారాయిల్లను అరికట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ కార్యకలాపాలు అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# మాజీ మంత్రి అంబటి రాంబాబు అరెస్ట్ కక్ష సాధింపు చర్య

**- అప్రజాస్వామ్యానికి నిదర్శనంగా కూటమి పాలన**

**- ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన ఆయన కడిగిన ముత్యంలా బయటకు వస్తారు**

**- కూటమి ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెప్తారు**

**- జైల్ లో అంబటి రాంబాబుతో మాజీ స్పీకర్ తమ్మినేని ములాఖాత్**



**రాజమహేంద్రవరం, ప్రజాజ్యోతి న్యూస్ :**మాజీ మంత్రి అంబటి రాంబాబు ని అరెస్టు చెయ్యడం అన్యాయమని , ఆయన్ను జైల్ లో పెట్టడం కక్ష సాధింపు చర్య అని మాజీ స్పీకర్ శ్రీకాకుళం వైఎస్ఆర్ పార్టీ పార్లమెంటరీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం అన్నారు. రాజమహేంద్రవరం సెంటర్ జైల్లో రిమాండ్ లో ఉన్న అంబటి రాంబాబు తో మాజీ స్పీకర్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం శుక్రవారం ములాఖాత్ అయ్యారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ మీరు ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన ఎన్ని రోజులు జైల్లో పెట్టిన కడిగిన ముత్యంలా ఆయన తిరిగి వస్తారని అన్నారు. అంబటి రాంబాబు పై దాడికి పాల్పడి ఇంటిపైన ,కార్యాలయం పైన దాడి చేసిన వారిని ఇప్పటి వరకు అరెస్ట్ చేయకుండా దాడికి గురైన అంబటి పైనే అక్రమ కేసులు బనాయించి జైలుకు తరలించడం అన్యాయం అన్నారు. కూటమి ప్రభుత్వ అక్రమాలపై ,దౌర్జన్యాలపై గళం విప్పుతున్న ప్రతిపక్ష నేతలపై దాడులకు తెగబడటం అప్రజాస్వామ్యానికి నిదర్శనమన్నారు. ఇచ్చిన హామీలను ,రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలి ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపు చర్యలే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వానికి ప్రజలు అతి త్వరలోనే బుద్ధి చెప్తారని తెలిపారు. ఎన్ని తప్పుడు కేసులు బనాయించిన అంబటి రాంబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్) , కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ( లక్ష్మణరావు ) ,రాష్ట్ర ఇంటలెక్చువల్ కార్యదర్శి పిల్లల రామకృష్ణ హెచ్చుర్ల జడ్పీటీసీ సనపల నారాయణరావు కొత్తూరు మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో పర్యటించిన ముద్రగడగిరి బాబు



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్ :** ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం ఏలేశ్వరం పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దేగల చంద్రమౌళి ని ప్రతిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు ముద్రగడ అభిమానులు ఆయన వెంట ఉన్నారు. తదానంతరం లింగపతి గ్రామంలో గ్రామానికి చెందిన విప్పర్తి వెంకన్న కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించే లక్ష్యంతోనే కరెంటోళ్ల జన బాట

## విద్యుత్ ఇంధనం కాపాడుదాం భావిత రాలకు వెలుగునిద్దాం అనే నినాదాలతో ర్యాలీ



**గుంతకల్లు ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** మెరుగైన సరఫరా, శాఖ పరంగా ప్రజలకు ఎదుర వుతున్న ఇబ్బందులను పరిష్కరించడమే లక్ష్యంతో విద్యుత్ శాఖ కరెంటోళ్లు జనం బాట కార్యక్రమం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా శుక్రవారం గుంతకల్లు మండల పరిధిలోని దోసలోడికి గ్రామంలో అసిస్టెంట్ ఇంజనీర్ మనం ఆధ్వర్యంలో కరెంటోళ్ల జనం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివశంకర్ ఐఏఎస్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం మంగళ వారాలలో ఈ కార్యక్రమం నిర్వహించబోతు న్నామని ఆయన అన్నారు. గ్రామాల లోని విద్యుత్ వైర్లు కుంగిపోవ డం, పాత స్తంభాలు డ్యామేజ్ కావడం, విద్యుత్ లో వోల్టేజ్, హై ఓల్డ్ ఇస్ ఏ లతో గ్రామాల లోని ప్రజలు ఇబ్బంది పడకుం డా అని చర్యలు తీసుకున్నా మన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆర్ డి ఎస్ ఎస్ పథకం ద్వారా 24 గంటలు నాణ్యమై న విద్యుత్తును పంపిణీ చేయడానికి తమ సిబ్బంది ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామ న్నారు. తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫర్లను ఎత్తు పెంచడం, కొత్త లైన్లు ఏర్పడి చేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యుత్ ప్రసర ణకు అవరోధాలు లేకుండా చర్యలు తీసుకుంటాం అని ఆయన తెలిపారు. గతంలో ఉన్న కృంగిపోయిన కరెంట్ స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలను నాటించడం జరిగింది అన్నారు. ఆర్ డి ఎస్ ఎస్ పథకం ద్వారా గ్రామాల ప్రజలకు నిరంతరా యంగా 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తును అందించడంతో పాటు ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా తమ సిబ్బంది అందుబాటులోనే ఉంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాట్ల కోసం ఎస్సీ ఎస్టీలకు నూరు శాతం సబ్సిడీ, బీసీలకు 80% సబ్సిడీ, ఓసీ లకు 78% సబ్సిడీ కేంద్ర ప్రభు త్వం అందిస్తుందని ఆయన ప్రజలకు అవగాహన కల్పించా రు. సాధారణ విద్యుత్ సరఫరి కి సౌర విద్యుత్ అందుకుంటు న్న వారితో ప్రత్యేక మీటర్లు ఏర్పాటు చేసి వారు నెల మొత్తంలో వాడుకుంటున్నటు వంటి విద్యుత్ని, రోజువారీగా ఉత్పత్తి అవుతున్న విద్యుత్ని పరిశీలించి సోలార్ ప్లాంట్ ద్వారా అధికంగా ఉత్పత్తి అయిన విద్యుత్ని ప్రభుత్వం 2.09 రూపాయలతో కొనుగో లు చేస్తుందని తెలిపారు. 300 యూనిట్లు కంటే అధికంగా విద్యుత్ వినియో గదారులకు తమ సప్లై చేసే విద్యుత్తుని వాడుకున్నం దుకుగాను పైకం చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. విద్యుత్ ఇంధనం కాపాడుదాం భావిత రాలకు వెలుగునిద్దాం అనే నినాదాలతో గ్రామంలోని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈ మన్నన్, వెల్ఫేర్ అసిస్టెంట్లు మద్దిలేటి, వెంకటేష్ నాయక్ తదితర సిబ్బందితో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముద్దనూరు మండలంలో రబీ లో సాగుచేసిన పంట నమోదు వివరాలు

## పంట నమోదు కు చివరి అవకాశం ఫిబ్రవరి 20.



**ఫిబ్రవరి 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రతి పథకానికి పంట నమోదే ప్రామాణికం,పంట నమోదుతో రైతులకు అనేక ప్రయోజనాలు అని వివరించిన మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి. ముద్దనూరు మండలంలోని 23 రెవెన్యూ గ్రామాల పరిధిలో రభిలో సాగు చేసిన అన్ని 49 రకాల పంటలను రైతు సేవా కేంద్ర సిబ్బంది 8041 ఎకరాల్లో ఇప్పటివరకు పంట నమోదు చేశారని మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో రబీ లో పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా ఈ నెల 20 వతేది లోపు పంట నమోదు చేయించుకోవాలి అన్నారు.పంట నమోదు కు తుది గడువు ఈ నెల 20 వ తేదీ అన్నారు.అలాగే పంట నమోదు తో పాటు రైతులు ఈ కేవైసీ కూడా చేయించుకోవాలి అన్నారు.ప్రతి పథకం లబ్ది పొందాలి అంటే పంట నమోదే ప్రామాణికం అన్నారు.పంట నమోదు కాకపోతే ఏ పథకం రైతు లబ్ధిపొందుటకు వీలు కాదు అన్నారు. కావున ఇప్పటివరకు పంటలు సాగు చేసి పంట నమోదు కాకపోతే ఆయా రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేసుకోవాలి అని రైతులను కోరారు.మండలం లో ఇప్పటివరకు సాగు చేసి సిబ్బంది పంట నమోదు చేసిన వివరాలు ఎకరాల్లో.

| సాగు చేసిన పంట పేరు | ఎకరాల్లో |
|---|---|
| శనగ | 3348 |
| మినుము | 450 |
| జొన్న | 923 |
| కొర్ర | 141 |
| ఉలవలు | 307 |
| మొక్కజొన్న | 655 |
| నువ్వులు | 809 |
| కంది | 106 |
| తెల్ల కుసుమ | 38 |
| ప్రొద్దుతిరుగుడు | 68 |
| వేరుశనగ | 35 |
| ధనియాలు | 58 |
| పెసర | 115 |
| ఆముదం | 28 |
| గోరు చిక్కుడు | 106 |
| వరి | 08 |
| బత్తాయి | 68 |


పై విధంగా మేజర్ పంటలు 7263ఎకరాల్లో సాగు చేసారని, అలాగే ఉద్యాన పంటలు 778 ఎకరాల్లో సాగు వివరాలను మండలం లో పంటలు సాగు చేశారు అని పంట నమోదు వివరాలు వెల్లడించారు. పంట నమోదును కూడా పూర్తి చేయడం జరిగింది అని తెలిపారు.మండలంలో ఇప్పటివరకు 99.5శాతం పంట నమోదు పూర్తి చేయడం జరిగింది అని తెలిపారు.కావున ఇంకా ఎవరైనా పంట నమోదు చేయించుకోకపోతే వెంటనే సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేసుకోవాలి అని రైతులకు విన్నవించారు.

పంట నమోదుతో రైతులకు అనేక రకాల ప్రయోజనాలు.

మార్కెట్ లో మద్దతు ధర తక్కువ ఉన్నపుడు ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు ధాన్యపు ఉత్పత్తులు అమ్ముకోవచ్చును. పంట నష్టం పొందుటకు,పంటల బీమా పొందుటకు ఉపయోగం. ఎరువులు, విత్తనాలు,వ్యవసాయ పనిముట్లు పొందుటకు ఉపయోగం. బ్యాంకులో పంట రుణాలు పొందుటకు మరియు సున్నా వడ్డీ రుణాలు పొందుటకు ఉపయోగం. అన్నదాత సుఖీభవ పథకం పీఎం కిసాన్ పథకం పొందుటకు ఉపయోగం అన్నారు.

# శ్రీరాముడు ప్రతిష్టించిన లింగం

## సకల పాపాలను హరించే క్షేత్రం గురజాలలో నేటి నుంచి శివరాత్రి జాతర ఉత్సవాలు






**నందవరం ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి ):** నందవరం మండలం గురజాల గ్రామము లో ఒకప్పుడు దండకారణ్యం. త్రేతాయుగంలో రావణాసు రుడుని సంహారం అనంతరం శ్రీరాముడుకి బ్రహ్మహత్యా పాతకం అనే దోషం కలగటం తో శివలింగానికి పూజచేయాల్సి న అవసరం ఏర్పడింది. అయితే ఆ ప్రదేశంలో శివ లింగం లేకపోవడం తో శ్రీరాముడి ఆజ్ఞతో హనుమంతుడు కాశీకి లింగం కోసం వెళతాడు.శ్రీరాముడు ప్రతిష్టించిన లింగం. సకల పాపాలను హరించే క్షేత్రం గురజాలలో నేటి నుంచి శివరాత్రి జాతర ఉత్సవాలు.దేవుడు లాంటి మనుషులు అక్కడక్కడా ఉంటారు. అచ్చమైన మనిషి లాంటి దేవుడు మాత్రం ఒకే ఒక్కడు పరమశివుడు. శివతత్వాన్ని జీవితాలకు అన్వయించుకుంటే ముక్తి సిద్ధిస్తుందో లేదో కానీ, మానవత్వం మాత్రం పరిపూర్ణనంగా సంతృప్తినిస్తుంది. మహాశివరాత్రి సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో దక్షిణాదిలో ప్రసిద్ధి చెందిన శైవ క్షేత్రాల్లో అతి పురాతన శైవ క్షేత్రం గురజాల.ఇక్కడ ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయానికి ఎంతో చరిత్ర ఉంది. శ్రీరాముడు సీతాదేవి స్వయంగా నిర్మించిన ఇసుక లింగం ఇక్కడి ప్రత్యేకత. శ్రీశైలం తరువాత అంతటి ప్రాముఖ్యత ఉన్న గురజాల రామలింగేశ్వర క్షేత్రం గురించి తెలుసుకుందాం.ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండల పరిధిలోని గురజాల గ్రామము ఒకప్పుడు దండకారణ్యం. త్రేతాయుగంలో రావణాసురుడుని సంహారం అనంతరం శ్రీరాముడుకి బ్రహ్మహత్యాపాతకం అనే దోషం కలగటం తో శివలింగానికి పూజచేయాల్సి న అవసరం ఏర్పడింది. అయితే ఆ ప్రదేశంలో శివ లింగం లేకపోవడం తో శ్రీరాముడి ఆజ్ఞతో హనుమంతుడు కాశీకి లింగం కోసం వెళతాడు. ముహూర్త సమయానికి హనుమంతుడు చేరుకోకపోవడం తో ఇక్కడే తుంగభద్ర నది ఒడ్డున హనుమంతుడి కోసం ఎదురు చూస్తున్న శ్రీరాముడు సీతాదేవిల చేతుల మీదుగా తుంగభద్ర నది ఒడ్డున ఇసుకతో శివలింగాన్ని, ప్రతిష్టించి, ప్రాణప్రతిష్ఠ చేసి పూజ చేసినట్లు చరిత్ర చెబుతుంది. అయితే కాశీ నుండి గురజాల కు చేరుకున్న హనుమంతుడు తన లింగానికి పూజచేయలేదని మనస్తాపం చెందడం తో శ్రీరాముడు హనుమంతుని లింగాన్ని కూడా ప్రతిష్టించినట్లు ఇక్కడ ఆనవాళ్లు ఉన్నాయి. నేటికి ఇక్కడికి వచ్చే భక్తులు మొదట హనుమంతుడు తెచ్చిన కాశీ లింగాన్ని దర్శించుకున్న తరువాతే శ్రీ రాముడు ప్రతిష్టించిన ఇసుక లింగాన్ని దర్శించుకుంటారు. ద్వాపరయుగంలో కూడా పాండవులు ఇక్కడ లింగాలను ప్రతిష్టించారు. అరణ్య వాసకాలంలో ఇక్కడకు చేరుకున్న పాండవులు శ్రీరాముడు ప్రతిష్టించిన శివ లింగానికి పూజలు చేసి ధర్మరాజు ధర్మ లింగాన్ని, అర్జునుడు పార్థవ లింగాన్ని, భీముడు భీమ లింగాన్ని ప్రతిష్టించారు. ఆలయం లేక తుంగభద్ర నది ఒడ్డున బహిరంగంగా ఉన్న ఈ శివ లింగాల సమూహాన్ని శ్రీ కృష దేవరాయుల కాలంలో ఆలయ నిర్మాణం జరిగినట్లు ఇక్కడి పూజారి చెపుతున్నారు.

మహాశివరాత్రి నాడు అరుదైన యోగాలు.. శుభ సమయంలో ఎలా పూజించాలంటే 12 రాశుల వారికి శివరాత్రి రాశిఫలాలు ఇలా:-దీంతో ప్రతి ఏటా మహా శివరాత్రి ఇక్కడ అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈ ఉత్సవాలను తిలకించడానికి శివ లింగాల దర్శనానికి ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివస్తారు. ఇసుక లింగానికి క్షిరాభిషేకం, కల్యాణోత్సవం, మహా రథోత్సవం వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది శివరాత్రి కి కూడా అన్ని ఏర్పట్లు చేశారు. తుంగభద్ర నది ఒడ్డున మహిళలకు ప్రత్యేక ఏర్పట్లు వసతులు ఏర్పటు చేశామని అతి వైభవంగా కార్యక్రమాలు నిర్వహిస్తాము అని ఆలయ కార్యనిర్వహణ అధికారులు,ధర్మకర్త తెలిపారు.

# ప్రమాదకరంగా మారిన బ్రిడ్జి రహదారి



**ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి ) మైలవరం :** మైలవరం మండలం పరిధిలోని చిన్న వెంతుర్ల బెస్తవేముల గ్రామానికి వెళ్లే రహదారి దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. ముఖ్యంగా రహదారి దెబ్బతిన్న భాగంలో ఉన్న చిన్న బ్రిడ్జి వద్ద ప్రయాణికులకు ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ రహదారి ద్వారా ప్రతిరోజూ రైతులు వ్యవసాయ పనుల కోసం, విద్యార్థులు పాఠశాలలు మరియు కళాశాలలకు వెళ్లేందుకు, అలాగే ఉద్యోగులు మరియు గ్రామ ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే రహదారి అంచులు కుంగిపోవడం, గుంతలు ఏర్పడటం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు ప్రమాదం ఎక్కువగా ఉందని స్థానికులు చెబుతున్నారు.స్థానికుల సమాచారం ప్రకారం వర్షాకాలంలో ఈ రహదారి పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. బ్రిడ్జి వద్ద నీరు నిల్వ ఉండటంతో రహదారి బలహీనమై మరింతగా దెబ్బతింటోంది. ప్రస్తుతం ప్రమాదం జరగకుండా ఉండేందుకు కొంతమంది గ్రామస్తులు రాళ్లు పెట్టి గుర్తులు ఉంచిన పరిస్థితి ఉంది.ఈ సమస్యపై సంబంధిత అధికారులకు ఇప్పటికే సమాచారం ఇచ్చామని, వెంటనే రహదారి మరమ్మతులు చేపట్టి బ్రిడ్జి వద్ద రక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. రహదారి పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# భీమవరం నియోజకవర్గం లో మురళిరాజు పర్యటన




**ప్రతిపాడు నియోజకవర్గ ప్రజా జ్యోతి రిపోర్టర్: బి ఎస్ వి ప్రసాద్ :** భీమవరం నియోజకవర్గం ఇంచార్జ్ చినిమిల్లి వెంకట రాయుడు గారి అధ్యక్షతన ముఖ్య నాయకులు తో సమావేశమైన నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు శ్రీ ముదునూరి మురళీకృష్ణ రాజు ఈ రోజు భీమవరం నియోజకవర్గం క్యాంప్ కార్యాలయం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమావేశం లో ఏర్పాటుచేసి గ్రామ కమిటీలు డిజిటల్ వర్క్ పరిశీలించి గ్రామ కమిటీలు త్వరగా పూర్తిచేయాలని ముఖ్య నాయకులు ను సూచించినలినరసాపురం పార్లమెంటు పరిశీలకులు శ్రీ మురళీకృష్ణరాజు లిభీమవరం నియోజకవర్గం ఇంచార్జ్ చినిమిల్లి వెంకట రాయుడు ఈ సమావేశం లో జిల్లా అధికార ప్రతినిధి కామన నాగేశ్వరరావు ,మండల అధ్యక్షులు జిల్లా కొండయ్య ,వీరవాసరం మండల అధ్యక్షులు చవ్వాకుల సత్య నారాయణ ,టౌన్ ప్రెసిడెంట్ గాది రామరాజు ,సీనియర్ నాయకులు ఎ ఎస్ రాజు ,మరియు పార్టీ సీనియర్ నాయకులు కోడె యుగంధర్ ,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధి... ప్రజా సంక్షేమమే లక్ష్యం

## ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి

## సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ



**హోళగుంద,ఫిబ్రవరి 13, ప్రజా జ్యోతి న్యూస్ –** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తామని ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని బుడగ జంగాల కాలనీలో 10 లక్షల నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అదేవిధంగా స్థానిక రాజా నగర్ కాలనీలో 10 లక్షల నిధులతో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక రాష్ట్రంలోని ప్రతి గ్రామం అభివృద్ధితో ముందుకు దూసుకెళ్తుందని అన్నారు. ఆలూరు టిడిపి ఇంచార్జ్ బాధ్యతలు చేపట్టిన మూడు నెలలలోనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కొన్ని కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని అన్నారు.గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. అనంతరం అభివృద్ధిలో వెనుకబడిన తమ కాలనీలలో సిసి రోడ్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, రాజ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వైకుంఠం శివప్రసాద్ లకు ధన్యవాదాలు తెలుపుతూ కాలనీ మహిళలు శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వసతి గృహం మంజూరు కోరుతూ స్పందన కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్కు వినతి పత్రం అందించిన విద్యార్థి సంఘం నాయకులు.



**అనంతగిరి మండలం. ఫిబ్రవరి 13. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** : అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 260.మంది విద్యార్థిని.విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని వీరికి పూర్తిస్థాయి వసతి గృహాలు లేకపోవడం వలన అనేక ఇబ్బందులు పడుతూ విద్యను కొనసాగిస్తున్నారని విద్యార్థిని.విద్యార్థుల యొక్క ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు చంటి. మాధవరావు.బాబ్జి.పార్థసారథి రావు శుక్రవారం నాడు పాడేరు ఐ.టీ.డీ.ఏ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పాల్గొని అసిస్టెంట్ కలెక్టర్కు వసతి గృహం మంజూరు కోరుతూవినతి పత్రం అందజేశారు.

# ఏకగ్రీవంగా జిల్లా తూర్పు కాపు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

## – అధ్యక్షునిగా కొబగాపు గౌతమ్ , గౌరవ అధ్యక్షునిగా ముంజేటి పాపారావు



**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్ :**శ్రీకాకుళం జిల్లా తూర్పు కాపు సంక్షేమ సంఘం కార్యాలయంలో శుక్రవారం నాడు జిల్లా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆంధ్రైర్దర్శ్ తూర్పకాపు సంక్షేమ సంఘం శ్రీకాకుళం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా నియమించారు.ఈ సందర్భంగా ఆలిండియా తూర్పు కాపు సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ ,గౌరవ అధ్యక్షులు పతివాడ గిరీశ్వర రవి ,ఏపి.టి. కె.ఎస్.ఎస్ ఉద్యోగ విభాగ రాష్ట్ర అధ్యక్షులు బలగ మల్లేశ్వర రావు ,,రాష్ట్ర కార్యదర్శి మచ్చ బుచ్చిబాబులు, తూర్పుకాపు సంక్షేమ సంఘం శ్రీకాకుళం జిల్లా నూతన కమిటీని ప్రకటించి ,నియామక పత్రాన్ని అందజేశారు. శ్రీకాకుళం జిల్లా కార్యవర్గం జిల్లా అధ్యక్షులుగా కొబగాపు గౌతమ్,జిల్లా గౌరవఅధ్యక్షులు ముంజెటి పాపారావు, జిల్లా సహాధ్యక్షులుగా రెడ్డి వాసుదేవరావు, జిల్లా కోఆర్డినేటర్ గా యాబాజీ చంద్రశేఖర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా ,రౌతు చిరంజీవిరావు, ,గుమ్మడి శాంతారావు, ,రౌతు జగన్నాధరావు, జిల్లా ఉపాధ్యక్షులుగా కలమట సుప్రియ రమేష్,,కిల్లారి గోవిందరావు, ,రౌతు నారాయణరావు, జిల్లా ప్రధానకార్యదర్శిలుగా ,శైలాడ అన్నయ్యనాయుడు,వంగపల్లి లక్ష్మీనారాయణ,లోలుగు సింహాచలం, జిల్లా కార్యదర్శిలుగా మీసాల రామారావు ,సింగుపురపు రవికుమార్,గార బాబూరావు, జిల్లా సంయుక్తకార్యదర్శిలుగా గోకర్ల సునీల్, లుకలాపు సతీష్,కరణం నాగరాజు, జిల్లా కోశాధికారిగా తులగాపు ధనుంజయరావు లను నియమిస్తూ నియామక పత్రాన్ని విడుదల చేశారు. ఈ నేపథ్యంలో జాతీయ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ మాట్లాడుతూ తూర్పుకాపుజాతి అభ్యుదయము కోసం రాజకీయపార్టీలకు అతీతంగా పని చెయ్యాలని నూతన జిల్లా కమిటీకి సూచించారు. సంఘం పిలుపునందుకొని ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పేర్కొన్నారు,

# స్పిరిట్ విద్యాసంస్థలు పోలీస్ కళా-జాగృతి బృందం నాటక ప్రదర్శన

## జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం స్పిరిట్ విద్యాసంస్థలు కడప నందు "పోలీస్ కళా-జాగృతి బృందం" ఓయువతా... మేలుకో నాటక ప్రదర్శన!



**ఫిబ్రవరి 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మత్తుపదార్థాలు వాడినా, అమ్మినా, ఆశ్రయం కల్పించినా దానికి తగిన శిక్షల గురించి తెలియజేశారు. మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972కి కాల్ చేసి తెలియజేయాల న్నారు.ఈసందర్భంగా కళాశాల డైరెక్టర్ రవీంద్ర మాట్లాడుతూ నేటిసమాజంలో యువత "డ్రగ్స్"కు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మీతల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలని హితవు పలికారు.డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రియాజుద్దీన్, జ్యోతి మాట్లాడుతూ మత్తుపదార్థాల వాడకంవల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, సమాజంలోని రుగ్మతలు వాటివలన కలిగే అనర్థాల గురించి వివరించారు.

అలాగే ఈగల్ టీం గురుశేఖర్, దాదాస్ డి-అడిక్షన్ సెంటర్ టీం రామ్మోహన్ మాట్లాడుతూ యువతా మేలుకో-మత్తు నుండి తేరుకో, డ్రగ్స్ వద్దు- జీవితం ముద్దు, మత్తుపదార్థాలకు దూరంగా ఉందాం- భవిష్యత్తును కాపాడుకుందాం అని నినాదాలు చేయించారు."పోలీసు కళా-జాగృతి బృందం" ప్రదర్శన విద్యార్థులను విశేషంగా అలరించింది.ఈకార్యక్రమంలో బృందసభ్యులు, కళాశాల లెక్చరర్లు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టుకు భూమి సిద్ధం



**బాపట్ల ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్లలో జిల్లా కోర్టు భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని తక్షణం కేటాయించే దిశగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ ఆదేశించారు. ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ సేవల నాణ్యత, మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు, పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సన్నద్ధత తదితర అంశాలపై శుక్రవారం ఆంధ్రప్రదేశ్ సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సిఎస్ సూచించారు. లోపాలను గుర్తించి వెంటనే సవరించుకోవాలని, ముఖ్యంగా పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా నిర్వహించేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ బాపట్లలో జిల్లా కోర్టు స్థాపనకు 2.8 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇప్పటికే గుర్తించి సిద్ధంగా ఉంచినట్లు సిఎస్ దృష్టికి తీసుకువచ్చారు. పట్టణ పరిధిలోనే కోర్టు నిర్మాణానికి అనుకూలమైన స్థలాన్ని ఎంపిక చేసినట్లు, సంబంధిత న్యాయ అధికారులతో కూడా చర్చలు జరిపినట్లు వివరించారు. భూమి కేటాయింపులో ఎలాంటి అవరోధాలు లేవని స్పష్టం చేశారు.సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి డిఆర్ఓ లవన్న, ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా అధికారి జుబేర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పాలకొల్లు నియోజకవర్గం లో మురళిరాజు పర్యటన



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్**
లిపాలకొల్లు నియోజకవర్గం ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు(గోపి) అధ్యక్షతన ముఖ్య నాయకులు తో సమావేశమైన నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు శ్రీ ముదునూరి మురళీకృష్ణ రాజు ఈ రోజు పాలకొల్లు నియోజకవర్గం క్యాంప్ కార్యాలయం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమావేశం లో ఏర్పాటుచేసి గ్రామ కమిటీలు డిజిటల్ వర్క్ పరిశీలించి గ్రామ కమిటీలు త్వరగా పూర్తిచేయాలని ముఖ్య నాయకులు ను సూచించినలినరసాపురం పార్లమెంటు పరిశీలకులు శ్రీ మురళీకృష్ణరాజు వివిధ పార్టీల నుంచి పాలకొల్లు నియోజకవర్గం ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు(గోపి) గారి ఆధ్వర్యంలో వైస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ లో 50 మంది రైల్వే గేట్ సెంటర్ ఆటో యూనియన్ వారు జాయిన్ అవ్వడం జరిగిందినరసాపురం పార్లమెంటు పరిశీలకులు శ్రీ మురళీకృష్ణరాజు లిపాలకొల్లు నియోజకవర్గం ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు(గోపి) ఈ సమావేశం లో వైఎస్ఆర్సిపి పార్టీ స్టేట్ సెక్రటరీ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ ,పాలకొల్లు వైస్సార్సీపీ పట్టణం అధ్యక్షులు కోరాడ శ్రీనివాసరావు్హా=జూ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు ,చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గుంతకల్లు బార్ కౌసల్ ఎన్నికలను పర్యవేక్షించిన సీనియర్ న్యాయవాదులు



**గుంతకల్లు ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ ఆవరణంలో స్టేట్ బార్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించారు. బార్ కౌన్సిల్ ఎన్నికలన ప్రక్రియను గుంతకల్లు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్. కృష్ణారెడ్డి, బార్అసోసియేషన్ అధ్యక్షుడు జయరాం, సీనియర్ న్యాయవాదులు గాది లింగప్ప, పిజిఎస్ బాబు, లక్ష్మీపతి, లక్ష్మన్న,రవిశంకర్, సి వెంకటేశ్వర్లు, చెన్నకేశవులు, నాగశేషు భాస్కర్ గౌడ్, ఈదురువలి, గోపాల్ కృష్ణ, ఆర్ బడే సాబ్, మద్దికేర వెంకటేశ్వర్లు,తదతర సీనియర్ న్యాయవాదులు పర్యవేక్షించారు.

## కడప జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మహాశివరాత్రికి పకడ్బందీ ఏర్పాట్లు!


కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ నెం: 08562-246344



**ఫిబ్రవరి 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మహాశివరాత్రి పర్వదిన మహోత్సవాల సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రధాన శైవక్షేత్రాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లు చేసిందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. జిల్లాలోని 16 ప్రముఖ శైవక్షేత్రాల్లో మహాశివరాత్రి ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు హాజరవుతారని, తరలివచ్చే భక్తులకు అన్ని రకాల వసతులు, భద్రతా ఏర్పాట్లను కల్పిస్తూ పార్వతీపరమేశ్వరుల కళ్యాణోత్సవాలు, ఊరేగింపులు తదితర కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం దేవాదాయ, రెవెన్యూ, పోలీసు శాఖల ద్వారా అన్ని రకాల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టిందని అన్నారు.14-02-2026 తేదీ నుండి 16-02-2026 తేదీ వరకు 24 గంటలు పనిచేసేలా కంట్రోల్ రూమ్ సేవలను ఏర్పాటు చేశామని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# 16వ శాస్త్రీయ సలహా సంఘం సమావేశం కెవికె బనవాసిలో విజయవంతం

### – డాక్టర్ కె రాఘవేంద్ర చౌదరి



**ఎమ్మిగనూరుఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** బనవాసిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన 16వ శాస్త్రీయ సలహా సంఘం సమావేశం శాస్త్రీయ చర్చలు, సాంకేతిక సూచనలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనతో సార్థకంగా ముగిసింది. ఈ సమావేశం వ్యవసాయ రంగంలో జరుగు తున్న మార్పులను సమీక్షిస్తూ, రైతుల ఆదాయ పెంపు లక్ష్యంగా సమగ్ర కార్యాచరణను రూపొందించేందుకు వేదికగా నిలిచింది.సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఎం. జాన్సన్ గారు ప్రస్తుత పరిస్థితుల్లో అధిక సాంద్రత పత్తి సాగు పద్ధతి రైతులకు అధిక దిగుబడి మరియు మెరుగైన ఆదాయం అందించగలదని పేర్కొన్నారు. మట్టి పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువుల వినియోగం చేయడం ద్వారా ఖర్చులు తగ్గి, నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచించారు. అదనంగా నంద్యాల పప్పుశనగ--1267 రకాన్ని విస్తృతంగా ప్రాచుర్యం చేయడం ద్వారా జిల్లాలో పప్పుదినుసుల ఉత్పత్తిని పెంచవచ్చని తెలిపారు. పి.ఎల్. వరలక్ష్మి రైతులు రైతు ఉత్పత్తిదారుల సంస్థలుగా (ఎఫ్‌పీఓలు) ఏర్పడితే సమూహంగా మార్కెటింగ్ చేయడం, ప్రభుత్వ రుణ సౌకర్యాలు పొందడం, విలువ జోడింపు కార్యకలాపాలు చేపట్టడం సులభమవ ుతుందని వివరించారు. వ్యవసాయ ఉత్పత్తులకు బ్రాండింగ్, నిల్వ సదుపాయాలు, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా రైతుల లాభదాయకత పెరుగుతుందని సూచించారు.డాక్టర్ కే. రాఘవేంద్ర చౌదరి గారు గత సంవత్సరంలో నిర్వహించిన విస్తరణ కార్యక్రమాలు, శిక్షణా శిబిరాలు, ప్రదర్శన పొలాలు, రైతు మేళాలు తదితర కార్యక్రమాల ప్రగతిని వివరించారు. రాబోయే సంవత్సరానికి పంటల వైవిధ్యీకరణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ మిల్లెట్స్ ప్రోత్సాహం, తక్కువ నీటి వినియోగంతో అధిక దిగుబడి ఇచ్చే పంటలు, వాతావరణ అనుకూల వ్యవసా య సాంకేతికతలను రైతులకు చేరవేయాలని కార్యాచ´రణ ప్రణాళికను ప్రకటించారు.అటారి నుండి హాజరైన డాక్టర్ తుసార్ రంజన్ సాహూ గారు ఆధునిక సాంకేతికతల ప్రాముఖ్యతను వివరించారు. డ్రోన్ పిచికారీ ద్వారా సమర్థవం తమైన పురుగుమందుల వినియోగం, ప్రెసిషన్ ఫార్మింగ్ దా ్వరా ఇన్‌పుట్ ఖర్చుల నియంత్రణ, డిజిటల్ వ్యవసాయ సలహా సేవల ద్వారా రైతులకు సమయానుకూల సమాచారం అందిం చడం వంటి అంశాలను విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. జిల్లా స్థాయి ఉద్యాన అధికారి డాక్టర్ ఏ రాజా కృష్ణ రెడ్డి, సుబ్బారెడ్డి నాబార్డ్ ,నంద్యాల పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, కె.వికె శాస్త్రవేత్తలు, డాట్స్ సెంటర్ శాస్త్రవేత్తలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు, ప్రగతిశీల రైతులు, యువ నిపుణులు పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

# మాజీ మంత్రి అంబటి రాంబాబు తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే సత్య ప్రభ

### -- తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారం పక్కదారి పట్టించేడమే వైసీపీ లక్ష్యం

**కాకినాడ జిల్లా :ఫిబ్రవరి 13( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )**
రాజకీయ నాయకులు అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన పోరాడాలని,హుందాతనంగా వ్యవహరించాలని స్థానికఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వైకాపా నేతల తీరును తీవ్రంగా ఖండించారు.రాజకీయ నాయకులకు ఉండాల్సిన కనీస సంస్కారం వైకాపా నేతల్లో లోపించిందని, రాయడానికి కూడా వీలులేని పదజాలంతో వారు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు ఛీత్కరించుకుంటున్నా వారిలో మార్పు రావడం లేదని విమర్శించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అసభ్య పదజాలంతో దూషించిన కేసులో అరెస్ట్ అయ్యి, రిమాండ్ తర్వాత బయటకు వస్తూ అంబటి రాంబాబు వ్యవహరించిన తీరు హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. దేశానికి ఏదో స్వాతంత్రం తెచ్చినట్లు చేతులూపుతూ, తప్పు



చేశానన్న పశ్చాత్తాపం లేకుండా "తగ్గేదే లేదు" అని అనడం వారి అరాచకత్వానికి నిదర్శనమన్నారు.మాజీ మంత్రి అంబటి రాంబాబు మహిళల పట్ల నీచంగా మాట్లాడటాన్ని మహిళా లోకం హర్షించదని, ఇది సమాజానికి ఇచ్చే సందేశం ఏమిటని ప్రశ్నించారు.?వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం: రాష్ట్రంలో తిరుమల లడ్డు కల్తీ నెయ్యి వినియోగించిన వ్యవహారంలో కీలక అంశాల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికే వైకాపా నేతలు ఇటువంటి దిగజారుడు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే ఇటువంటి దాడులకు దిగుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే వారిని ప్రభుత్వం ఉపేక్షించదని హెచ్చరించారు. మహిళలపై విషం చిమ్మే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.?వైకాపా నేతలు ఇప్పటికైనా తమ పద్ధతి మార్చుకుని, ప్రజా సమస్యలపై హుందాతనంగా పోరాడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ హితవు పలికారు

# చెక్క వృత్తిదారుల సమస్యలపై కలెక్టర్ ఆరా



**బాపట్ల ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** పి.వి.పాలెం మండలం రెడ్డిపాలెం రోడ్డు పరిసరాల్లో చెక్కలతో వివిధ రకాల గృహోపకరణాలు, అలంకరణ వస్తువులు తయారు చేసి జీవనం సాగిస్తున్న కుటుంబాలను బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఐఏఎస్ శుక్రవారం సాయంత్రం సందర్శించారు. సంప్రదాయ వృత్తిని కొనసాగిస్తున్న 16 కుటుంబాల జీవన పరిస్థితులను ఆయన ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.కుటుంబ సభ్యులతో స్నేహపూర్వకంగా మాట్లాడిన కలెక్టర్, చెక్క కొయ్యలను ఎక్కడి నుంచి తెచ్చుకుంటున్నారు, ఎలాంటి ఉత్పత్తులు తయారు చేస్తున్నారు, విక్రయాలు ఎలా నిర్వహిస్తున్నారు వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంచాలు, బల్లలు, కుర్చీలు, పిల్లల ఆట వస్తువులు, అలంకరణ సామగ్రి, వంటింటి సాధనాలు తదితర వస్తువులు తయారు చేస్తున్నట్లు కార్మికులు వివరించారు.తయారైన వస్తువులను స్థానిక మార్కెట్లతో పాటు సమీప గ్రామాల్లో జరిగే పండుగలు, జాతరల సమయంలో విక్రయిస్తున్నామని, రోజువారీ ఆదాయం పనిపై ఆధారపడి మారుతుందని తెలిపారు.ఈ సందర్భంగా చెక్క వృత్తిదారుల పిల్లలతో కూడా కలెక్టర్ కొద్దిసేపు ముచ్చటించారు. వారి చదువు, భవిష్యత్తు లక్ష్యాల గురించి తెలుసుకొని ప్రోత్సహించారు. పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సదుపాయాలను వినియోగించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్య ద్వారానే కుటుంబాల భవిష్యత్తు మెరుగుపడుతుందని అవగాహన కల్పించారు.సంప్రదాయ వృత్తులను కొనసాగిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు, రుణ సదుపాయాలు, మార్కెటింగ్ సహాయం అందించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ డి. వెంకటేశ్వరరావు, ఆర్ఐ శ్రీనివాస రావు, డిప్యూటీ ఎంపీడీఓ కె. సుజాతతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాపట్లలో గుంటూరు రేంజ్ ఐజీకి ఎమ్మెల్యే మర్యాదపూర్వక భేటీ



**బాపట్ల ఫిబ్రవరి13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్లకు విచ్చేసిన రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి ని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలో శాంతిభద్రతల పరిస్థితులు, ప్రజల భద్రతకు తీసుకుంటున్న చర్యలు, పండుగల సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాట్లు తదితర అంశాలపై వారు సవివరంగా చర్చించారు. నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ, మహిళల భద్రత, యువతలో అవగాహన కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యంగా రాబోయే ఉత్సవాలు, సామూహిక కార్యక్రమాల సందర్భంగా పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.గుంటూరు రేంజ్ పరిధిలో చట్టసమ్మత పాలనను కట్టుదిట్టంగా అమలు చేస్తామని, ప్రజల సహకారంతో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేస్తామని ఐజీ తెలిపారు. పోలీస్-ప్రజల మధ్య సమన్వయం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ భేటీలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల బందోబస్తు భద్రత పరిశీలన



**గుంటూరు ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ భవనం వద్ద కొనసాగుతున్న శాసనసభ, శాసనమండలి సమావేశాల సందర్భంగా ఏర్పాటు చేసిన భద్రతా బందోబస్తును గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ప్రతి వాహనం, ప్రతి వ్యక్తిని క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలు నిర్ధారించిన తరువాత మాత్రమే అనుమతించాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు గుర్తించిన వెంటనే కమాండ్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.అసెంబ్లీ భవనం గేట్ల వద్ద అనుమతులు కలిగిన వారినే లోనికి అనుమతించాలని స్పష్టం చేశారు. వెంకటపాలెం, మల్కాపురం, చర్చ్ సెంటర్, ఎన్-9, వై-జంక్షన్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బందోబస్తును కూడా ఎస్పీ సమీక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# చిరుత దాడిలో ఆవు దూడలు మృతి.

భయాందోళనలో తిమ్మాపురం గ్రామస్థులు.

అటవీ అధికారుల అశ్రద్ధపై బలవుతున్న మూగ జీవులు.

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ – కాలయాపన చేస్తున్న అటవీ అధికారులు.



**కంబదూరు : ఫిబ్రవరి 13,(ప్రజా జ్యోతి),రిపోర్టర్ ఖాన్. :** కంబదూరు మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో మరొక్కసారి చిరుత కలకలం రేపింది .హరిజన డి.మారెప్ప అనే రైతుకు చెందిన ఆవు దూడలపై చిరుత దాడి చేసి చంపి తినేసింది.వివరాలు ఇలా వున్నాయి.మారెప్ప అనే రైతు రోజూ వారీగా బుధవారం రోజున తిమ్మాపురం గ్రామ పరిసర ప్రాంతాల్లో మేత మేయడానికి వెళ్లిన ఆవు దూడలు రెండు కూడా ఆరోజు సాయంత్రం ఇంటికి చేరుకోలేదు,మరుసటి రోజు తీరా చూస్తే ఎక్కడా కనిపించలేదు,మరునాడు అదే దారిలో ఉన్న సున్నపు రాళ్ల గుట్ట దగ్గర రెండు ఆవు దూడలు మాంసపు ముద్దలుగా చనిపోయి ఉండటం గమనించిన కొందరు,ఈ ఘటనను తెలుపగా ఆ రెండు ఆవు దూడలు రైతు మారెప్ప అనే రైతుకు చెందినవి అని తేలిపోయింది. ఈ సంఘటన పట్ల రైతు డి.మారెప్ప వారి కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.జీవనోపాధి కోసం పెంచుకున్న వాటిని చిరుత తినేసిందని,మాకు ఉన్న జీవనాధారం ఇదేనని వారు విలపిస్తున్నారు.సుమారు అరవై వేల రూపాయలు నష్టం వాటిల్లిందని,దీనిపట్ల మాపై దయవుంచి కనీసం కుటుంబం గడవడానికి అయిన దయ చూపాలని ఆందోళన చెందుతున్నారు.మరియు ఇది ఇలా ఉండగా గత కొన్ని రోజుల క్రితం కూడా ఇదే రకంగా చిరుత దాడిలో ఎన్నో మూగ జీవులు చనిపోయాయి.కనీసం చిరుత దాడుల పట్ల కొంచెం కూడా శ్రద్ధ చూపకుండా అటవీ అధికారులు నిర్లశ్యంగా వ్యవహరిస్తూ ఉన్నారు.వీరి పైన జిల్లా అధికారులు,మరియు పట్టణ రేంజ్ ఆఫీసర్ తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు,పెద్దలు తీవ్రంగా మండిపడ్డారు.

## ఎవరైనా డబ్బు ఇస్తే తీసుకోండి

టీవీకే పార్టీ అధినేత విజయ్ మరోసారి అధికార పార్టీ డీఎంకేపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సేలంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో మాట్లాడిన ఆయన, రాష్ట్రంలోని టీవీకే పార్టీనే ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న డీఎంకే ప్రభుత్వం పూర్తిగా అదుపు తప్పిందని ఆరోపించారు. మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం విఫలమైందని, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని విజయ్ మండిపడ్డారు. డీజీపీ నియామకం కూడా సరిగా చేయలేని పరిస్థితి ఉందని విమర్శించారు. ఐదేళ్లు అధికారంలో ఉన్న తర్వాత ప్రజలను మీ కలలు చెప్పండని అడగడం ఏమిటని డీఎంకేపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సానిటరీ వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది సహా అనేక వర్గాలు నిరసనలు చేస్తున్నప్పుడు ప్రభుత్వం ప్రజలు సంతోషంగా ఉన్నారని ఎలా చెబుతుందని ప్రశ్నించారు. ప్రజల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం ప్రజావ్యతిరేకమని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు.

**టీవీకే ప్రజల బలం మీదే ముందుకు సాగుతుందంటూ!**

టీవీకే పార్టీ 100 శాతం స్వచ్ఛమైన శక్తి అని, అధికారంలోకి వచ్చి మంచి పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. అధికార యంత్రాంగం సహకారంతో పారదర్శక పాలన అందిస్తానని స్పష్టం చేశారు. “మాకు దోచుకునే అనుభవం లేదు“ అంటూ ప్రత్యర్థుల విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. డీఎంకే, ఏఐఏడీఎంకే లాంటి పార్టీలు మిత్రపక్షాలపై ఆధారపడుతున్నాయని, కానీ టీవీకే ప్రజల బలం మీదే ముందుకు సాగుతుందని తెలిపారు. తాము ఎవరిపైనా వ్యక్తిగత విద్వేషం పెట్టుకోమని, ప్రజల కోసమే రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. ఓటర్లను ఉద్దేశించి మాట్లాడిన విజయ్, “ఎవరైనా డబ్బు ఇస్తే తీసుకోండి, అది మీదే, కానీ ఓటు మాత్రం టీవీకే గుర్తు విజల్‌కే వేయండి“ అంటూ పిలుపునిచ్చారు. ఇకపై తమిళనాడులో డబ్బుకు ఓట్లు కొనడం జరగదని ధీమా వ్యక్తం చేశారు. “ఫ్యాన్స్, ప్రజల కోసం రాజకీయాల్లోకి రావడం తప్పేనా?“ అని ప్రశ్నించిన ఆయన, తనపై వచ్చే విమర్శలను తిప్పికొట్టారు. తమిళనాడు తన తల్లి భూమి, ఎనిమిది కోట్ల ప్రజలు తన కుటుంబమని భావోద్వేగంగా పేర్కొన్నారు. సేలం సభతో టీవీకే శక్తి ప్రజలకు తెలిసిందని, త్వరలోనే అధికార మార్పు ఖాయమని విజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

**స్టాలిన్‌ను ప్రశ్నించిన విజయ్**

మరోవైపు, కళైంజర్ మహిళా హక్కుల పథకం హక్కుల పథకం కింద ముందస్తు జమతోపాటు స్టాలిన్ రూ.2,000 వేసవి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటనపై విజయ్ స్పందించరు. మహిళల్లో తన పార్టీకి పెరుగుతున్న మద్దతు కారణంగానే స్టాలిన్ ఆ నిర్ణయం తీసుకున్నారని వ్యాఖ్యానించారు. సాధారణంగా ప్రతి నెల 15వ తేదీన జమ అయ్యే గ్రాంట్‌ను 13వ తేదీన ఎందుకు ప్రకటించి జమ చేస్తారని, అకస్మాత్తుగా సమ్మర్ స్పెషల్ ప్యాకేజీ ఎందుకు ప్రవేశపెట్టారని అడిగారు. “కొత్త సమ్మర్ ప్రత్యేక ప్యాకేజీ రూ. 2000 అని అకస్మాత్తుగా ఎలా ప్రకటించారు? ఈ సంవత్సరం మాత్రమే వేసవి వస్తుందా ఏమిటి? సాధారణంగా ప్రతి నెల 15వ తేదీన జమ అయ్యే మహిళల హక్కుల మొత్తాన్ని, ఈరోజు ప్రత్యేకంగా 13వ తేదీన ఎందుకు జమ చేసి ప్రకటిస్తున్నారు?“ అని ఆయన ప్రశ్నించారు. ఆ ప్రకటన వెనుక అసలు కారణం తన పార్టీకి పెరుగుతున్న ప్రజా స్పందన, ముఖ్యంగా మహిళల్లో ఉన్న ఆదరణ అని విజయ్ ఆరోపించారు. టీవీకేలో మహిళల్లో ఉన్న మద్దతు డీఎంకేలో భయాన్ని సృష్టించాయని విజయ్ పేర్కొన్నారు. “విజిల్ గుర్తుకు మహిళలు పెద్ద ఎత్తున చప్పట్లు కొట్టడం వల్ల భయం కలిగినట్లు ఉంది. వారిలో భయాన్ని నింపడమే మన గొప్ప విజయం. అంతేనా? బలవంతం వల్ల వారిని మంచి చేసేలా చేసే శక్తిమంతమైన రాజకీయ శక్తి కూడా మనమే. అంతేనా?“ అని ఆయన ప్రశ్నించారు. డీఎంకేకు టీవీకే ప్రధాన ప్రత్యర్థిగా అవతరించిందని, ప్రభుత్వాన్ని చర్య తీసుకునేలా బలవంతం చేయగల ప్రజాశక్తి తన పార్టీ అని చెప్పారు.

**విజయ్ ర్యాలీలో వ్యక్తి మృతి**

సినీ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ చేపట్టిన ర్యాలీలో మరోసారి విషాదం నెలకొంది. సెలంలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న ఓ యువకుడు మరణించాడు. ర్యాలీకి వచ్చిన సూరజ్ అనే యువకుడు విజయ్ మాట్లాడుతున్న క్రమంలో స్పృహ తప్పి పడిపోయాడు. దీంతో వెంటనే స్పందించిన కార్యకర్తలు అతడిని హటాహుటిన చికిత్స కోసం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

## ‘అధికారం కోసం రాహుల్ దేశ విభజనకు ప్లాన్ చేస్తున్నారా?

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే తీవ్ర విమర్శలు చేశారు. అధికారం కోసం దేశ విభజనకు రాహుల్ ప్లాన్ చేస్తున్నారా? అని ప్రశ్నించారు. అలాగే లోక్‌సభలో విపక్షనేతను తుక్డే- తుక్డే గ్యాంగ్ నాయకుడిగా అభివర్ణించారు. రాహుల్‌పై ఇటీవల తాను చేసిన అనైతిక ప్రవర్తన ఆరోపణలను పునరుద్ఘాటించారు. ఈ మేరకు ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. “సోరోస్, ఫోర్డ్ ఫౌండేషన్, తుక్డే-తుక్డే గ్యాంగ్ నాయకుడు రాహుల్ గాంధీపై నా ఆరోపణలు ఇవి. వాటిపై చర్చించడానికి నేను లోక్‌సభ స్పీకర్ అనుమతి కోరాను. అధికారం కోసం లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దేశ విభజనకు ప్లాన్ చేస్తున్నారా?“ అని నిశికాంత్ దూబే పోస్టు పెట్టారు. అలాగే ఈ పోస్టుకు లోక్‌సభ స్పీకర్‌కు రాహుల్‌ను ఉద్దేశించి తాను రాసిన లేఖను అటాచ్ చేశారు.

# సేవా తీర్థ్‌లో ప్రతి క్షణం దేశ హితం కోసమే పనిచేస్తాం

సేవా తీర్థ్‌లో ప్రతి క్షణం దేశ హితం కోసమే పనిచేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సేవా తీర్థ్, కర్తవ్య భవన్ ఏ చక్రవర్తి ఆకాంక్షలను నెరవేర్చడానికి కాదని, భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చడానికి నిర్మించిందన్నారు. సేవా తీర్థ్, కర్తవ్య భవన్ 1, 2 లను ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ ప్రసగించారు. “వికసిత్ భారత్ దిశగా మనం ముందుకెళ్తున్నాం. లక్ష్య సాధనలో బానిసత్వపు ఆనవాళ్ల నుంచి బయటపడాలి. ప్రాణాలు అర్పించిన సైనికులకు గతంలో స్మారక చిహ్నం లేదు. మేం వచ్చాక నేషనల్ వార్ మెమోరియల్, పోలీసు స్మారకం నిర్మించాం. రేస్ కోర్సు పేరును లోక్‌కల్యాణ్ మార్గ్‌గా మార్చాం. ఈ కొత్త భవనాలు, మనదేశ గౌరవాన్ని మరింత పెంచుతాయి. దిల్లీలోని స్మారక భవనాలు దేశ ప్రజలకు ప్రేరణ కలిగించాలి. మొఘల్ గార్డెన్స్ పేరును అమృత్ ఉద్యాన్‌గా మార్చాం. బానిసత్వం గుర్తుల నుంచి పూర్తిగా బయటకు రావాలి“ అని మోదీ పేర్కొన్నారు. “ఈ భవనాలన్నీ బ్రిటిష్ ఇండియా హయాంలో కట్టారు. ఇవన్నీ చూస్తే బానిసత్వపు ఆనవాళ్లు గుర్తుకువస్తాయి. దేశానికి రాజధానిగా తొలుత కోల్‌కతా ఉండేది. కోల్‌కతాలో ఆందోళనలు పెరగడంతో సవాళ్లు ఎదుర్కొన్నారు. 1911లో బ్రిటిషర్లు రాజధానిని కోల్‌కతా నుంచి దిల్లీకి మార్చారు. సౌత్‌బ్లాక్, నార్త్‌బ్లాక్ భవనాలు పూర్తిగా బ్రిటిష్ డిజైన్ల మేరకు నిర్మించారు. సేవా తీర్థ్, కర్తవ్య భవన్ మన స్వేచ్ఛ, స్వయంపాలనకు సంకేతం. ఈ భవనాలను జాతికి అంకితం చేస్తున్నాం. సౌత్‌బ్లాక్, నార్త్‌బ్లాక్



భవనాల్లో స్థలాభావం ఉంది, వసతులు సరిగా లేవు. సౌత్‌బ్లాక్, నార్త్‌బ్లాక్ దాదాపు వందేళ్లు పూర్తయిన భవనాలు. సౌత్‌బ్లాక్, నార్త్‌బ్లాక్ మధ్య తిరిగేందుకు ఉద్యోగులకు ఎంతో ఖర్చయ్యేది. సేవా తీర్థ్, కర్తవ్య భవన్‌తో ఉద్యోగులు, సిబ్బందికి దూరం వెళ్లాల్సిన భారం తగ్గింది. సౌత్‌బ్లాక్, నార్త్‌బ్లాక్ భవనాలను మ్యూజియంగా మారుస్తాం.“

**వికసిత్ భారత్-2047 అనేది కేవలం నినాదం కాదు!**

మరోవైపు, పాతిక కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని మోదీ పేర్కొన్నారు. అదేవిధంగా, వికసిత్ భారత్-2047 అనేది కేవలం నినాదం కాదని, అది భారతదేశ ప్రతిజ్ఞ అని ఆయన తెలిపారు. వికసిత్ భారత్ 140 కోట్ల మంది ఆశలకు ప్రతిబింబమని మోదీ ఉద్ఘాటించారు. మరోవైపు మోదీ నినాదాలను కూడా మోదీ గుర్తు చేశారు. ‘ఎవరిపని వాళ్లు నిజాయతీగా నిర్వహించడమే అసలైన సేవ‘ అని గాంధీజీ అన్నారని ప్రధాని గుర్తుచేశారు. మన సంకల్పం, బాధ్యతలు, విధులను భావితరాలు గుర్తుంచుకుంటాయని ఈ సందర్భంగా మోదీ చెప్పుకొచ్చారు. ‘ప్రతి క్షణాన్ని తెలివిగా వాడుకుని ముందుకు దూసుకెళ్దాం రండి, వికసిత్ భారత్ సాధనలో ప్రజలంతా మాతో చేతులు కలపండి‘ అని ప్రజలకు పిలుపునిచ్చారు.

**100 రూపాయల ప్రత్యేక నాణేన్ని విడుదల చేసిన మోదీ**


ఇదిలా ఉండగా, దేశ పరిపాలన కార్యక్రమాలకు కేంద్రంగా మారనున్న సేవాతీర్థ్ భవన సముదాయాన్ని ప్రారంభించిన మోదీ, 100 రూపాయల ప్రత్యేక నాణేన్ని విడుదల చేశారు. ఇకనుంచి ఈ అత్యాధునిక వసతులున్న భవనం నుంచే ప్రధాని కార్యకలాపాలు కొనసాగించనున్నారు. సేవాతీర్థ్‌లో పీఎంవో కార్యలయం సహా క్యాబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా మండలి కార్యాలయం పనిచేయనున్నాయి. సేవాతీర్థ్ భవనంపై పౌరులందరూ దేవుడితో సమానమనే అర్థం వచ్చేలా, నాగరికో దేవో భవా అనే వాక్యాన్ని రాశారు. అత్యాధునిక సౌకర్యాలు, పటిష్ఠ భద్రత, పర్యావరణహితంగా అన్ని శాఖలను ఏకీకృతం చేస్తూ ఈ పరిపాలన భవనాల సముదాయాన్ని కేంద్రం నిర్మించింది. సౌత్‌బ్లాక్ నుంచి స్వాతంత్ర్యానంతరం తొలిసారిగా పీఎంఓ కార్యాలయం కొత్త భవనంలోకి మారింది.

# టిబెట్ చైనాదే

టిబెట్ అంశంపై భారత ఆర్మీ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ కీలక ప్రకటన చేశారు. టిబెట్‌ను చైనా దేశపు భాగంగా 1954లోనే నాటి నెహ్రూ సర్కారు గుర్తించిందని ఆయన వెల్లడించారు. భారత్, చైనాలు సుస్థిర సంబంధాలను కొనసాగించడానికి, ఇరుదేశాల నడుమ సహకార భావాన్ని పెంపొందించడానికి ఆనాడు ఈ నిర్ణయాన్ని తీసుకున్నారని తెలిపారు. ఈ అంశం ప్రస్తావన 1954లో కుదిరిన పంచశీల ఒప్పందంలోనూ ఉందని అనిల్ చౌహాన్ చెప్పారు. భారత్‌లోని హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, చైనాలోని టిబెట్ మధ్యనున్న సరిహద్దు ప్రాంతాల(మిడిల్ సెక్టార్) చారిత్రక విశేషాలపై ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో ఉన్న లోక్ భవన్ వేదికగా భారత్ హిమాలయన్ స్ట్రాటజీ ఫోరమ్ శుక్రవారం సదస్సును నిర్వహించింది. ఇందులో సీడీఎస్ అనిల్ చౌహాన్ కీలకోపన్యాసం ఇస్తూ ముఖ్య వివరాలను వెల్లడించారు.

**మెక్ మోహన్ రేఖ, ఆక్సాయ్ చిన్‌లలో అప్పటికే చైనా పాగా**

“భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక, బ్రిటీష్ వాళ్లు ఇక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో సరైన, నిర్దిష్ట దేశ సరిహద్దులను గుర్తించాల్సిన, నిర్ధారించాల్సిన బాధ్యత నాటి భారత ప్రభుత్వం భుజస్కంధాలపై పడింది. భారత్, టిబెట్ మధ్యనున్న మెక్ మోహన్ రేఖ అంశంపై మాట్లాడొచ్చని తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు బాగా తెలుసు. లద్ధాఖ్ ఏరియాలోని వివాదాస్పద భూభాగం (ఆక్సాయ్ చిన్)పైనా హక్కు కావాలని అంతకుముందు భారత్ కోరింది. అయితే అప్పటికే ఈ రెండుచోట్లా చాలావరకు భూభాగాలు చైనా సైన్యం నియంత్రణలోకి వెళ్లిపోయాయి. బహుశా అందుకే 1954లో చైనాతో నెహ్రూ పంచశీల ఒప్పందాన్ని కుదుర్చుకొని ఉండొచ్చు” అని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ తెలిపారు.



**లద్ధాఖ్ బార్డర్‌లో శాంతిని నెహ్రూ కోరుకున్నారు**

“1949 – 1951 మధ్యకాలంలో చైనా ఆర్మీ తొలుత టిబెట్ రాజధాని లాసాను ఆక్రమించుకుంది. అనంతరం లాసా నుంచి షిన్ జియాంగ్ ప్రావిన్స్‌లోకి ప్రవేశించి, దాన్ని కూడా అదుపులోకి తీసుకుంది. ప్రత్యేకించి షిన్ జియాంగ్ ప్రావిన్స్ భారత్‌లోని లేహ్, లద్ధాఖ్ ప్రాంతాల సరిహద్దుల్లో ఉంటుంది. ఈ సున్నితమైన సరిహద్దు ప్రాంతంలో సైనిక ఉద్రిక్తతను నాటి నెహ్రూ ప్రభుత్వం కోరుకోలేదు. ఇరుదేశాల సంబంధాలు సుస్థిరంగా ఉండాలని నెహ్రూ ఆశించారు. ప్రత్యేకించి లద్ధాఖ్ బార్డర్‌లో శాంతిని ఆయన కోరుకున్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో చైనాతో స్నేహ సంబంధాలను బలోపేతం చేసుకోవాలని నాటి ప్రభుత్వం భావించింది. ఈనేపథ్యంలో 1954లోనే టిబెట్‌ను చైనా భూభాగంగా భారత్ గుర్తించింది. ఈమేరకు ఇరుదేశాలు పంచశీల ఒప్పందంపై సంతకాలు చేశాయి. అంతటితో చైనాతో ఒక సరిహద్దు వివాదం అధికారికంగా సమసిపోయిందని నెహ్రూ సర్కారు భావించింది. ఇక చైనాలోని టిబెట్, షిన్ జియాంగ్ సరిహద్దుల్లో ఉన్న లడఖ్ బార్డర్ వ్యవహారం మాత్రమే అధికారికంగా తేలాల్సి ఉందని అనుకుంది” అని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ చెప్పారు.

**బార్డర్, ఫ్రాంటియర్ రెండూ వేర్వేరు**

“దేశపు బార్డర్‌ను మ్యాప్‌లో ఒక నిర్దిష్ట రేఖ ద్వారా గుర్తిస్తారు. నేలపైనా ఈ సరిహద్దు రేఖ అదే విధంగా అమల్లో ఉంటుంది. కానీ ఫ్రాంటియర్ అనేది ఇందుకు భిన్నమైంది. ఫ్రాంటియర్ అంటే ఒక నిర్దిష్ట ఏరియా లేదా జోన్. ఇది కొంత ప్రాంతంలో విస్తరించి ఉంటుంది. బార్డర్ అనేది రెండు దేశాలను వేరు చేస్తుంది. బార్డర్లు అనేవి దేశాల రాజకీయ, చట్టపరమైన పరిమితులను నిర్ణయిస్తాయి. కానీ ఫ్రాంటియర్ అనేది రెండు దేశాల నాగరికతలను పరస్పరం కలిపే పాయింట్‌గా పనిచేస్తుంది. దేశాలు తమతమ రాజకీయ కారణాల ప్రాతిపదికన కూడా ఫ్రాంటియర్లను ఏర్పాటు చేయొచ్చు. బార్డర్లకు పకడ్బందీ భద్రత ఉంటుంది. కానీ ఫ్రాంటియర్లకు అంత భద్రత ఉండకపోవచ్చు. బార్డర్లపై ఇరుదేశాలు అధికారిక నిర్ణయాలకు వస్తాయి. దానిపై దస్తావేజులు ఉంటాయి. కానీ రెండు దేశాల నడుమ ఉండే ఫ్రాంటియర్ అనేది ఆచారాలు, సంప్రదాయాలు, వినియోగం ప్రాతిపదికన కొనసాగుతుంది” అని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ వివరించారు.

**ఉత్తరాఖండ్ సరిహద్దు రాష్ట్రమని మర్చిపోతున్నాం**


“ఉత్తరాఖండ్ అనేది భారతదేశ సరిహద్దు రాష్ట్రాల్లో ఒకటి. లద్ధాఖ్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్‌లతో పోలిస్తే ఇక్కడి సరిహద్దు శాంతియుతంగా ఉండటంతో కొన్నిసార్లు ఇది సరిహద్దు రాష్ట్రమనే విషయాన్ని కూడా మనం మర్చిపోతుంటాం. భారత్, చైనాల మధ్య తొలి సరిహద్దు వివాదం అనేది వాస్తవానికి ఉత్తరాఖండ్ వద్దే మొదలైందనే విషయాన్ని మనలో చాలామంది మర్చిపోయి ఉంటారు. పంచశీల ఒప్పందం కుదరడానికి ముందు, కుదిరిన వెంటనే ఉత్తరాఖండ్ సరిహద్దుల్లో చైనాతో భారత్‌కు ఘర్షణ జరిగింది. అందుకే ఇతర సరిహద్దుల్లాగే ఉత్తరాఖండ్‌లోని బార్డర్ కూడా భారత్‌కు చాలా ముఖ్యమైంది” అని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ తెలిపారు.

# లోక్‌సభ, రాజ్యసభ వాయిదా

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి దశ శుక్రవారంతో ముగిసింది. మూడు వారాల విరామం తర్వాత మళ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 9న ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అనంతరం బడ్జెట్‌పై రాజ్యసభ, లోక్‌సభలో వాడీవేడీగా చర్చలు జరిగాయి. భారత్- యూఎస్ ట్రేడ్ డీల్, ప్రచురితం కాని ఆర్మీ మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణె రాసిన పుస్తకంలోని అంశాలను లోక్‌సభలో రాహుల్ గాంధీ ప్రస్తావించడం వంటి విషయాలు దిగువ సభను కుదిపేశాయి. రాజ్యసభ శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైంది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎగువ సభలో జీరో, క్వశ్చన్ అవర్ నడిచాయి. ఆ తర్వాత రాజ్యసభ మార్చి 9కి వాయిదా పడింది. అలాగే లోక్‌సభ 11 గంటలకు ప్రారంభం కాగానే ఎప్‌స్టీన్ ఫైల్స్ అంశం లోక్‌సభను కుదిపేసింది. ఎప్‌స్టీన్‌తో సంబంధాలు ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరీ రాజీనామా చేయాలని విపక్ష సభ్యులు సభలో నినాదాలు చేశారు. ఈ క్రమంలో లోక్‌సభలో గందరగోళం నెలకొంది. దీంతో సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. ఆ తర్వాత దిగువ సభ కూడా మార్చి 9కి వాయిదా పడింది.

**కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరీ రాజీనామాకు డిమాండ్**

అలాగే పార్లమెంటు భవన సముదాయంలోని మకర్‌ద్వార్ వెలుపల కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన నిర్వహించారు విపక్ష పార్టీ ఎంపీలు. ఎప్‌స్టీన్‌తో సంబంధాలు ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న హర్దీప్ సింగ్ పూరీ తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ప్రదర్శన



సమయంలో విపక్ష ఎంపీలు పూరీకి వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. జనవరి 28న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. సమావేశాల ప్రారంభమైన రోజే (జనవరి 28న) పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. అలాగే జనవరి 29న ఆర్థిక సర్వేను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అయితే ఈ సమావేశాలు ప్రారంభం నుంచి వాడీవేడీగా జరిగాయి. జనవరి 28న ప్రారంభమైన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి దశ శుక్రవారంతో ముగియగా, రెండో దశ మార్చి 9న ప్రారంభం కానుంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో దశ ఏప్రిల్ 2తో ముగియనుంది.

**వాడీవేడీగా చర్చలు**

ఆర్మీ మాజీ చీఫ్ ఎంఎం నరవణె రాసిన పుస్తకం లోక్‌సభను కుదిపేసింది. ఈ బుక్‌ను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభకు తీసుకొచ్చి అందులోని అంశాలను ప్రస్తావించారు. ఈ పుస్తకాన్ని ప్రధాని మోదీకి అందిస్తానంటూ రాహుల్ పేర్కొనడం సభలో గందరగోళం నెలకొంది. ప్రచురితం కాని పుస్తకంలోని అంశాలను సభలో ఎలా ప్రస్తావిస్తారని రాహుల్‌పై బీజేపీ మండిపడింది. రాహుల్ తీరును తప్పుపట్టింది.

**కుదిపేసిన ట్రేడ్ డీల్**

అలాగే భారత్- అమెరికా ట్రేడ్ డీల్ అంశం కూడా పార్లమెంట్‌ను కుదిపేసింది. ముఖ్యంలో లోక్‌సభలో రాహుల్ గాంధీ ఈ అంశాన్ని లెవనెత్తారు. ఈ డీల్ ద్వారా ప్రధాని మోదీ దేశాన్ని అమ్మేశారని ఆరోపించారు. అలాగే మోదీ అమెరికాకు సరెండర్ అయిపోయారని విమర్శించారు. ఈ వాణిజ్య ఒప్పందం వల్ల భారతీయ రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆక్షేపించారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ గురించి కూడా ప్రస్తావించారు.

**రాహుల్‌పై విరుచుకుపడ్డ బీజేపీ నాయకులు**

అయితే రాహుల్ వ్యాఖ్యలకు బీజేపీ నేతలు కౌంటర్ వేశారు. దేశాన్ని అమ్మింది కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీయే సర్కారే తప్పిస్తే మోదీ కాదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) వంటివాటికి పేదల, రైతుల ప్రయోజనాలను అమ్మేసింది కూడా హస్తం పార్టీయేనని ఆరోపించారు. దేశాన్ని అమ్మడానికి, కొనడానికి ఎవరూ సాహసం చేయలేరని, అలాంటివారు ఇంతవరకు పుట్టలేదన్నారు. మరోవైపు, దేశం అభివృద్ధిపథంలో ఉండడాన్ని కాంగ్రెస్ ఓర్చుకోలేకపోతోందని అందువల్లే ఆ పార్టీ నేతలు ఆధారాలు లేకుండా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. అలాగే దేశాన్ని తప్పుదారి పట్టిస్తున్న రాహుల్‌పై ‘సబ్‌స్టాంటివ్ మోషన్‘ను ప్రవేశపెట్టానని బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే పేర్కొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,